# నినాదం

తెలంగాణ ప్రాంతీయం — నిఖార్సైన జర్నలిజం

శనివారం 31 జనవరి 2026




చేవెళ్లలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల నామినేషన్ సందర్భంగా ఎమ్మెల్యే యాదయ్య గజమాలతో సన్మానించిన పార్టీ కార్యకర్తలు..

- (చేవెళ్ల నినాదం ప్రతినిధి)

## సారీ.... క్షమించండి

### ఐపీఎస్ ఆఫీసర్ల సంఘం డిమాండ్లతో వెనక్కి తగ్గిన ఎమ్మెల్యే

**జమ్మికుంట, జనవరి 30 (నినాదం)**



హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పై ఐపీఎస్ అధికారుల సంఘం సీరియస్ కావడంతో వెనక్కి తగ్గి వారికి క్షమాపణ చెప్పిన ఎమ్మెల్యే. శుక్రవారం హుజరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ పోలీసు అధికారుల మనోభావాలు దెబ్బ తిన్నట్లయితే క్షమించాలని నేను పొరపాటున ఫ్రస్టేషన్ లో నోరు జారానని తెలిపారు. కరీంనగర్ సీపీ గౌస్ అలం పై చేసిన వ్యాఖ్యలకు నిరసనగా ఐపీఎస్ అధికారుల సంఘం ఎమ్మెల్యే పై తీవ్రంగా మండిపడింది. ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి పై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేయడంతో కౌశిక్ రెడ్డి వారికి క్షమాపణ చెప్పారు.

## మున్సిపల్ ఎన్నికల్లో... ఎమ్మెల్యే జారె

# కాంగ్రెస్ విజయం ఖాయం

మంత్రి పొంగులేటి సన్నిహితులు జూపల్లి రమేష్-శశికళ దంపతుల నామినేషన్లు..

మద్దతు పలికిన సీపీఎం నేతలు..

పెద్ద ఎత్తున తరలిన కార్యకర్తలు, అభిమానులు...

జనసముద్రంగా మారిన అశ్వారావుపేట





**దమ్మపేట, జనవరి 30(నినాదం):**

మున్సిపాలిటీ ఎన్నికల వేళ అశ్వారావుపేటలో కాంగ్రెస్ పార్టీ దూకుడుగా ముందుకు సాగుతోంది. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించడం ఖాయమని స్థానిక శాసనసభ్యులు జారె ఆదినారాయణ ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అత్యంత సన్నిహితులు కాంగ్రెస్ పార్టీ నమ్మకమైన నాయకులు జూపల్లి రమేష్, శశికళ దంపతులు అశ్వారావుపేట మున్సిపాలిటీలో రెండు వార్డుల్లో అధికారికంగా నామినేషన్లు దాఖలు చేయడం రాజకీయ వర్గాల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది. నామినేషన్ దాఖలు సందర్భంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. పార్టీ జెండాలతో హస్తం నినాదాలతో నామినేషన్ కేంద్రం వద్ద జనసముద్రంగా మారింది. అభ్యర్థులకు మద్దతుగా కాంగ్రెస్ జిందాబాద్, అభివృద్ధి కావాలంటే కాంగ్రెస్ కావాలి వంటి నినాదాలతో ఉత్సాహంగా మారింది. నామినేషన్ అనంతరం అశ్వారావుపేట పట్టణంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ముఖ్య అతిథిగా పాల్గొని అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా అండగా నిలిచారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులతో పాటు, కాంగ్రెస్ కు బహిరంగంగా మద్దతు ప్రకటించిన సిపిఎం నేతలు, కార్యకర్తలు కూడా ఈ ర్యాలీలో పాల్గొనడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. గుర్రాల చెరువు నుండి పట్టణంలోని ప్రధాన రహదారులు మార్కెట్ ప్రాంతాలు, నివాస ప్రాంతాల గుండా సాగిన ర్యాలీ ప్రజల దృష్టిని ఆకర్షించింది. మహిళలు, యువకులు, పెద్ద సంఖ్యలో పాల్గొని అభ్యర్థులకు శుభాకాంక్షలు తెలిపారు. ర్యాలీ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జెండాలు ఎగురవేస్తూ, డప్పులు నినాదాలతో పట్టణం రాజకీయ ఉత్సాహంతో నిండిపోయింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జారె ఆదినారాయణ మాట్లాడుతూ, అశ్వారావుపేట మున్సిపాలిటీని అభివృద్ధి బాట పట్టించాలంటే కాంగ్రెస్ పార్టీకి ప్రజలు సంపూర్ణ మద్దతు ఇవ్వాలని, అర్హత అనుభవం ఉన్న అభ్యర్థులను గెలిపిస్తే పట్టణ ప్రజల సమస్యలను శాశ్వతంగా పరిష్కరిస్తామని, జూపల్లి రమేష్ శశికళ దంపతులు ప్రజల మధ్య నుంచే ఎదిగిన నాయకులని వారి సేవా దృక్పథం అందరికీ తెలుసని కొనియాడారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు పేదల సంక్షేమం కోసం చేపడుతున్న కార్యక్రమాలను వివరించారు. మున్సిపాలిటీలో తాగునీరు, డ్రైనేజీ, రహదారులు, వీధి దీపాలు, పారిశుధ్యం వంటి మౌలిక వసతుల అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ ప్రత్యేక ప్రణాళికతో ముందుకు వెళ్తుందని తెలిపారు. అనంతరం జూపల్లి రమేష్, శశికళ దంపతులు మాట్లాడుతూ, తమపై విశ్వాసం ఉంచిన కాంగ్రెస్ పార్టీ నాయకత్వానికి, ముఖ్యంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి, ఎమ్మెల్యే జారె ఆదినారాయణ కు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల ఆశయాలకు అనుగుణంగా పని చేసి అశ్వారావుపేట మున్సిపాలిటీని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, మండల అధ్యక్షులు, నాయకులు, మహిళా నాయకులు, యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు, సిపిఎం నేతలు, వివిధ ప్రజా సంఘాల ప్రతినిధులు, పెద్ద సంఖ్యలో స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



## బిజెపి పార్టీలో చేరిన కందుల హరీష్ నిర్మల్

**నిర్మల్, జనవరి 30 (నినాదం)**

నిర్మల్ పట్టణానికి చెందిన ముఖ్య నాయకులు కందుల హరీష్ శుక్రవారం బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి సమక్షంలో భారతీయ జనతా పార్టీ లో చేరారు. ఈ సందర్భంగా మహేశ్వర్ రెడ్డి వారికి కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. వారితో పాటు సుమారు 200కు పైగా యువకులు, మహిళలు బీజేపీ లో చేరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కిసాన్ మోర్చా అధ్యక్షులు బస్వపురం లక్ష్మీ నర్సయ్య, మాజీ ఎమ్మెల్యే నల్ల ఇంద్రకరణ్ రెడ్డి, సీనియర్ నాయకులు రావుల రాంనాథ్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## బాధితులను పరామర్శించిన ఎమ్మెల్యే మేఘారెడ్డి







**వనపర్తి ప్రతినిధి, జనవరి 30 (నినాదం)**

పొలం తగాదాల్లో చోటు చేసుకున్నగొడవ కారణంగా తీవ్రంగా గాయపడి వనపర్తి ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఖిల్లా ఘణపురం మండలం మల్కిమియన్ పల్లి గ్రామానికి చెందిన బాధితులను శుక్రవారం వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పరామర్శించారు. వెంకటంపల్లి, మల్కిమియన్ పల్లె గ్రామ శివారు లోని వ్యవసాయ పొలాల్లో చోటు చేసుకున్న పొలం తగాదా ఒకరిపై ఒకరు దాడి చేసుకునేందుకు దారి తీసింది.ఈ క్రమంలో వెంకటాంపల్లి గ్రామానికి చెందిన పలువురు రైతులు మల్కిమియన్ పల్లి గ్రామానికి చెందిన శ్రీనివాస్ రెడ్డి, మేఘారెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, సత్తిరెడ్డి, ఎల్లారెడ్డిలపై దాడి చేసి తీవ్రంగా గాయపరిచారు. గాయపడిన వీరు వనపర్తి జిల్లా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. వీరిని శుక్రవారం సాయంత్రం ఎమ్మెల్యే పరామర్శించారు. ఈ కార్యక్రమంలో వసురం తండా నాయకులు రవి నాయక్, గోపాల్ రెడ్డి, మన్యపు రెడ్డి, గ్రామస్తులు ఉన్నారు

## ప్రజల పక్షాన ప్రశ్నించే గొంతుక అవుతాం

-ప్రజా సమస్యలపై నిరంతర పోరాటం సాగిస్తున్నాం

-ప్రజలకు ఉత్తమ సేవలు అందించడమే మా ఎజెండా

-డాక్టర్ రాచాల యుగంధర్ గౌడ్

**వనపర్తి ప్రతినిధి, జనవరి 30 (నినాదం)**





మున్సిపాలిటీ ఎన్నికల్లో బీసీ పొలిటికల్ జెఏసి బలపరిచిన అభ్యర్థులను గెలిపిస్తే ప్రజల పక్షాన సమస్యలపై ప్రశ్నించే గొంతుక అవుతారని, ప్రజలకు ఉత్తమ సేవలు అందించడమే మా ఎజెండా అని జెఏసి స్టేట్ చైర్మన్ డాక్టర్ రాచాల యుగంధర్ గౌడ్ అన్నారు. శుక్రవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని 3వ వార్డు నుంచి బీసీ పొలిటికల్ జెఏసి కౌన్సిలర్ అభ్యర్థిగా దేవర శివ నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు. పాత బజార్ నుంచి బిసి పొలిటికల్ జేఏసీ నాయకులు వార్డు ప్రజలతో కలిసి భారీ ర్యాలీతో మున్సిపల్ కార్యాలయానికి చేరుకొని నామినేషన్ వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కొన్నేళ్లుగా పట్టణంలో ప్రజలకు విద్య, వైద్యంతో పాటు ఏ సమస్య వచ్చినా బీసీ పొలిటికల్ జేఏసీ ముందు వరుసలో ఉండి సమస్యల పరిష్కారానికి పోరాటం సాగించిందన్నారు.గత మున్సిపల్ కౌన్సిల్ లో అన్ని పార్టీల కౌన్సిలర్లు ప్రజాధనాన్ని కొల్లగొట్టడంతో పాటు ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకుంటూ ప్రజా సమస్యలను గాలికి వదిలేశారని విమర్శించారు. బీసీ పొలిటికల్ జేఏసీ చేసిన పోరాట ఫలితమే నేడు పట్టణంలో రోడ్డు విస్తరణ పనులు మళ్లీ మొదలయ్యాయని, అలాంటి మాకు ఒకసారి ప్రజలు అవకాశం ఇచ్చి ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు.అన్ని పార్టీల అభ్యర్థులు గెలుపొందిన తర్వాత వారి వ్యక్తిత్వాన్ని నిర్మించుకుంటారు కానీ, బీసీ పొలిటికల్ జేఏసీ మాత్రం అలా కాదన్నారు. మొదటగా సమస్యలపై క్షేత్రస్థాయిలో పోరాటం చేసిన తర్వాతే ఎన్నికల బరిలో నిలుస్తూ రాజకీయంగా ముందుకు వస్తున్నామన్నారు. మూడో వార్డు తరఫున బరిలో ఉన్న బీసీ పొలిటికల్ జేఏసీ పట్టణ అధ్యక్షుడు దేవర శివను ప్రజలు ఆశీర్వదిస్తే కౌన్సిలర్ గానే కాకుండా ఉన్నత స్థానంలో ఉండి ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందిస్తాడని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రభుత్వంతో, మంత్రులతో, స్థానిక ఎమ్మెల్యేలతో బీసీ పొలిటికల్ జేఏసీకి ఉన్న అనుబంధాన్ని ఉపయోగించి పట్టణ అభివృద్ధికి మరింత కృషి చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో బీసీ పొలిటికల్ జెఏసి నాయకులు వివి గౌడ్, ధర్మేంద్ర సాగర్, నారాయణ సాగర్, నాగరాజు, నరేందర్ సాగర్, పేట శివ యాదవ్, రాజోలి సురేష్, మహబూబ్, చాంద్ పాషా, బాలగౌడ్ తదితరులు పాల్గొన్నారు



## క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి

### మండల అభివృద్ధి అధికారి సుమంత్

**బుగ్గారం, జనవరి 30 (నినాదం)**

క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని మండల అభివృద్ధి అధికారి సుమంత్ పేర్కొన్నారు. సీఎం కప్పు సెకండ్ ఎడిషన్ క్రీడలను బుగ్గారం మండల కేంద్రం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం ప్రారంభించారు. పీడీ అరుణ్ కుమార్ ఆధ్వర్యంలో క్రీడాకారులతో పరిచయ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు క్రీడల పట్ల మక్కువ పెంచుకోవాలని కోరారు. జాతీయ అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ అఫ్జల్ మియా, ప్రధానోపాధ్యాయులు మోహన్ రెడ్డి, సీఆర్పి పురుషోత్తం పాల్గొన్నారు.

## వికలాంగుడు కన్నయ్యకు ట్రై సైకిల్ అందజేసిన ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం



**మునుగోడు, జనవరి 30 (నినాదం):**

మునుగోడు నియోజకవర్గం,నాంపల్లి మండలం. దేవత్ పల్లి గ్రామానికి చెందిన, ముదిగొండ కన్నయ్య కాలు లేక ఇబ్బంది పడడం చూసి ఎమ్మెల్సీ పాదయాత్రలో సందర్భంగా ట్రై సైకిల్ ఇప్పిస్తానని హామీ ఇవ్వడం జరిగింది.హామీలో భాగంగా జిల్లా అధికారులచే మాట్లాడి శుక్రవారం కన్నయ్యకు బ్యాటరీ ట్రై సైకిల్ అందజేసిన ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం మాట్లాడుతూ, దేవత్ పల్లి గ్రామానికి చెందిన, వికలాంగుడు అయినటువంటి ముదిగొండ కన్నయ్య కి ఒక కాలు లేకపోవడం వలన నడవడానికి ఇబ్బంది పడుతున్న కన్నయ్య తనకు కలిసిన సమయంలో అతని యొక్క ఇబ్బందులను చూసి ప్రభుత్వ అధికారులతో మాట్లాడి ట్రై సైకిల్ ని ఇప్పించడం జరిగిందన్నారు. ప్రభుత్వం వికలాంగులకు అందజేసేటటువంటి పథకాలను సద్వినియోగం చేసుకోవాలని, వాటి ద్వారా కొంత మేలు జరుగుతుందని అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కి కన్నయ్య కృతజ్ఞతలు తెలియజేశారు.



## ఫిబ్రవరి 2న పగడాల వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు

**నర్సంపేట జనవరి30 ( నినాదం )**

నర్సంపేట నియోజకవర్గంలోని ఖానాపురం మండలం ధర్మారావుపేట లోని శ్రీ స్వయంభూ శ్రీదేవి భూదేవి సమేత శ్రీ పగడాల వెంకటేశ్వర స్వామి ఆలయ ఐదవ వార్షికోత్సవ కళ్యాణ మహోత్సవ, బ్రహ్మోత్సవాలు ఫిబ్రవరి 2న నిర్వహిస్తున్నట్లు ఆలయ నిర్మాణ కర్త , ధర్మారావుపేట సర్పంచ్ మాద్రాజు వెంకన్న తెలిపారు. ఫిబ్రవరి 2న జరుగు కళ్యాణ మహోత్సవ వాల్ పోస్టర్ ను ఈసందర్భంగా గుడి ఆవరణలో ఆవిష్కరించారు. అంగరంగ వైభవంగా జరుగు వెంకటేశ్వర స్వామి జాతరకు భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి స్వామి కృపకు పాత్రులు కాగలరని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గుడి నిర్మాణ కర్త ధర్మారావుపేట సర్పంచ్ మాద్రాజు వెంకన్న , భద్రుతండ సర్పంచ్ బానోతు వీరన్న , కొడ్తిమాట్ తండా సర్పంచ్ లకావత్ వసంత ప్రవీణ్ , భగత్ యూత్ క్లబ్ అధ్యక్షుడు తక్కలపల్లి కరుణాకర్ , జోకురి మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

## పిండిప్రోలులో ఘనంగా సీఎం కప్ రెండవ ఎడిషన్





ప్రారంభించిన ఎంపీడీవో, ఎంఈఓ

**తిరుమలాయపాలెం, జనవరి 30, నినాదం**

గ్రామీణ యువతలో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికి తీసేందుకు సీఎం కప్ పోటీలు కీలక పాత్ర పోషిస్తాయని తిరుమలాయపాలెం మండల ఎంపీడీవో షేక్ సిలార్ సాహెబ్ అన్నారు. మండల స్థాయిలో నిర్వహిస్తున్న సీఎం కప్ రెండవ ఎడిషన్ క్రీడా పోటీలు పిండిప్రోలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన ప్రారంభ కార్యక్రమంలో ఎంపీడీవో, ఎంఈఓ లు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.. ఈ సందర్భంగా ఎంపీడీవో సిలార్ సాహెబ్ మాట్లాడుతూ..క్రీడలు కేవలం వినోదానికే పరిమితం కావని, శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక స్థైర్యం, క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని ఆయన పేర్కొన్నారు. చదువుతో పాటు క్రీడలకు సమాన ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందని, అప్పుడే విద్యార్థులు సంపూర్ణ వ్యక్తిత్వంతో ఎదుగుతారని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల నుంచి జాతీయ, అంతర్జాతీయ స్థాయికి చేరిన అనేక మంది క్రీడాకారులు సీఎం కప్ లాంటి పోటీల ద్వారానే వెలుగులోకి వచ్చారని ఆయన గుర్తు చేశారు.ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి శ్రీనివాస్ మాట్లాడుతూ..నేటి డిజిటల్ యుగంలో విద్యార్థులు మొబైల్ ఫోన్లు, టీవీలకే పరిమితమవుతున్నారని, అలాంటి పరిస్థితుల్లో సీఎం కప్ క్రీడలు యువతను మైదానాల వైపు మళ్లించే గొప్ప ప్రయత్నమన్నారు. క్రీడల ద్వారా శరీరం దృఢంగా తయారవుతుందని, అలాగే పోటీ భావన, ఓటమిని స్వీకరించే ధైర్యం, విజయంలో వినయం వంటి విలువలు అలవడతాయని చెప్పారు.ప్రభుత్వం సీఎం కప్ ద్వారా గ్రామ స్థాయి నుంచి మండల, జిల్లా స్థాయి వరకు విస్తృత అవకాశాలు కల్పిస్తోందని, ప్రతి విద్యార్థి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. చదువు,క్రీడలు రెండింటిలోనూ రాణించినప్పుడే భవిష్యత్తులో మంచి పౌరులుగా సమాజానికి సేవ చేయగలుగుతామని పేర్కొన్నారు.పిండిప్రోలు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో నిర్వహిస్తున్న ఈ పోటీలకు విద్యార్థులు, యువకులు పెద్ద సంఖ్యలో హాజరై ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ కామల్ల సువార్త ఉపసర్పంచ్ చామకూర రాజు వార్డు సభ్యులు పప్పుల ఉపేందర్ మాజీ సొసైటీ డైరెక్టర్ చల్లా వెంకటేశ్వర్లు పిండిప్రోలు జిల్లా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు నామవరపు బాబు పీడీ లు ఎస్ సుజాత పి కవిత పాపారావు చంద్రకళ రాజేశ్వరి సైదులు రాజు సైదులు ఉపాధ్యాయులు తులసి ఎంబీఎస్ జ్యోతి పంచాయతీ కార్యదర్శి రాము తదితరులు పాల్గొన్నారు.

శనివారం, తెలంగాణ
31 జనవరి 2026
# నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం

## ఓట్ల లెక్కింపుకు అనువైన కేంద్రాలను చూసుకోవాలి

### కలెక్టర్ బి.చంద్రశేఖర్



**నల్లగొండ ప్రతినిధి జనవరి 30( నినాదం) :** మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపుకు గాను అనువైన కేంద్రాన్ని చూడాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం అయన నల్గొండ జిల్లా కేంద్రం సమీపంలోని ఆర్జాల బావి వద్ద ఉన్న ఎస్ డబ్ల్యూ సి గోదామును మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపుకై పరిశీలించారు. జిల్లాలో ఎన్నికలు నిర్వహించనున్న 6 మున్సిపాలిటీలు, నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ కు సంబంధించిన ఓట్ల లెక్కింపు ఒకే చోట చేపట్టే విధంగా ఓట్ల లెక్కింపు కేంద్రం ఉండాలని ,ప్రతి మున్సిపాలిటీకి ఒక కౌంటింగ్ హాల్ తో పాటు, స్ట్రాంగ్ రూమ్, సీలింగ్ రూమ్ తదితర సౌకర్యాలు ఉండాలని, ఆ విధంగా అధికారులు ఓట్ల లెక్కింపు కేంద్రాలను చూడాలని చెప్పారు. ఆర్జాల బావి ఎస్ డబ్ల్యు సి గోదాం తో పాటు ,ఇంకా ఏవైనా అనువైన భవనాలలో ఓట్ల లెక్కింపుకు ఉన్న అవకాశాలను పరిశీలించాలని స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్, నల్గొండ ఆర్డిఓ వై. అశోక్ రెడ్డిని ఆదేశించారు. ముఖ్యంగా అన్ని మున్సిపాలిటీలు, మున్సిపల్ కార్పొరేషన్ ఓట్ల లెక్కింపుకు అనువైన విధంగా హాల్స్, పోటీ చేసిన అభ్యర్థులు, ఓట్ల లెక్కింపు సిబ్బంది అందరికీ సౌకర్యంగా ఉండేలా రవాణా సదుపాయం అన్నింటిని దృష్టిలో ఉంచుకుని కౌంటింగ్ కేంద్రం ఏర్పాటు చేయాలని ఆదేశించారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ వై. అశోక్ రెడ్డి ,ఎస్ బ్ల్యుసి రీజనల్ మేనేజర్ వీరమల్లు, మేనేజర్ మురళి ,మున్సిపల్ కమిషనర్ శరత్చంద్ర, స్థానిక తహసిల్దార్ పరశురాం, తదితరులు ఉన్నారు.

## నామినేషన్ల స్క్రూటినీ పకడ్బందీగా నిర్వహించాలి

**తిరస్కరణకు గురైన నామినేషన్ అభ్యర్థులు ఫిబ్రవరి 1న ఆర్డీఓకు అప్పీల్ చేసుకోవచ్చు**

**ఎన్నికల అథారిటీ ఆదర్శ్ సురభి**



**వనపర్తి ప్రతినిధి, జనవరి 30 (నినాదం):** మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ శుక్రవారం సాయంత్రంతో ముగియగా శనివారం స్క్రూటినీ కార్యక్రమం పకడ్బందీగా నిర్వహించేందుకు ప్రణాళికలు చేసుకోవాలని జిల్లా ఎన్నికల అథారిటీ ఆదర్శ్ సురభి ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ ఛాంబర్ నుండి మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీఓలు, ప్రత్యేక అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించి దిశా నిర్దేశం చేశారు. స్క్రూటినీ సందర్భంగా ఎలాంటి విషయాలను పరిశీలించాలి, గదిలోకి ఎంతమందిని అనుమతించాలి అనే విషయాలను వివరించారు. స్క్రూటినీ సందర్భంగా తిరస్కరణకు గురైన అభ్యర్థులు ఫిబ్రవరి ఒకటవ తేదీన ఆర్డీఓ కు అప్పీల్ చేసుకోవాల్సి ఉంటుందని తెలియచేశారు. అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) యాదయ్య, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీఓ లు, ప్రత్యేక అధికారులు టెలికాన్ఫరెన్స్ లో ఉన్నారు.

## నర్సంపేట మున్సిపల్ నామినేషన్ కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్



**నర్సంపేట జనవరి 30 (నినాదం) :** మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల చివరి రోజైన శుక్రవారం నర్సంపేట మున్సిపల్ కౌన్సిల్ పరిధిలో ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రాలను వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా నామినేషన్ ప్రక్రియ సజావుగా కొనసాగుతున్న తీరును కలెక్టర్ పరిశీలించారు. అభ్యర్థులు, వారి ప్రతినిధులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అలాగే ఎన్నికల నిర్వహణను నిబంధనల ప్రకారం, పారదర్శకంగా చేపట్టాలని సూచించారు. నామినేషన్ కేంద్రాల్లో భద్రతా ఏర్పాట్లు, క్యూలైన్లు, కౌంటర్ల నిర్వహణ తదితర అంశాలను కలెక్టర్ పరిశీలించి, అవసరమైన సూచనలు చేశారు. ఈ సందర్శనలో అదనపు కలెక్టర్ జి సంధ్యారాణి , వరంగల్ ఆర్డిఓ సుమ , సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించేందుకే పోటీలు

### సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్



**మిర్యాలగూడ, జనవరి 30 (నినాదం):** గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ఈ పోటీలు మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ మాలెంపాటి అన్నారు. శుక్రవారం మిర్యాలగూడ ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో జరుగుతున్న మండల స్థాయి సీఎం కప్ టోర్నమెంట్ ని ప్రారంభించారు ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత విద్యార్థులను క్రీడల్లోప్రోత్సహించేందుకు ప్రభుత్వం నిర్వహిస్తున్న పోటీలలో విద్యార్థులు పాల్గొని జిల్లా రాష్ట్ర స్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శేషగిరి శర్మ, ఎంఈఓ ధర్మానాయక్, రాజారత్నం,రామకృష్ణారెడ్డి, సైదులు, పిఈటిలు బాల్తి వెంకటరత్నం, శ్రీనివాస్ రెడ్డి వెంకటయ్య, షాహిద్, అనిల్,కిరణ్, శోభారాణి, మనోహరి, అరుణ శ్రీలేఖ, సావిత్రి సతీష్, ఇందిర, వినోద తదితరులు పాల్గొన్నారు.

# రాజేష్ ది ముమ్మాటికి పోలీసు హత్యే

**సురేష్ రెడ్డిని కేసు నుండి తప్పించేందుకు రాజకీయ కుట్ర**

**అక్రమ నిర్బంధానికి సంబంధించిన**

**అన్ని ఆధారాలు నా వద్ద ఉన్నాయి..**

**మృతికి కారకులైన వారికి శిక్ష**

**పడేంత వరకు వదిలిపెట్టే ప్రసక్తి లేదు...**

**జాతీయ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ**









**కోదాడ,జనవరి 30(నినాదం):** కర్ల రాజేష్ మృతికి పోలీసులే ముమ్మాటికి కారణమని ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షుడు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ అన్నారు . అనంతగిరి మండల కేంద్రంలో కర్ల రాజేష్ సంతాప సభ కార్యక్రమానికి శుక్రవారం ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ... హత్యకు కారణమైన చిలుకూరుఎస్సై సురేష్ రెడ్డిని కేసు నుండి తప్పించేందుకు రాజకీయ కుట్ర జరుగుతుందని ఆయన అన్నారు. మృతి చెందిన వ్యక్తి దళితుడు కావున కేసును పక్క త్రోవ పట్టించేందుకు పోలీసు యంత్రాంగం పూనుకున్నదని ఆయన అన్నారు. అక్రమ నిర్బంధంగా చిత్రహింసల కు గురిచేసి రాజేష్ మృతికి కారణమైన పోలీసు యంత్రాంగాన్ని తప్పించేందుకు స్థానిక ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి రాష్ట్ర మంత్రివర్యులు ఉత్తంకుమార్ రెడ్డి ప్రోత్సహిస్తున్నారని ఆయన అన్నారు. అక్రమ నిర్బంధానికి సంబంధించిన అన్ని ఆధారాలు తన వద్ద ఉన్నాయని ఈ సందర్భంగా సమావేశంలో వాటిని ఆయన ప్రదర్శించారు. రాజేష్ లాకప్ డెత్ కికారణం కేవలం అధికార పార్టీ సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. రాజేష్ మృతి దగ్గర నుండి అంత్యక్రియల వరకు అగ్రవర్ణాలు చేసిన కుట్రలు ఆధారాలు తమ దగ్గర ఉన్నాయని ఆయన అన్నారు. కోదాడ నియోజకవర్గ పరిధిలో 70% ఉన్న మాదిగ మాల బిసి సామాజిక వర్గాల ఓటు బ్యాంకు ద్వారానే స్థానిక ఎమ్మెల్యే విజయం సాధించిందని ఆయన గుర్తు చేశారు రాజేష్ మృతి కారణమైనటువంటి కారణమైన శిక్ష పడేంత వరకు వదిలిపెట్టే ప్రసక్తి లేదని ఈ సందర్భంగా ఆయన పునరుత్కటించారు. రాజేష్ మృతికి సంబంధించిన ఆధారాలు అన్నింటిని రాష్ట్ర డిజిపి కి మరియు మానవ హక్కుల కమిషన్కు సమర్పించినట్లు ఆయన తెలియజేశారు రాజేష్ మృతిని నిరసిస్తూ తలపెట్టిన చలో సూర్యాపేట కార్యక్రమానికి అధిక సంఖ్యలో సబ్బండ వర్గాల వారు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే రాజేష్ మృతి కేసు సిపిఐ తో కానీ హైకోర్టు సిట్టింగ్ జడ్జితో కానీ పోలీసు ఉన్నతాధికారులతో ఏర్పాటు చేయబడి సిట్ ద్వారానైనా విచారణ జరిపించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎమ్మార్పీఎస్ సీనియర్ నేత కుటుంబరావు మాదిగ అధ్యక్షత వహించిన. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి జిల్లా అధికార ప్రతినిధి ఏపూరు రాజు మాదిగ,మండల అధ్యక్షులు కొండపల్లి సూరి మాదిగ, ఎం ఎస్ పి మండల అధ్యక్షులు ఆకారపు కొండలు మాదిగ , బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మల్లెబోయిన అంజి యాదవ్, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు నల్ల భూపాల్ రెడ్డి, బిజెపి మండల అధ్యక్షులు చింతకుంట్ల సతీష్, సిపిఐ మండల కార్యదర్శి యరసాని రవి, మహిళ నాయకురాలు వెంపటి నాగమణి, బిఎస్పీ నియోజకవర్గ ఇన్చార్జి, నూకల గోపాల్ యాదవ్, కాంగ్రెస్ గ్రామ శాఖ నకిరికంటి సత్యానంద్, పాల్గొన్నారు.

## ఎన్నికల విధుల్లో పాల్గొనే సిబ్బందికి పక్కా ఏర్పాట్లు చేయాలి





**• కలెక్టర్ ఆదర్శ్ సురభి**

**వనపర్తి ప్రతినిధి, జనవరి 30 (నినాదం):** మున్సిపాలిటీ ఎన్నికల్లో భాగంగా ఎన్నికల విధులలో పాల్గొనే సిబ్బందికి సామాగ్రి డిస్ట్రిబ్యూషన్, ఓట్ల కౌంటింగ్ కోసం పక్కా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ ఆత్మకూరు, అమరచింతలోని మున్సిపల్ కార్యాలయాల్లో ఏర్పాటు చేసిన మున్సిపాలిటీ ఎన్నికల నామినేషన్ల కేంద్రాల్ని సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రిటర్నింగ్ అధికారులు పబ్లిష్ చేసిన ఎన్నికల నోటీస్ ఫామ్1పరిశీలించారు. నామినేషన్ల స్వీకరణకు నేడు చివరి రోజు అని ఇంక నామినేషన్ వేయాల్సిన వారు ఉంటే ఐదు గంటల లోపు వచ్చి వేయాలని తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నామినేషన్ల స్వీకరణలో నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని, స్వీకరించిన నామినేషన్లను ఎప్పటికప్పుడు 'టి-పోల్' వెబ్సైట్లో అప్లోడ్ చేయాలని అధికారులకు సూచించారు. మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియను అత్యంత పారదర్శకంగా, ఎలాంటి పొరపాట్లు లేకుండా నిర్వహించాలని సూచించారు. హెల్ప్ డెస్క్ లో నామినేషన్లు వేయడానికి వచ్చేవారికి కావాల్సిన సమాచారాన్ని అందించాలని సూచించారు. ఓటర్ జాబితాను కూడా అందుబాటులో ఉంచాలని సూచించారు. ఆత్మకూరు పురపాలికకు సంబంధించి ఆత్మకూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల, అమరచింత పురపాలికకు సంబంధించి అమరచింత ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేయనున్న ఎన్నికల సామగ్రి పంపిణీ, సేకరణ, ఓట్ల లెక్కింపు కేంద్రాలను కలెక్టర్ తనిఖీ చేశారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే సిబ్బందికి ఎన్నికల సామాగ్రి డిస్ట్రిబ్యూషన్ కొరకు ఫిబ్రవరి 9వ తేదీ సాయంత్రంలోగా ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాటు పూర్తి చేయాలన్నారు. రూట్ల వారీగా టెంట్లు వేసి వార్డుకో టేబుల్ చొప్పున ఏర్పాట్లు చేయాలని సూచించారు. విశాల ప్రదేశంలో సులువుగా అర్థమయ్యేలా ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని తెలియజేశారు. ఓట్ల లెక్కింపు కేంద్రంలో అవసరమైన అన్ని వసతులు కల్పించాలని అధికారులను ఆదేశించారు. పటిష్టమైన బారికేడ్ వ్యవస్థను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. కళాశాలలోని స్ట్రాంగ్ రూమ్ను స్వయంగా పరిశీలించి భద్రతా పరంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై దిశానిర్దేశం చేశారు. అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) యాదయ్య, డీఎస్పీ వెంకటేశ్వర్లు, ఇతర రెవెన్యూ, మున్సిపల్ అధికారులు కలెక్టర్ వెంట ఉన్నారు.

## మార్కెట్ యార్డ్‌ను సందర్శించిన మాజీ మంత్రి






**• వేరుశనగ పంట దిగుబడిని పరిశీలించిన నిరంజన్ రెడ్డి**

**• ట్రేడర్లు కమిషన్ ఏజెంట్లు మిల్లర్ల మద్దతు కోరిన మాజీ మంత్రి**

**వనపర్తి ప్రతినిధి, జనవరి 30 (నినాదం):** చిట్యాల దగ్గర ఉన్న మార్కెట్ యార్డ్ ను శుక్రవారం మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి సందర్శించాలని జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్ తెలిపారు. నిరంజన్ రెడ్డి మార్కెట్ లో ఉన్న వేరుసెనగ ధాన్యరాశు లను పరిశీలించి దిగుబడి, మద్దతు ధర గురించి మహిళా రైతులతో అడిగి తెలుసుకున్నారు. మహిళా రైతులు ఈ సంవత్సరం దిగుబడి పెరిగిందని, మద్దతు ధర కూడా సంతృప్తికరంగా వచ్చిందని, మీ హాయంలో పుష్కలమైన సాగునీళ్ళు రావడం వల్లే సాధ్యం అయిందని తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. హమాలీ, దడవాయి, చాట కూలీలను ఆప్యాయంగా పలకరించి వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ట్రేడర్లతో సమావేశమై పలు విషయాలు చర్చించారు. ఈ సందర్భంగా నిరంజన్ రెడ్డి ట్రేడర్స్, కమిషన్ ఏజెంట్ల, మిల్లర్ల, హమాలీ, దడవాయి చాట కూలీల, రైతులను తమ తమ వార్డులో ఉన్న బిఆర్ఎస్ అభ్యర్థులకు మద్దతు ఇవ్వాలని కోరారు. సానుకూలంగా స్పందించిన వాళ్లు తమరి హయాంలో అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉన్నారని, కచ్చితంగా అండగా నిలుస్తామని నిరంజన్ రెడ్డికి హామీ ఇచ్చారని నందిమల్ల అశోక్ తెలిపారు.


## బారుగూడెం గ్రామ పర్యటనలో పాలేరు మాజీ ఎమ్మెల్యే



**పాలేరు, జనవరి 30(నినాదం):** అసెంబ్లీ ఎన్నికల నుండి ఈ రెండు సంవత్సరాల్లో ఏం జరుగుతుందో మీరు చూస్తూనే ఉన్నారు. మీ బారుగూడెం లో గాని, పక్క గ్రామాల్లో గాని ఏ కష్టం వచ్చినా అది నాకు వచ్చిన కష్టంగా భావించి స్పందించే వాడిని. ఎన్ఎస్పి కెనాల్‌పై ఒకటే బ్రిడ్జి ఉండి రాకపోకలకు ఇబ్బంది పడుతున్నామని నాకు తెలియజేయగానే, మన ప్రభుత్వ హయాంలో ఆర్ అండ్ బి,వాళ్ళతో కొట్లాడి రెండు బ్రిడ్జిలు నిర్మించాము. బయట ఊరి నుంచి వచ్చిన వాళ్లకు ఓటు వేస్తే ఎలా ఉంటదో, మన ఊరి వాళ్లకు ఓటేస్తే ఎలా ఉంటుందో ఈ రెండు సంవత్సరాల్లో మీరు చూస్తూనే ఉన్నారు. పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఎక్కడో బయట ఉండే వ్యక్తి. మనం ఇక్కడ ఉండే వాళ్ళం. ఈరోజు మీరు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి ఓట్లు వేశారు, కానీ ఇప్పుడు ఆయన మీకు కనిపిస్తున్నాడా? మీలో ఎవరైనా ఆయనను కలిశారా?రేపు జరగబోయే మున్సిపాలిటీ ఎన్నికల్లో మీ కళ్ళముందు ఉండి, మీ సమస్యలు విని పరిష్కరించే వాళ్ళకి. మీకోసం పాటుపడే వ్యక్తికి ఓటెయ్యండి. బయట వాళ్లకి ఇస్తే మళ్లీ ఆ మనుషులు కూడా మీకు కనపడరు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో మనమే గెలుస్తాం, మన ప్రభుత్వమే వస్తుంది. మీరందరూ కోరుకుంటే కచ్చితంగా మళ్ళీ గ్రామపంచాయతీ చేస్తాం. మీ గ్రామంలో ఉండే వాళ్ళు ఎక్కువ శాతం కూలి నాలి చేసుకునేవాళ్లే. మున్సిపాలిటీలో కలపడం వల్ల మీకు ఉపాధి హామీ పని వర్తించదు. మన ప్రభుత్వం రాగానే ఉపాధి హామీ పని వర్తించేలా గాని, లేదా మన ఊరిని తిరిగి గ్రామ పంచాయతీగా మార్చేలా గాని చేస్తాను అని అన్నారు.

## చదువుతో పాటు క్రీడలు చాలా అవసరం

**• మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు**



**పాలేరు, జనవరి 30(నినాదం):** చదువు తో పాటు క్రీడలు చాలా అవసరమని నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు పేర్కొన్నారు. నేలకొండపల్లి మండలం లోని బోదులబండ లో ముఖ్యమంత్రి కప్-2026 మండల స్థాయి క్రీడలను శుక్రవారం ప్రారంభించారు. క్రీడాకారులతో పాటు ఆటలు ఆడి ఉత్సాహరిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. గ్రామాల నుంచి పట్టణాల వరకు క్రీడలలో సత్తా చాటాని సూచించారు. నేలకొండపల్లి గురుకుల విద్యార్థిని రూప జాతీయ స్థాయి బాక్సింగ్ కు ఎంపిక కావటం చాలా సంతోషంగా ఉందని అన్నారు. గ్రామాలలో దాగి ఉన్న క్రీడాకారుల ప్రతిభను వెలుగులోకి తీసుకొచ్చేందుకు పోటీలు దోహదపడతాయని అన్నారు. ప్రపంచ స్థాయిలో క్రీడాకారులుగా తీర్చిదిద్దేందుకు అవసరమైన చర్యలు ప్రభుత్వం తీసుకుంటున్నట్లు తెలిపారు. బాలుర, బాలికలకు పోటీలలో సత్తా చాటి జిల్లా, రాష్ట్ర స్థాయిలో కప్ ను సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ వి. వెంకటేశ్వర్లు, మండల విద్యాశాఖాధికారి బి.చలపతిరావు, సర్పంచ్లు, వివిధ పార్టీల నాయకులు, పీఈటీలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన బీఆర్ఎస్ నాయకులు





**వనపర్తి ప్రతినిధి, జనవరి 30 (నినాదం):** వనపర్తి మున్సిపాలిటీలోని 12వ వార్డు రాజనగరం, వడ్డే వాడకు చెందిన పలువురు బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు శుక్రవారం నందిహిల్స్ ఎమ్మెల్యే కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరికి వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి రెడ్డి కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి సాధారంగా పార్టీలోకి ఆహ్వానించారు. 12వ వార్డు రాజనగరం వడ్డేవాడకు చెందిన 50 మంది బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు రాజనగరంకు చెందిన కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరికి ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ కండువాలను కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీ హయాంలో రాజనగరం త్వరితగతిన అభివృద్ధి చెందుతుందని, కాంగ్రెస్ పార్టీ ప్రజాపాలన, సంక్షేమ పథకాలను ఆకర్షించి నేడు ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రతి ఒక్కరిని గుండెల్లో పెట్టుకుని చూసుకుంటుందని, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నక్కరాణి రాజుని భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో 12వ వార్డు రాజనగరం కాంగ్రెస్ నాయకులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, మాజీ పార్టీ అధ్యక్షులు, కార్యకర్తలు, మహిళా కాంగ్రెస్ నాయకురాలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.


## తుది జాబితా విడుదల చేసిన బిఆర్ఎస్ స్క్రీనింగ్ కమిటీ

**-8వ వార్డు అభ్యర్థి మార్పు**



**వనపర్తి ప్రతినిధి, జనవరి 30 (నినాదం):** మాజీమంత్రి నిరంజన్ రెడ్డి ఆదేశాల మేరకు స్క్రీనింగ్ కమిటీ సభ్యులు మున్సిపల్ అభ్యర్థుల తుది జాబితాను శుక్రవారం ప్రకటించారు. 3వ వార్డు అభ్యర్థిగా ఇమ్రాన్ బిల్ అలీ, 10వ వార్డు అభ్యర్థిగా వెంకటేష్ గౌడ్, 11వ వార్డు అభ్యర్థిగా జి.స్వాతి హరిబాబు, 20వ వార్డు అభ్యర్థిగా మాదరావ్ పల్లి సునీల్ వాల్మీకిని ప్రకటించారు. వీరితో పాటు 8వార్డు అభ్యర్థిగా ముందు ప్రకటించిన విజయకు బదులుగా మూడవత్ శంకరమ్మ ను ప్రకటించారు. ఈ సమావేశంలో స్క్రీనింగ్ కమిటీ సభ్యులు బోలెమోని లక్ష్మయ్య, పలుస రమేష్ గౌడ్, కురుమూర్తి యాదవ్, గంధం బాలపీరు, గులాం ఖాదర్ ఖాన్, నీలస్వామి, బొబ్బిలి ప్రేమ్ కుమార్ ఉన్నారు.

## జాతీయ సదస్సు బ్రోచర్ ఆవిష్కరించిన మంత్రి సీతక్క



**పాలేరు, జనవరి 30(నినాదం):** స్థానిక ప్రభుత్వ డిగ్రీ కాలేజీ లో మార్చి 6,7 తేదిలలో భౌతిక శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో నిర్వహించనున్న జాతీయ సదస్సు బ్రోచర్ ను రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి దనసరి సీతక్క ఆవిష్కరించారు. శుక్రవారం సమ్మక్క - సారక్క ల జాతర వద్ద ఆవిష్కరించారు. ఎకోస్ ఆఫ్ ది పాస్ట్, బీమ్స్ ఆఫ్ లైట్ ఎక్స్ ప్లోరింగ్ ది సైంటిఫిక్ పినామినా బీహైండ్ తెలంగాణ అర్కిటెక్చర్ అనే అంశం పై మార్చి 6,7 తేదీ లలో జాతీయ స్థాయి లో సదస్సు నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడారు. ప్రస్తుత పరిస్థితులలో మంచి అంశం పై సదస్సు నిర్వహించటం అభినందనీయం అన్నారు. గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు పరిశోధనల పై ఆసక్తి పెరుగుతుందని అన్నారు. సదస్సు ను విజయవంతం చేయాలని కోరారు. అదే విధంగా జాతర లో సేవలు అందించేందుకు వచ్చిన ఎన్ఎస్ఎస్ విభాగం వాలంటీర్ల ను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ డాక్టర్.నర్సింగ్ శ్రీనివాసరావు, కాలేజీ ఆకాడమిక్ కో-ఆర్డినేటర్ డాక్టర్ ఎస్.శ్రీనివాసరావు, ఈసం నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# నినాదం
తెలంగాణ ప్రాంతీయం — నిఖార్సైన జర్నలిజం


## ఎమ్మెల్యే ఆశీస్సులతో 9వ వార్డును మరింత అ భివృద్ధి

**9వ వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ గా తొర్రి కొండ ప్రభాకర్ నామినేషన్...**



**సుల్తానాబాద్, జనవరి 30(నినాదం):**
సుల్తానాబాద్ మున్సిపల్ ఎన్నికల్లో మున్సిపల్ పరిధిలోని 9వ వార్డుకు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ గా తొర్రికొండ ప్రభాకర్ శుక్రవారం మున్సిపల్ కార్యా లయంలో నామినేషన్ దాఖలు చేశారు. ఈ సం దర్భంగా వారు మాట్లాడుతూ 9వ వార్డును అభి వృద్ధి, ప్రజలకుసేవ చేసేందుకు ఎన్నికల్లో మీ ముం దుకు వస్తున్నానని పెద్ద మనసుతో ఆశీర్వదించి మీ అమూల్యమైన ఓటు వేసి అత్యధిక ఓట్ల మెజార్టీతో గెలిపించాలని ప్రార్థిస్తున్నాననీ తెలిపారు. వార్డులో అనేక మౌలిక సదుపాయాల విద్యుత్ వీధిదీపాలు, మంచినీటి సరఫరా, డ్రైనేజీ వ్యవస్థ , సీసీరోడ్లు, వార్డు పరిశుభ్రత పరిష్కారానికి అధి కారుల సహాయ సహకారాలతో పరిష్కరించేం దుకు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీగిరి శ్రీనివాస్ తో పాటు వార్డు కాంగ్రెస్ పార్టీకా ర్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## సుల్తానాబాద్ మున్సిపల్ పై బీజేపీ జెండా ఎగరవేయాలి

**ఎమ్మెల్సీ మల్క కొమురయ్య**



**సుల్తానాబాద్, జనవరి 30 (నినాదం):**
సుల్తానాబాద్ మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ అ భ్యర్థుల భారీ గెలుపే లక్ష్యంగా పార్టీ శ్రేణులు పని చేయాలని ఎమ్మెల్సీ మల్క కొమురయ్య సూచిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజా సమస్యలే అజెండాగా ఇం టింటా ప్రచారం, బూత్ కమిటీల బలోపేతం, కార్యకర్తల సమన్వ యంతో విజయదిశగా ముందుకు సాగుతున్నా మని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయడంతో పాటు, మున్సిపాలి టీ అభివృద్ధికి స్పష్టమైన ప్రణాళికతో బిజెపి ముం దుకు సాగాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పలు వురు నాయకులు, కార్యకర్తలను బిజెపి పార్టీలోకి ఆహ్వానించి పార్టీ కండువా కప్పారు.ఈకార్య క్రమంలో బీజేపీ జిల్లా సౌదరి మహేందర్ యాదవ్, మండల పార్టీ అధ్యక్షులు కందుల శ్రీనివాస్, ప ట్టణ అధ్యక్షులు కూకట్ల నాగరాజు, 15వార్డుల ఆశవహులు బీజేపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నిర్మల్ పట్నానికి చెందిన నాయకులు బిజెపిలో చేరిన



**నిర్మల్ ప్రతినిధి, జనవరి 30.(నినాదం):**
నిర్మల్ పట్టణానికి చెందిన ముఖ్య నాయకులు కందుల హరీష్ నేడు బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి సమక్షంలో భారతీయ జనతా పార్టీ లో చేరారు. ఈ సందర్భంగా మహేశ్వర్ రెడ్డి వారికి కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. వారితో పాటు సుమారు 200కు పైగా యువకులు, మహిళలు బీజేపీ లో చేరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కిసాన్ మోర్చా అధ్యక్షులు బస్వపురం లక్ష్మీ నర్సయ్య, మాజీ ఎమ్మెల్యే నల్ల ఇంద్రకరణ్ రెడ్డి, సీనియర్ నాయకులు రావుల రాంనాథ్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటి గొడవ లతో మనస్థాపం చెంది చెరువులో దూకిన బాలుడు

***సకాలంలో స్పందించి ప్రాణాలు కాపాడిన పోలీసులు***

***సిబ్బందిని అభినందించిన జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపీఎస్***



**నిర్మల్ ప్రతినిధి, జనవరి 30.(నినాదం):**
ముప్కాల్ గ్రామానికి చెందిన 17 ఏళ్ల రామ్ చరణ్ అనే బాలుడు ఇంట్లో జరిగిన గొడవల కారణంగా మనస్థాపం చెంది, నిర్మల్ పట్టణంలోని కంచరోని చెరువులో దూకి ఆత్మహత్య చేసుకునేందుకు ప్రయత్నించాడు. ఈ సమాచారం తెలుసుకున్న వెంటనే నిర్మల్ టౌన్ పోలీస్ స్టేషన్ సిబ్బంది తక్షణమే సంఘటనా స్థలానికి చేరుకుని, స్థానిక జాలర్ల సహాయంతో చెరువులోకి దూకిన బాలుడిని సురక్షితంగా బయటకు తీసి, ప్రాణాలతో కాపాడారు.అనంతరం బాలుడిని టౌన్ పోలీస్ స్టేషన్‌కు తీసుకువెళ్లి, అవసరమైన వైద్య సహాయం అందజేసి, కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. ప్రస్తుతం బాలుడు సురక్షితంగా ఉన్నాడు. ఈ సందర్భంగా, అప్రమత్తంగా విధులు నిర్వహించి బాలుడిని కాపాడిన టౌన్ సిబ్బందిని జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపీఎస్, పలువురు అభినందించారు.



## సమ్మక్క–సారలమ్మలను దర్శించుకున్న మంత్రి అడ్లూరి



**ధర్మారం జనవరి 30 (నినాదం)**
మండలంలోని నర్సింగాపూర్ గ్రామంలో కొలువై ఉన్న శ్రీ సమ్మక్క–సారలమ్మలను రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఈరోజు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయానికి వచ్చిన మంత్రికి జాతర కమిటీ సభ్యులు ఘనంగా స్వాగతం పలికారు. గద్దెల వద్ద మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవార్ల ఆశీస్సులు పొందారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కొమురయ్య, మాజీ మండల ప్రాదేశిక సభ్యులు బద్దం అజయ్ పాల్ రెడ్డి మార్కెట్ కమిటీ డైరెక్టర్ బద్దం గంగారెడ్డి, పత్తిపాక మాజీ సింగిల్ విండో చైర్మన్ నోముల వెంకట్ రెడ్డి, ఆ గ్రామ ఉపసర్పంచ్ బద్దం సత్యనారాయణ రెడ్డి, సీనియర్ నాయకులు బద్దం లింగారెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు కనకయ్య వర్కింగ్ ప్రెసిడెంట్ భూమేష్, బొజ్జ మహిపాల్,ఏదులఅంజయ్య, ,ప్రజాప్రతినిధులు, ఆలయ కమిటీ చైర్మన్ సుధాకర్ రెడ్డి, సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మహిళా క్రికెటర్లకు బంగారు భవిష్యత్తు

***- గెలుపోటములను పట్టించుకోకుండా ముందుకు సాగండి***

***- ఇందిరాగాంధీ జాతీయ మహిళా టి20 క్రికెట్ టోర్నీ లో ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి***

***- క్రీడాకారులకు పౌష్టికాహార కిట్లు అందజేత***

**ఖమ్మం, జనవరి 30(నినాదం):**
మన అమ్మాయిలు ఐసీసీ వరల్డ్ ఛాంపియన్ షిప్ గెలిచాక.. మహిళా క్రికెట్ కు మరింత ఆదరణ పెరిగిందని, బంగారు భవిష్యత్తు ఉంటుందని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి అన్నారు. శుక్రవారం ఖమ్మంలోని ఎస్ఆర్అండ్ బీజీఎన్ఆర్ కళాశాల మైదానంలో ఇందిరా గాంధీ ఐదో జాతీయ సీనియర్ మహిళా టీ–20 క్రికెట్ టోర్నీని ప్రారంభించి, వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన క్రికెటర్లకు పౌష్టికాహారంతో కూడిన స్నాక్స్ కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీ రఘురాం రెడ్డి మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం క్రీడారంగ అభివృద్ధికి ఎంతో ప్రాధాన్యమిస్తుందని తెలిపారు. క్రీడాకారులను ప్రోత్సహిస్తూ.. ప్రతిభ కలిగిన వారిని ఉన్నత శిఖరాలకు చేర్చేందుకు కృషి జరుగుతోందని, గెలుపోటములను పట్టించుకోకుండా పట్టుదలతో ముందుకు సాగాలని సూచించారు. పోటీలను విజయవంతంగా కొనసాగిస్తున్న నిర్వాహకులు ఎండి.మతిన్ ను ఎంపీ అభినందించారు.

**-బ్యాట్ పట్టి.. జోష్ నింపారు. ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి..**
మహిళా క్రికెటర్లతో కలిసి కాసేపు క్రికెట్ ఆడారు. బ్యాట్ పట్టి.. ఉత్సాహంగా ఆడి క్రీడాకారుల్లో కొత్త ఉత్సాహం నింపారు.
–సీఎం కప్ క్రీడా పోటీల సందర్శన, సింథటిక్ ట్రాక్ పనుల పరిశీలన.



సర్దార్ పటేల్ స్టేడియంలోని స్విమ్మింగ్ పూల్ పరిసరాల్లో కొనసాగుతున్న సీఎం కప్ క్రీడా పోటీలను ఎంపీ రఘురాం రెడ్డి పరిశీలించారు. అలాగే.. స్టేడియంలో కొనసాగుతున్న సింథటిక్ ట్రాక్ నిర్మాణ పనులను పరిశీలించి.. నాణ్యతగా కాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమాల్లో జిల్లా క్రీడల అధికారి సునీల్ రెడ్డి, కార్పొరేటర్ మిక్కిలినేని మంజుల నరేందర్, కాంగ్రెస్ నాయకులు కొప్పుల చంద్రశేఖర్, తుమ్మా అప్పిరెడ్డి, పలువురు నాయకులు, క్రీడా అధికారులు, కోచ్ లు పాల్గొన్నారు.

## సిట్ నోటీసులపై అశ్వాపురంలో బి ఆర్ ఎస్ నిరసన



**అశ్వాపురం, జనవరి 30 (నినాదం):**
మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, పినపాక మాజీ శాసనసభ్యులు రేగా కాంతారావు ఆదేశాల మేరకు, మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కోడి అమరేందర్ యాదవ్ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమం నిర్వహించారు.తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ గారికి సిట్ నోటీసులు ఇవ్వడాన్ని నిరసిస్తూ, బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు అశ్వాపురం మండల కేంద్రంలో రాస్తారోకో నిర్వహించి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. కేసీఆర్ కి సిట్ నోటీసులు ఇవ్వడం కాంగ్రెస్ ప్రభుత్వ అధికార దుర్వినియోగానికి పరాకాష్ట అని వారు ఆరోపించారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ, పరిపాలనా అనుభవం లేని వారు పాలకులుగా ఉండటం దురదృష్టకరమని వ్యాఖ్యానించారు. పాలన చేయలేక, కేవలం రాజకీయ కక్షతోనే సిట్ పేరిట బీఆర్ఎస్ నాయకులను వేధిస్తున్నదని కాంగ్రెస్ ప్రభుత్వం పై విమర్శలు గుప్పించారు. రేవంత్ రెడ్డి దుర్మార్గపు పాలనకు ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని అన్నారు. కేసీఆర్ అమలు చేసిన పథకాలను అమలు చేయలేకనే ఈ ప్రభుత్వం ఇలాంటి రాజకీయ నాటకాలకు పాల్పడుతోందని, మున్సిపాలిటీ ఎన్నికల వేళ మురికి రాజకీయాలకు తెర లేపుతోందని ఆరోపించారు.ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మర్రి మల్లారెడ్డి, మాజీ ఎంపీపీ కొల్లు మల్లారెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ కంచుగట్ల వీరభద్రం, సీనియర్ నాయకులు ఈదరా సత్యనారాయణ, కందుల కృష్ణార్జున రావు, సూదిరెడ్డి గోపిరెడ్డి, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు వెన్న అశోక్ , నక్కన బోయిన పాపారావు, చుంచు రామ్మూర్తి, చల్లా రాజేష్, గొల్లగూడెం సర్పంచ్ కోండ్రు సోమయ్య, ఆనందపురం సర్పంచ్ మురం సమ్మయ్య, ఉపసర్పంచ్ దేవనబోయిన మహేష్, శివారపు డాక్టర్ బాబు, కడారి వేణు, మందా హుస్సేన్,తదితర బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## భీంగల్ మున్సిపల్ పై బీజేపీ జెండా ఎగరవేయాలి

**బిజెపి జిల్లా ఇంచార్జ్ నాయకుల వెల్లడి...**


**ఆర్మూర్, జనవరి 30 ( నినాదం) :**
బాల్కొండ నియోజకవర్గం లోని భీంగల్ మున్సిపల్ ఎన్నికల్లో బిజెపి కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు, నాయకులు,కార్యకర్తలు సైనికుల పనిచేసే మున్సిపల్ కార్యాలయం పై బిజెపి జెండా ఎగరవేయాలని బిజెపి జిల్లా పార్టీ అధ్యక్షులు దినేష్ కుల చారి, జిల్లా ప్రభారి కాంతా రావు, భీంగల్ మున్సిపల్ ఎలక్షన్ ఇన్చార్జి పూస రాజులు అన్నారు. భీమ్గల్ పట్టణంలోని ఫంక్షన్ హాల్ లో బాల్కొండ నియోజకవర్గ ఇన్చార్జి బిజెపి పార్టీ నాయకులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏలేటి మల్లికార్జున్ రెడ్డి, భీంగల్ పట్టణ బిజెపి అధ్యక్షులు అధ్యక్షతన భీంగల్ పట్టణ బిజెపి ప్రజాప్రతినిధులు, నాయకులు,కార్యకర్తలతో మున్సిపల్ ఎన్నికల్లో విజయం సాధించేలా ప్రత్యేక సన్నాక సమావేశ కార్యక్రమం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసి కార్యకర్తలను ఉద్దేశించి వారు మాట్లాడారు. బిజెపి నాయకులు ప్రధాని మోడీ చేస్తున్న పాలనను, అందిస్తున్న పథకాలను ప్రజలకు వివరిస్తూ భీంగల్ మున్సి పల్ ఎన్నికల్లో సైనికుల పనిచేసే



బిజెపి జెండా ఎగరవేయాలని వారు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో బిజెపి మండల, పట్టణ పార్టీ అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు, నాయకులు,కార్యకర్తలు, పాల్గొన్నారు.

## ముగిసిన మరిపెడ మున్సిపాలిటీ ఎన్నికల నామినేషన్

**డోర్నకల్/మరిపెడ జనవరి 30(నినాదం)**
మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపాలిటీలో నామినేషన్ల కేంద్రాలను పరిశీలించిన తొర్రూర్ ఆర్డీవో గణేష్ తాసిల్దార్ కే కృష్ణవేణి పరిశీలించారు. మరిపెడ మున్సిపాలిటీలో శుక్రవారం మూడవ రోజున ముగిసే వరకు 99 నామినేషన్లు దాఖలు కాగా 15 వార్డులకు మొత్తం 133 నామినేషన్లు దాఖలు చేసినట్లు మరిపెడ మున్సిపల్ కమిషనర్ విజయనంద్ తెలిపారు. మున్సిపాలిటీలో15 వార్డులకు శుక్రవారం వివిధ పార్టీల నుండి నామినేషన్ దాఖలు చేశారు బిజెపి నాలుగో వార్డ్ పాలువాయి భాస్కర్, ఐదవ వార్డు జక్కుల నాగరాజు, ఏడవ వార్డు భూక్య కాంతమ్మ,పదవ వార్డు బిఆర్ఎస్ నుంచి బాదావత్ బేబీ శ్రీ రవి నాయక్, సిపిఎం ఐదో వార్డు నుండి అల్వాల మహేష్ఎ,నిమిదవ వార్డు నుంచి స్వతంత్ర అభ్యర్థిగా బానోత్ ఝాన్సీవెంకన్న,8వ వార్డు ఇండిపెండెంట్ అభ్యర్థిగా గుగులోతు ప్రియాంక రవి నాయక్,6 వార్డు కాంగ్రెస్ అభ్యర్థిగా కాలం సునీత రవీందర్ రెడ్డి,13వ వార్డు నుండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఎమ్మా రెడ్డి నాగేంద్ర,ఏడవ వార్డు నుండి కాంగ్రెస్ అభ్యర్థి మూడు సునీత శ్రీ కుమార్,6 వార్డు నుండి కాంగ్రెస్ అభ్యర్థిగా గంధసిరి పద్మ అంబరీష,12వ వార్డు నుండి టిఆర్ఎస్ అభ్యర్థిగా భయ్యా బిక్షం,ఆరవ వార్డు కాంగ్రెస్ నుండి మెరుగు రాము,12వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి షేక్ అజిల్,9వ వార్డు నుంచి టిఆర్ఎస్ అభ్యర్థిగా గుగులోత్ గోరి రవీందర్,10 నుంచి ఇండిపెండెంట్ అభ్యర్థిగా ఇస్లావత్ మౌనిక వినోద్ కుమార్వా,ర్డు కాంగ్రెస్ అభ్యర్థిగా నుంచి షేక్ తాగిద్దీన్బిఆర్ఎస్ అభ్యర్థి ఏడో వార్డు నుంచి గుగులోత్ శోభ రాణి,ఐదో వార్డు నుంచి టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా కుడితి కరుణ



మహేందర్ రెడ్డి,బిఆర్ఎస్ ఏడవ వార్డు సోనియా రెడ్డి సోనియా రెడ్డిఆరో వార్డు నుండి కాంగ్రెస్ అభ్యర్థిగా గుండ గాని పోలమ్మ వెంకన్నసిపిఎం పార్టీ నాలుగవ వార్డు నుంచి శైలజ ఎల్లయ్యసిపిఎం పార్టీ 8వ వార్డు నుంచి అల్వాల ఎల్లమ్మ నామినేషన్లు దాఖలు చేశారు...

## ఆచార్య దార్ల వెంకటేశ్వరరావుని మర్యాదపూర్వకంగా కలిసిన కథారచయిత పెమ్మరాజు విజయరామచంద్ర



**హైదరాబాద్, (నినాదం న్యూస్):**
హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం తెలుగు శాఖ పూర్వాధ్యక్షులు ఆచార్య దార్ల వెంకటేశ్వరరావును శుక్రవారం నాడు యూనివర్సిటీలో కథా రచయిత పెమ్మిరాజు విజయరామచంద్ర మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనను సన్మానించి, తాను రచించిన కథా సంపుటాలను ఆచార్య దార్ల వెంకటేశ్వరరావుకు అందజేశారు. అనంతరం ఈయన కథల సంపుటిని పరిశీలించి, ఈ కథల్లో మానవ సంబంధాలు మరీ ముఖ్యంగా గ్రామీణ జీవితంలోని వాస్తవికతకూఆధునిక నగర జీవితంలోని యాంత్రిక జీవనానికీ మధ్య కనిపించే విభేదాలు, అనుబంధాలు ఎన్నో సున్నితంగా, నైపుణ్యంతో కథనీకరించారని అన్నారు. ఈ కార్యక్రమంలో మరో కథారచయిత దొండపాటి కృష్ణ, విద్యార్థులు పాల్గొన్నారు.

## బహుళ ఔషధ చికిత్సతో కుష్ఠు నయం

**మరిపెడ వైద్యాధికారి డాక్టర్ గుగులోత్ రవి**




**డోర్నకల్/మరిపెడ జనవరి 30(నినాదం)**
బహుళ ఔషధ చికిత్స (ఎండీటీ) ద్వారా కుష్ఠువ్యాధి పూర్తిగా నయమవుతుందని వైద్యాధికారి డాక్టర్ గుగులోత్ రవి అన్నారు. శుక్రవారం ఆయన మరిపెడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జాతీయ కుష్టు అవగాహన పక్షోత్సవాల కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ రవి మాట్లాడుతూ జనవరి 30న మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా కుష్ఠి వ్యాధి నిర్మూలన దినోత్సవం సందర్భంగా ప్రతి పిహెచ్ సిలో, ప్రతి గ్రామ పంచాయతీలో వైద్య ఆరోగ్య సిబ్బంది అవగాహన నిర్వహిస్తూ ఈ కార్యక్రమంలో పాల్గొన్న అందరితో ప్రతిజ్ఞ చేయిస్తూ కుష్టు వ్యాధి పై సంపూర్ణ అవగాహన కలిగే విధంగా కార్యక్రమాన్ని నిర్వహించాలన్నారు. స్పర్శ అనేది భారతదేశంలో కుష్టు వ్యాధి పట్ల అవగాహన కల్పించడానికి, సామాజిక వివక్షను తొలగించడానికి ప్రభుత్వం చేపట్టిన ఒక ముఖ్యమైన ప్రచారమన్నారు. గ్రామ సభలు నిర్వహించడం, పాఠశాల విద్యార్థుల ద్వారా అవగాహన కల్పించడం, ఇంటింటికీ తిరిగి వ్యాధి లక్షణాలు ఉన్న వారిని గుర్తించడం వంటివి చేస్తారని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రులలో మల్టీ డ్రగ్థె రపీ ద్వారా కుష్టు వ్యాధికి ఉచితంగా చికిత్స అందిస్తారన్నారు. ఇది సకాలంలో వాడితే వ్యాధి పూర్తిగా నయమవుతుంది మరియు వైకల్యాన్ని నివారించవచ్చు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పూజిత, పబ్లిక్ హెల్త్ నర్సమ్మం గమ్మ, సూపెర్ వైజర్ ఆచార్యులు, లక్ష్మీ కుమారి, ల్యాబ్ టెక్నిషన్ అనిత, స్టాఫ్ నర్స్ పద్మ, రత్న, మమత, హెల్త్ అసిస్టెంట్ వీరయ్య, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## కుష్టు వ్యాధి రహిత సమాజమే లక్ష్యం

***జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి***



**ఖమ్మం ప్రతినిధి, జనవరి 30:(నినాదం)**
కుష్టు వ్యాధి రహిత సమాజ నిర్మా ణమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ బాధ్యతగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పిలుపు నిచ్చారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహిం చిన జాతీ య కుష్టు వ్యాధి నిర్మూలన కార్య క్రమంలో ఆయన పాల్గొన్నారు మహాత్మా గాంధీ వర్ధంతిని పురస్కరించుకుని గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మహాత్మా గాంధీ మార్గదర్శకాలను ఆచరించడమే ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అని అన్నారు. వివక్ష, అవమానాలు ఎదురైనా అహింసా మార్గంలో స్వాతంత్ర్యా న్ని సాధించిన గాంధీ ఆదర్శాలు నేటికీ మార్గ దర్శకమని తెలిపారు. కుష్టు రోగుల పట్ల గాంధీ చూపిన మానవత్వమే మనకు ప్రేరణగా నిలవాలన్నారు.కుష్టు వ్యాధి ఎవరి తప్పు కాద ని, బాధితులపై ఎలాంటి వివక్ష చూపరాదని స్పష్టం చేశారు. ఇది మందులతో పూర్తిగా నయమయ్యే వ్యాధి అని, 12 నెలలు ఉచితంగా మందులు వాడితే పూర్తిస్థాయిలో కోలుకోవ చ్చన్నారు. చర్మంపై మచ్చలు, నొప్పిలేని గాయాలు కనిపిస్తే వెంటనే సమీప ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించాలని సూచించారు.జిల్లాలో గుర్తించిన 74 మంది కుష్టు వ్యాధిగ్రస్థులకు ఉచిత చికిత్స అందిస్తున్నామని తెలిపా రు. అనుమానితులందరికీ పరీక్షలు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. స్పర్శ కుష్టు వ్యాధి అవగాహన కార్యక్రమం జనవరి 30 నుంచి ఫిబ్రవరి 13 వరకు నిర్వహించనున్నట్లు వెల్లడించా రు.కుష్టు వ్యాధి వ్యాప్తిని అడ్డుకో వడం, వ్యాధిగ్రస్తులపై ఉన్న కళంకాన్ని తొలగించి వారికి గౌర వప్రదమైన జీవనం కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. గ్రామ స్థాయిలో సర్పంచ్ అధ్యక్షతన గ్రామసభలు నిర్వహించి విస్తృత అవగాహన కల్పించాలని సూచిం చారు.ఈ సందర్భంగా అధికారులు, సిబ్బందితో కుష్టు వ్యాధి నిర్మూ లనపై వాగ్దానం చేయించారు.కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. రామారావు, డీసీహె చ్ఎస్ డా. రాజశేఖర్, అదనపు డీఎంహెచ్‌వో డా. చందు నాయక్, ఉప జిల్లా వైద్య అధికారి డా. వేణు మనోహర్ తదితరులు పాల్గొన్నా రు



నినాదం
శనివారం 31 జనవరి 2026
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం

# నాప్రాణం పోయిన దళితుల గుడికి దారి వదలను

**చంపడానికి సిద్ధం, జైలుకు పోవడానికి రేడి**
**కుల వివక్ష చూపుతున్న మాజీ సర్పంచ్ కృష్ణ గౌడ్**
**నాగర్ గూడలో కులాల మధ్య చిచ్చు లేపుతున్న మాజీ సర్పంచ్**
**గురువారం ఎమ్మార్వో సిఐ,లకు కంప్లైంట్ ఇచ్చిన నాగర్ గూడ దళితులు**
**చేవెళ్ల ఏసీపీ కి పిర్యాదు చేసిన దళితులు**







**చేవెళ్ల శుక్రవారం 30 (నినాదం):** గ్రామ ప్రథమ పౌరుడు ప్రజల చేత ప్రజలు కొరకు ఎన్నుకోబడ్డ నాయకుడు. గ్రామంలోని ఉన్న అన్ని వర్గాలకు,కులమతాలకతీతంగా సమన్యాయం చేయవలసిన బాధ్యత గ్రామ సర్పంచ్ పైన ఉంటుంది.. కానీ నాగర్ గూడ మాజీ సర్పంచ్ కృష్ణ గౌడ్ దీనికి విరుద్ధంగా వ్యవహరిస్తున్నాడు.. గతంలో మీ తాత ముత్తాతలు ఎలా ప్రతి కారో మీరు అలానే బతకాలి! మీరెంత చదువుకున్నా మీరు ఇంత ఎదిగిన మా కిందనే మా వెనకాలే ఉండాలి, లేదంటే వ్యవస్థ అంతా నాకు తెలుసు పోలీసులు తెలుసు, ఎమ్మార్వో తెలుసు రాజకీయ నాయకులు తెలుసు, మేమేం అనుకుంటే ఏదైనా చేస్తామని గ్రామంలోని బిసి సామాజిక వర్గాన్ని,రెచ్చగొడుతున్నాడు. వారికి మద్యం తాగించి కులాల మధ్య చిచ్చు పెడుతున్నాడు.. మీరు ఏదైనా చేయండి నేనేమైనా అయితే చూసుకుంటాను, అని దళితుల పైకి ముకుముడిగా దాడి చేయడానికి ఉసిగొల్పుతున్నాడు.. శుక్రవారం ఉదయం 11 గంటల సమయంలో గ్రామపంచాయతీ కాడికి రండి మాట్లాడుకుందాం అని పిలిచి, గ్రామంలోని బీసీ సామాజిక వర్గాలు రెచ్చగొట్టి గొడవలకు దారి తీస విద్వేషాలను మాట్లాడుతున్నారు. నాప్రాణం ఉన్నంత కాలం దళితులకు గుడికి వెళ్ళడానికి దారి వదలను, మీరు ఎక్కువ మాట్లాడితే చంపడానికి సిద్ధం జైలుకు వెళ్లడానికైనా సిద్ధం దేనికైనా సిద్ధమని గ్రామపంచాయతీ, కార్యాలయం సమీపంలో సర్పంచ్ గ్రామ ప్రజల సమక్షంలోనే బహిరంగంగా కులాల మధ్యలో విషం నింపుతున్నాడు.

**నాగర్ గూడ దళితులు..**
గత కొన్ని సంవత్సరాలుగా పండగల సమయంలో కులాన్ని ప్రస్తావిస్తూ దళిత బోనాలు దళిత పండుగలు మాతోటి కలసి జరుపుకోవద్దని అందరి సమక్షంలోని కులం పేరుతో దూషించారు.. అయినా ఎన్ని రోజులు ఎన్నో అవమాలను ఓర్చుకుంటూ కాలం గడుపుతున్నారు.. దళిత నాయకులు అందరూ కలిసి భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఉండాలంటే తాము వెళ్లే గుడికి దారికావాలని, గ్రామంలోని ఓ పెద్దమనిషి , సంప్రదించగా,, మీరు అడుగుతున్నది నడవడానికి దారి కదా తీసుకోండి అని తెలిపగా.... గురువారం ఉదయం దళిత యువకులు కలిసి దారి కోసం చదును చేశారు.. ఈ క్రమంలో మాజీ సర్పంచ్ కృష్ణ గౌడ్ గ్రామంలోని గౌడ్లను కురుమలను వడ్డెరలను రెచ్చగొట్టి దళితులపైకి దాడికి పంపిస్తున్నాడు.. ఈ ఘటనపై గురువారం షాబాద్ స్థానిక ఎమ్మార్వో, సీఐ, ఏసీపీ సమస్యను పరిష్కరించాలని, విజ్ఞప్తి చేశారు....

# స్వచ్ఛ నిజాంపేట కాదు, చెత్త నిజాంపేటగా మార్చిన అధికారులు, పాలకులు

**నిజాంపేట మెయిన్ రోడ్‌లో కుప్పలుగా పేరుకుపోయిన చెత్త**



**కుత్బుల్లాపూర్, జనవరి 30 (నినాదం) :** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ స్వచ్ఛ సర్వేక్షన్ అవార్డులను కైవసం చేసుకున్నది అన్నమాట ఎంత నిజమో నిజాంపేట ప్రధాన రహదారుల్లో కుప్పలు తెప్పలుగా పేరుకుపో తున్న చెత్తను చూస్తే ప్రతి ఒక్కరికి అర్థం అవుతుందని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నిజాంపేట మెయిన్ రోడ్ లో ఇంత అద్వానంగా ఎక్కడ చెత్త అక్కడే అన్నయ్య చిన్నంగా అద్వాన్నంగా మారిందని పట్టించుకునే అధికారులు, పాలకులు కరువయ్యారు. అపరిశుభ్ర పరిసరాల కారణంగా వాతావరణం కలుషితమైపోయి డెంగ్యూ, మలేరియా దోమల తో ప్రజలు వ్యాధుల బారినపడి సతమవుతున్నారు. ప్రజలకు కావలసిన మాలిక వసతులు కల్పిస్తున్నామని డబ్బా కొట్టుకుంటున్న నాయకులు, అధికారులు కనీసం ఇది చూసైనా కనువిప్పు కలిగించుకోవాలని కోరుతున్నారు. ప్రజలు ఇబ్బందుల్ని దూరం చేయుటకు పరిసరాల పరిశుభ్రతను పాటిస్తూ రోడ్లపై చెత్త పేరుకు పోకుండా ప్రతినిత్యం చెత్తాచెదారాన్ని తరలించాలని ప్రజల ఆరోగ్యాలను కాపాడాలని సందర్భంగా కోరుతున్నారు.

# రాజ్యాంగాన్ని బీజేపీకి నచ్చినట్లుగా మార్చుకుంటున్నారు

**కాంగ్రెస్ పార్టీ పట్టణం అధ్యక్షుడు అత్తు ఇమామ్**



**సిద్ధిపేట, జనవరి 30 (నినాదం) :** దేశానికి స్వాతంత్ర్యం తీసుకువచ్చిన జాతిపిత మహాత్మా గాంధీ ని ప్రధానమంత్రి మోదీ అవమానిస్తున్నరు అని సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ అన్నారు. మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి సిద్ధిపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అత్తు ఇమామ్ మాట్లాడుతూ గతంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో తీసుకువచ్చిన మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకాన్ని మోదీ ప్రభుత్వం నిర్వీర్యం చేసేందుకు కావాలని గాంధీ గారి పేరును తీసివేసింది అని అన్నారు. మహాత్మా గాంధీని మతోన్మా దులు హత్య చేసిన ఈరోజు అని ఆ మతోన్మాద వారసులే ఈ రోజున దేశాన్ని పాలిస్తూ మహాత్మా గాంధీ పేరుతో ఉన్న ఉపాధి హామీ పథకాన్ని రద్దు చేశారు అని అన్నారు. ఉపాధి హామీ పథకం చట్టం స్థానంలో తీసుకొచ్చిన కొత్త చట్టం వలన కూలీలకు పనులు తక్కువ అవుతాయి అని కూలీలకు ఉపాధి లేక వ్యవసాయ కూలీలు ఆర్థిక ఇబ్బందులు పడాల్సి వస్తుంది అని అన్నారు. వందరోజుల పనిని 120 రోజులుగా కొత్త చట్టంలో తీసుకొచ్చామని చెబుతున్న ప్రభుత్వం దానికి ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేయాల్సిన అవసరం ఏముంది అని అన్నారు. ఉపాధి చట్టాన్ని రద్దు చేయటం అంటే ప్రభుత్వం కూలీలకు ఉపాధి లేకుండా చేయడమే అని అన్నారు. మోడీ ప్రభుత్వం తీసుకువస్తున్న వీబీ-జీరామ్ జీ చట్టం రద్దయ్యే వరకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పోరాటం చేస్తాము అని అన్నారు. రాజ్యాంగాన్ని కూడా బీజేపీకి నచ్చినట్లుగా మార్చుకుంటున్నారు అని అన్నారు. మోడీని ఇలాగే వదిలేస్తే రూపాయి నోట్లపై కూడా గాంధీ గారి ఫోటోలు లేకుండా చేస్తారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్క సతీష్ గౌడ్ గ్యాదర్ మధు గాయాజుద్దీన్ హర్షద్ విజయ్ డానియల్ పాల్గొన్నారు

# ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి

**కాంగ్రెస్ పార్టీ మల్కాజిగిరి డివిజన్ అధ్యక్షులు జీడి సంపత్ కుమార్ గౌడ్**



**మల్కాజిగిరి, జనవరి 30(నినాదం) :** మల్కాజిగిరి డివిజన్ లోని ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు తమ వంతు కృషి చేస్తామని కాంగ్రెస్ పార్టీ మల్కాజిగిరి డివిజన్ అధ్యక్షులు జీడి సంపత్ కుమార్ గౌడ్ అన్నారు. మల్కాజిగిరి డివిజన్ పరిధిలోని నరసింహ రెడ్డి నగర్ కాలిని వాసులు, బాలసర్వతి నగర్ వాసులు ఎదురుకుంటున్న డ్రైనేజ్ లీకేజీ సమస్యను స్థానికులు కాంగ్రెస్ పార్టీ నాయకుల ద్రుష్టి తీసుకురాగా శుక్రవారం వారు సంబంధిత అధికారులతో మాట్లాడి వారిని వెంటనే పిలిపించి డ్రైనేజీ సమస్యను పరిష్కరించారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ యూత్ అధ్యక్షులు జీడి చరణ్జిత్ గౌడ్, సీనియర్ నాయకులు పార్థసారథి, నరసింహ రెడ్డి నగర్ కాలిని వాసులు రవీందర్, సంపత్, నిరుగొండ శంకర్, సాయి, లోకనాథన్, బాలసరస్వతి నగర్ కాలిని వాసులు మహేష్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు సహాయం చేయడంలోనే ఆత్మసంతృప్తి

**పరోపకారం.. ఇదం శరీరం**
**ఎన్ఎస్ ఫ్రెండ్స్ మన స్నేహం ఫౌండేషన్ సీఈవో కావేరి**



**జవహర్ నగర్, జనవరి 30 (నినాదం):** పేదలకు సహాయం చేయడంలోనే ఆత్మ సంతృప్తి, దాగి ఉన్నాయని, ప్రతి ఒక్కరి పైన ప్రేమ దయ జాలి గుణాలు కలిగి ఉండాలని ఎన్ఎస్ ఫ్రెండ్స్ మన స్నేహం గ్రూప్ ఫౌండేషన్ సీఈవో కావేరి పేర్కొన్నారు. తెలంగాణ వికలాంగుల హక్కుల సాధన సమితి రాష్ట్ర జనరల్ సెక్రటరీ మెరుగు శివకృష్ణ ఆధ్వర్యంలో శుక్రవారం దమ్మాయిగూడలో నివసిస్తున్న నిరుపేద దివ్యాంగుల కుటుంబం రాజు వాచ్మెన్ గా గత పది సంవత్సరాలుగా పనిచేస్తూ చాలీచాలని బతుకులతో జీవితాన్ని వెలదీస్తున్నారు. ఈ మధ్యనే రాజు వాళ్ళ నాన్న లక్ష్మణ్ కాలం చేయగా ఆ కుటుంబ పరిస్థితి అగమ్య గోచరంగా తయారయింది. ఈ స్థితిలోనే లక్ష్మణ్ ప్రథమ వర్ధంతి సమీపిస్తున్న తరుణంలో రాజు కుటుంబ పరిస్థితి గమనించిన మన స్నేహం ఫౌండేషన్ సీఈవో కావేరి స్పందించి బాధితులకు పెద్ద ఎత్తున నిత్యావసర సరుకులు అందించారు. ఈ సందర్భంగా సీఈఓ కావేరి మాట్లాడుతూ పేదలను ఆదుకోవడంలోనే ఆత్మ సంతృప్తి లభిస్తుందని పేదలకు సేవ చేయడం మా పూర్వజన్మ సుకృతం అన్నారు. ఈ కార్యక్రమంలో పాత్రికేయులు చింతల విజయ్, స్వామి, రఘు, అనిల్ నాని మంగ సయ్యద్ ఖాన్ విజయభాస్కర్, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# డివిజన్‌లో నూతన అభివృద్ధి పనులను ప్రారంభించిన కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి



**మల్కాజిగిరి, జనవరి 30(నినాదం) :** వినాయక్ నగర్ డివిజన్ పరిధిలోని కాకతీయ నగర్ మెయిన్ రోడ్ గౌరీశంకర్ అపార్ట్మెంట్ నుండి లిటిల్ పర్ల్స్ హై స్కూల్ వరకు 48 లక్షల వ్యయం తో శుక్రవారం స్థానిక కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి నూతన రోడ్డు పనులను కొబరి కాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఈ రోడ్డు తో నేరెడ్ మెట్ నుండి వాయు పురి వెళ్లే ప్రజలకు ఎంతో ఉపశమనం కలుగుతుందని, నాణ్యతతో త్వరగా పనులను పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులకు, కాంట్రాక్టర్ కు సూచించారు. ఈ కార్యక్రమం లో బీజేపీ నాయకులు ఓం ప్రకాష్, మల్లేష్ యాదవ్, విజయలక్ష్మి, జయమ్మ, బార్స్ నాయకులు, స్థానిక కాలనీ వాసులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తా

**నెమలి అనిల్ కుమార్**



**కాప్రా, జనవరి30 (నినాదం) :** నాచారం సర్కిల్ మల్లాపూర్ డివిజన్ పరిధిలోని పఠాన్ బస్తీ, జనప్రియ టౌన్షిప్, భవానీ నగర్, అన్నపూర్ణ కాలనీ ప్రాంతాల్లో గ్రేటర్ హైదరాబాద్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నెమలి అనిల్ కుమార్, ఏఈ సూరజ్ తో కలిసి పర్యటించారు. రోడ్ల సమస్యలు, బాక్స్ డ్రెయిన్ పనులపై సమగ్రంగా చర్చించారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటిని త్వరితగతిన పరిష్కరించేందుకు సంబంధిత అధికారులకు అవసరమైన సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా నెమలి అనిల్ కుమార్ మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారమే తమ ప్రధాన లక్ష్యమని, మల్లాపూర్ డివిజన్ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అన్నపూర్ణ కాలనీ అధ్యక్షులు కాటర్ల శేఖర్ బాబు, భవానీ నగర్ అడ్వైజర్ బాబు భాయ్, జనప్రియ టౌన్షిప్ మాజీ అధ్యక్షులు గణేష్, మల్లాపూర్ జనరల్ సెక్రటరీ తాండ్ర శ్రీకాంత్ రెడ్డి, వర్క్ ఇన్స్పెక్టర్ బిక్షపతి, సీనియర్ నాయకులు మక్తల బాలరాజ్ గౌడ్, వుందం శ్రీనివాస్, కొయలకొండ రాజేష్, మోయిన్ భాయ్, లక్ష్మీపతి, సురేష్ గౌడ్, మహేష్, అశోక్, ఇష్రత్ బానో, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

**మల్కాజ్‌గిరి పోలీసుల ఆధ్వర్యంలో**

# రోడ్డు భద్రత అవగాహన సదస్సు



**మల్కాజిగిరి, జనవరి 30(నినాదం) :** రోడ్డు మార్గంలో అజాగ్రత్తగా నడపడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని ట్రాఫిక్ సేఫ్టీ పై శుక్రవారం ఎస్ ఐ శంకర్ ఆధ్వర్యంలో మల్కాజిగిరి చౌరస్తా లో స్థానికులు అందరితో కలిసి అవగాహనా సదస్సు ను నిర్వహించారు. ప్రజలందరికీ రోడ్డు సేఫ్టీ ముఖ్య అంశాలపై రోడ్డు సేఫ్టీ పాటించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరికి ఉంటుందని, క్షుణ్ణంగా ట్రాఫిక్ రూల్స్ పాటించాలని అలా పాటించని యెడల ఆ చిన్న ఒక్క తప్పిదం వల్ల ఒక కుటుంబం పై మొత్తం భారం పడుతుందని, అలాంటి పని ఎల్లప్పుడూ చేయొద్దని ఎప్పుడైనా రోడ్డు పై వెళ్లే ప్రతి ఒక్కరు రోడ్డు సేఫ్టీ ట్రాఫిక్ రూల్స్ అండ్ రెగ్యులేషన్స్ అన్ని పాటించాలని పాటించకపోతే దాన్ని వల్ల వచ్చే పరిణామాలు చాలా తీవ్రంగా ఉంటాయని స్థానిక ప్రజలకు వివరించారు.

# మహాత్మ గాంధీకి ఘన నివాళులు..

**మల్కాజిగిరి, జనవరి 30(నినాదం) :**
మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమం తరావు ఆదేశాల మేరకు జాతిపీత మహాత్మ గాంధీ వర్ధంతి సందర్భంగా మల్కాజిగిరి కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో మల్కాజిగిరి గాంధీ పార్క్ లోని గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కార్పొరేటర్, కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షులు, మహిళలు, సీనియర్ నాయకులు, యూత్ నాయకులు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొనారు.

# ఘనంగా మహాత్మా గాంధీ వర్ధంతి వేడుకలు



**అల్వాల్, జనవరి 30( నినాదం) :** మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా మల్కాజ్గిరి గాంధీ పార్కులో కార్పొరేటర్ వై ప్రేమ్ కుమార్ మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గుండా నిరంజన్, జి ఎన్ వి సతీష్ కుమార్, డివిజన్ అధ్యక్షులు జీడి సంపత్ గౌడ్ వైనాల ప్రవీణ్ సత్యమూర్తి సంతోష్ రాందాస్ ముదిరాజ్ బాబు సత్యనారాయణ సయ్యద్ మబ్బు, ఫరీద్, సత్యనారాయణ గౌడ్, యూత్ అధ్యక్షుడు జీడి చరణ్ జిత్ గౌడ్,బ్రహ్మయ్య,సిరిగిరి రాజు, ఇస్తారి, కొండా గౌడ్ సురేష్ సింగ్ కన్నె మల్ల, నాగరాజు,సంపత్ గౌడ్,నాగేష్ గౌడ్,ఆశా, రోజా రమణి,సోమయ్య, సందీప్ గౌడ్, కన్నా, కిషోర్, నరసింహారెడ్డి,రాజు,చారి, తదితరులు పాల్గొన్నారు

# మాత్మ గాంధీ విగ్రహానికి ఘన నివాళులర్పించిన పిట్టల నాగరాజు



**మల్కాజిగిరి, జనవరి 30(నినాదం) :** జాతిపిత,మహాత్మా గాంధీ వర్ధంతి పురస్కరించుకొని శుక్రవారం మహాత్మా గాంధీ విగ్రహానికి వినాయక్ నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సినియర్ నాయకులు పిట్టల నాగరాజు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు గారి ఆదేశాల మేరకు, మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు సూచన మేరకు రేపు 11 ఫిబ్రవరి 2026న స్థానిక సంస్థల ఎన్నికల సందర్బంగా 21వ వార్డ్ కాంగ్రెస్ ఇంచార్జి గా పిట్టల నాగరాజు కు బాధ్యత లను చెపట్టారు. శుక్రవారం కాంగ్రెస్ పార్టీ 21 వ వార్డు అభ్యర్థి పెండాలా వెంకటేష్ అలియాస్ నిఖిల్ అమ్మ పెండాలా నిర్మలను సపోర్ట్ చేస్తూ, కాంగ్రెస్ గెలుపే లక్ష్యం గా ప్రచారం ను నిర్వహించారు.

# శాంతియుత పోరాటానికి ప్రతీక గాంధీ

**రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల అసోసియేషన్ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు రాగుల రాజిరెడ్డి**

**సిద్దిపేట, జనవరి 30 (నినాదం):** శాంతియుత పోరాటం ద్వారా దేశానికి స్వాతంత్ర్యం సాధించిన మహనీయులు మహాత్మాగాంధీ అని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల అసోసియేషన్ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు రాగుల రాజిరెడ్డి అన్నారు. గాంధీగారి వర్ధంతి సందర్భంగా గాంధీ చౌక్‌లోని గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఈ హెచ్ ఎస్ , పీఆర్సీ లపై కార్యవర్గ సమావేశంలో జిల్లా కార్యాలయంలో శుక్రవారం జిల్లా అధ్యక్షులు రాగుల రాజిరెడ్డి అధ్యక్షతన జిల్లా ప్రథమ కార్యవర్గ సమావేశం నిర్వహించి పలు తీర్మానాలు చేశారు. ఈ సమావేశంలో ప్రధాన కార్యదర్శి, ఆర్థిక కార్యదర్శి నివేదికలను ఆమోదించి, ఈ హెచ్ ఎస్ అమలు, పీఆర్సీ తక్షణ ప్రకటన, వెల్‌నెస్ సెంటర్లలో మందుల లభ్యత, వివిధ సేవలకు సంబంధించిన ఆసుపత్రుల వివరాలు అందుబాటులో ఉంచాలని తీర్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి జైన సత్యం, జిల్లా కార్యవర్గ సభ్యులు కృపాసాగర్, మల్లారెడ్డి, దేవేందర్ రెడ్డి, రాజగోపాల్, దావూద్ అలీ, రాఘవరెడ్డి, గోపాల్, మల్లయ్య మండలాల బాధ్యులు, సభ్యులు పాల్గొన్నారు.

# 12 వార్డులు 72 నామినేషన్లు

**అన్ని వార్డుల్లో నామినేషన్ వేసిన కాంగ్రెస్ బిఆర్ ఎస్ అభ్యర్థులు**

**కొడంగల్,జనవరి 30(నినాదం) :** కొడంగల్ మున్సిపల్ ఎన్నికల్లో నామినేషన్ల ప్రక్రియ సజావుగా సాగింది.కొడంగల్ మున్సిపల్ లో 12 వార్డులు ఉండగా మూడురోజుల్లో మొత్తం 72 నామినేషన్లు దాఖలు అయినట్లు మున్సిపల్ అధికారులు తెలిపారు.ముఖ్యమంత్రి సొంతనియోజక వర్గం కావడంతో పోటీ హోరాహోరీగా సాగుతుందని, కాంగ్రెస్, బిఆర్ ఎస్ పార్టీల మధ్య నువ్వా నేనా అన్నట్లు పోరు సాగనున్నట్లు ఇరు పార్టీల కు చెందిన నాయకులు, కార్యకర్తలు అంచనాలు వేస్తున్నారు.మున్సిపల్ ఛైర్మన్ పదవి దక్కించుకోవడమే లక్ష్యంగా ఇరుపార్టీల నాయకులు ఎత్తుగడలు వేస్తున్నట్లు కనబడుతుంది.ఎవరి ఎత్తుగడలు ఫలిస్తాయో, ప్రజలు ఎవరికి పట్టం కడతారో ఫలితాలు వెలువడే నాటికి వేచిచూడాల్సిందే.

## జరిగిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను గుర్తు చేస్తూ ఎమ్మెల్యే మర్రి విస్తృతంగా ఎన్నికల ప్రచారం





**మల్కాజిగిరి, జనవరి 30(నినాదం) :** అలియాబాద్ మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం మున్సిపల్ ఎన్నికల ఇంచార్జి మర్రి రాజశేఖర్ రెడ్డి అలియాబాద్ మున్సిపల్ పరిధిలో విస్తృతంగా పర్యటిస్తూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా లాల్‌గడి మలక్‌పేట్, వార్డు నెంబర్లు తలారి కృష్ణ 6, చీదు వనజ శ్రీనివాస్ రెడ్డి 16, అలియాబాద్ - వార్డు నెంబర్లు దాసరి నరసింహ 7, బండి రామ్ రెడ్డి 8, బోయిని రోజా రాజు 20, తుర్కపల్లి -- వార్డు నెంబర్లుదాసరి రవి 3, జేడీపల్లి కవిత జనార్దన్ రెడ్డి 4, యూసఫ్ బాబా 13 ప్రాంతాలలో ఇంటింటి ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు రాష్ట్రానికి అందించిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను గుర్తు చేస్తూ, ప్రస్తుత మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ తరపున పోటీ చేస్తున్న కౌన్సిలర్ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో అల్వాల్ కార్పొరేటర్ చింతల శాంతి శ్రీనివాస్ రెడ్డి, అలియాబాద్ మున్సిపల్‌లో పోటీ చేస్తున్న కౌన్సిలర్ అభ్యర్థులు, మల్కాజిగిరి నియోజకవర్గ బీఆర్ఎస్ ఇంచార్జి నాయకులు బద్దం పరుశురాం రెడ్డి, రావుల అంజయ్య, జె.ఏ.సి. వెంకన్న, మురుగేష్, రాము యాదవ్, లక్ష్మణ్ యాదవ్, అరుణ్ రావు, వంగ వెంకట్ రెడ్డి, మారెడ్డి రాజశేఖర్ రెడ్డి, మారుతి ప్రసాద్, ఉస్మాన్, శివ గౌడ్, సుమన్ గౌడ్, సాయి గౌడ్, నవీన్ రాజ్, రాజేష్, శంకర్ రావు, శ్రీనివాస్, శ్రీధర్ గౌడ్, మోసిన్, లతా, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

### మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి
## నివాళులర్పించిన సొంటి రెడ్డి పున్నారెడ్డి




**కుత్బుల్లాపూర్, జనవరి 30 (నినాదం) :** మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా షాపూర్ నగర్ లో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు ఆర్ లక్ష్మి ఏర్పాటు చేసినటువంటి వర్ధంతి కార్యక్రమంలో మాజీ టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ నాయకులు సొంటిరెడ్డి పున్నారెడ్డి పాల్గొని మహాత్ముడి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాంధీజీ కలగన్న గ్రామ స్వరాజ్యం కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సాధ్యమని ఈ సందర్భంగా సొంటి రెడ్డి పున్నారెడ్డి పేర్కొన్నారు. గాంధీజీ ఆశయాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తూచా తప్పకుండా పాటిస్తూ రాష్ట్ర అభివృద్ధికి హితోదికంగా కృషి చేస్తున్నారని వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాలు, డివిజన్ మహిళా అధ్యక్షులు, పాల్గొన్నారు.



## మహాత్మ గాంధీ వర్ధంతి

**సిద్దిపేట దుబ్బాక (నినాదం) :** తొగుట మండల కేంద్రంలోని మహాత్మ గాంధీ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అక్కం స్వామి మాట్లాడుతూ స్వాతంత్రం కోసం ఆయన చేసిన సేవలను కొనియాడారు.. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ చెరుకు విజయ్ రెడ్డి (అమర్), గౌరవ సర్పంచ్లు పాగాల శోభా కొండల్ రెడ్డి,లాచోళ్ళ రవీందర్,గొడుగు జయమ్మ నర్సింలు,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కొంగరీ నర్సింలు,ఉపసర్పంచ్లు ఫోరం అధ్యక్షులు అమర్, ఉపాధ్యక్షులు తోయేటి శ్రీనివాస్, స్వామి,ఆత్మ కమిటీ డైరెక్టర్లు భూపాల్ రెడ్డి,బాలుమల్లు,ప్రవీణ్,మాజీ వైస్ ఎంపీపీ మహిపాల్ రెడ్డి,మాజీ సర్పంచ్లు లీలాదేవి వెంకటేశం, సిలివేరి రాంరెడ్డి, కుంభం బాల్ రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షులు భారత్ తేజ,వార్డ్ సభ్యులు స్వామి,సీనియర్ నాయకులు భూపాల్ రెడ్డి,పంది రాజు,బండారు రమేష్ గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

## లోక కల్యానార్థం శ్రీరామరక్ష స్తోత్ర పారాయణం

**అభయాంజనేయ ఆలయంలో శ్రీరామరక్ష పుస్తకాల పంపిణి**

**శ్రీరామచంద్రమూర్తి లోకానికి ఆదర్శం**

**భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు**



**సిద్దిపేట జనవరి 30 (నినాదం):** భద్రాచలం దేవస్థాన వారి శ్రీరామరక్ష స్తోత్ర పారాయణ పుస్తకాలకు శుక్రవారం నాడు సిద్దిపేట లోని పారుపల్లివీధి అభయాంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు జరిపి శ్రీరామరక్ష స్తోత్ర పుస్తకాన్ని ఆవిష్కరించి భక్తులకు పంపిణి చేశారు భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత, శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు రామకోటి రామరాజు ఈ సందర్భంగా మాట్లాడుతూ లోక కల్యానార్థం శ్రీరామరక్ష స్తోత్ర పారాయణం జరుగుతుందని ఈ పరాయణ మహా యజ్ఞంలో ప్రతి ఒక్కరు పాల్గొనాలని కోరారు. లోకానికి ఆదర్శ పురుషుడైన శ్రీరామచంద్రమూర్తి దివ్య నామాన్ని ప్రతి ఒక్కరు స్మరించి, లిఖించి తరించాలన్నారు. రామకోటి లికించి తరించాలన్నారు. ఈ కార్యక్రమంలో రామకోటి భక్త బృందం ప్రతినిధులు లక్ష్మణ్, భైరి మురళి, బోనాల శ్రీనివాస్, మామిడాల సురేష్, కర్రోల్ల చిరంజీవి, పెందోటి శ్రీనివాస్, ఆలయం అర్చకులు తాటికొండ జ్యోతిర్లింగం శర్మ, సంతోష్ కుమార్ శర్మ, మహిళలు పాల్గొన్నారు.

### ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే దిగజారుడు
## భాష మాట్లాడితే నాలుక చేరేస్తాం

**బెదిరింపులకు, అక్రమ వసూళ్లకు పాల్పడిన ఘనత జీవన్ రెడ్డిదే**

**మున్సిపల్ ఎన్నికల్లో రెండు అంకెల సంఖ్య దాటితే రాజకీయ సన్యాసం**

**పిసిసి అధికార ప్రతినిధి ఏ.బి.శ్రీనివాస్**



**ఆర్మూర్, జనవరి 30(నినాదం):** రాజకీయాల్లో విలువలు, హుందా తనంగా ఉండి మాట్లాడాలని, ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి మతిభ్రమించి దిగజారుడు భాష మాట్లాడుతున్నారని, బోధన్ ఎమ్మెల్యే, ప్రభుత్వ సలహాదారులు సుదర్శన్ రెడ్డి పట్ల అగౌరవ భాష తో మాట్లాడితే నాలుక చీరేస్తామని, ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి కాలిగోటికి మాజీ ఎమ్మెల్యే సరిపోడాని అధికార పిసిసి ప్రతినిధి ఏ. బి. (చిన్న ) శ్రీనివాస్ అన్నారు. ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, జీవన్ రెడ్డి పేర్కొన్నట్లు తాను ఎవరిని బెదిరించలేదని, బెదిరించినట్లు నిరూపిస్తే రాజకీయాల నుండి తప్పుకుంటానని ఏ. బి. శ్రీనివాస్ తెలిపారు. బెదిరించే సంస్కృతి జీవన్ రెడ్డి ది అని, గత వారి పాలనలో ప్రజలను ఎలా వేదించారో, బెదిరించారు, ఆయన తమ్ముడు ఇన్చార్జి ఉండి అక్రమ వసూలు చేసిన ఘనత జీవన్ రెడ్డి కి దక్కిందన్నారు. ప్రస్తుతం ఆర్మూర్ మున్సిపల్ ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో టిఆర్ఎస్ పార్టీకి రెండు అంకెల సంఖ్య దాటితే తాను రాజకీయ సన్యాసం చేస్తానని, జీవన్ రెడ్డి ఏం చేస్తారో సమాధానం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. రౌడీ షీటర్లకు కొమ్ముకాస్తూ, ఫ్లెక్సీలు పెట్టి ఎమ్మెల్యే పదవికి మచ్చగా మారడమే కాకుండా దిగజార్చాలని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీకి, ప్రభుత్వానికి పెరుగుతున్న ఆదరణ చూసి, మున్సిపల్ లో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని తెలుసుకొని, తట్టుకోలేక జీవన్ రెడ్డి పిచ్చి పిచ్చి కూతలు కూస్తున్నారని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర ప్రజలు సీఎం రేవంత్ రెడ్డి పాలనలో సంతోషంగా ఉన్నారని పేర్కొన్నారు. ఇకనైనా పిచ్చిపిచ్చి కూతలు మానుకోవాలని ఇతబోధ చేశారు. ఆర్మూర్ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా కృషిచేసి మున్సిపల్ పై కాంగ్రెస్ జెండా ఎగరవేయాలని అధికార పిసిసి ప్రతినిధి ఏ. బి. శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు ముఖ్య కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## పాత్రికేయ రంగంలో చిరస్మరణీయుడు మల్లెపూల నరేంద్ర




**నిజామాబాద్ ప్రతినిధి, జనవరి 30 (నినాదం) :** పాత్రికేయ రంగంలో మల్లెపూల నరేంద్ర చిరస్మరణీయుడని నరేంద్ర మెమోరియల్ స్పోర్ట్స్ కమిటీ చైర్మన్ డి. సాయిలు అన్నారు. శుక్రవారం నిజామాబాద్ నగరంలోని ప్రెస్ క్లబ్ లో స్వర్గీయ జర్నలిస్ట్ మల్లెపూల నరేంద్ర 35వ వర్ధంతి స్మారక క్రీడల ముగింపు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నరేంద్ర నిజామాబాద్ గ్రామీణ విలేకరిగా వీధిలో చేరి అనేక గ్రామీణ సమస్యలను వెలికి తీసారని అన్నారు. సాంకేతిక పరంగా నాడు ఎలాంటి సౌకర్యాలు లేకపోవడంతో వార్తలు రావాలి అన్న పట్టుదలతో హైదరాబాద్ కు బైక్ పై వెళ్లి వార్తలు ఇచ్చి వచ్చేవారని అన్నారు. కమిట్మెంట్తో పట్టుదలతో వార్తలు రాసి ఎన్నో గ్రామీణ సమస్యలు పరిష్కరించేలా కృషి చేశారని అన్నారు. అలాగే గ్రామీణ ప్రాంతాల లో విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభను వెతికి తీసేందుకు ఖో ఖో పోటీలు నిర్వహించేలా ఎక్కువ ప్రోత్సహించారని అన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో విధి నిర్వహణలో ఆకస్మిక మృతి చెందడం ఎంతో బాధాకరమన్నారు నరేంద్ర ప్రతిభను తెలుసుకున్న నాటి యూనియన్ పెద్దలు స్మారక పోటీలు పెట్టడం జరుగుతుందన్నారు. ఇలా ఇప్పటివరకు 35 సంవత్సరాల పాటు స్మారక పోటీలు నిర్వహించేదం జరిగిందన్నారు. 36వ వర్ధంతి పెద్ద ఎత్తున నిర్వహిస్తామని తెలిపారు. నేటి సమాజంలో జర్నలిజం వృత్తి కత్తి మీద సాములాగా తయారైందని, ప్రభుత్వాలకు ప్రజలకు వారధిగా నిలుస్తున్న జర్నలిస్టుల పైన దాడులు పెరిగాయని ఆందోళన వ్యక్తం చేశారు. స్వర్గీయ జర్నలిస్ట్ మల్లెపూలు నరేంద్ర 1990 దశకంలో ఒకవైపు నక్సలైట్లు, మరోవైపు పోలీసులు ఒకరిపై ఒకరు దాడులు చేసుకుంటున్న సమయంలో అధికారులు వెళ్ళలేని గ్రామాలకు సైతం తానే ఒంటరిగా వెళ్లి వారి సమస్యలను వెలికి తీసేవాడన్నారు. అలాంటి సందర్భంలో వార్త సేకరణకై వెళ్లి నక్సలైట్ల పోలీసుల ఎదురుకాల్పుల్లో మరణించడం చాలా బాధాకరమన్నారు. నరేంద్ర ను ఆదర్శంగా తీసుకొని ఎంతోమంది యువకులు పాత్రికేయ రంగానికి వచ్చారని గుర్తు చేశారు. ఒక వ్యక్తి మరణిస్తే సంవత్సరమో రెండు మూడు సంవత్సరాలలో సంస్మరణ నిర్వహిస్తారని కానీ మల్లెపూల నరేంద్ర మరణించి 35 సంవత్సరాలు గడుస్తున్నా జిల్లా జర్నలిస్టులు అతనిని స్మరించుకోవడం అభినందనీయమన్నారు. ఒలింపిక్ అసోసియేషన్ కమిటీ చైర్మన్ బొబ్బిలి నరసయ్య మాట్లాడుతూ ప్రస్తుతం కుటుంబంలో ఎవరైనా మరణిస్తే కన్నా తల్లిదండ్రులే కొద్దిరోజుల తర్వాత మర్చిపోతారని, అలాంటిది జర్నలిస్ట్ మల్లెపూల నరేంద్ర మరణించి 35 సంవత్సరాలు గడుస్తున్న ప్ప టికీ ఇంకా ఆయనను గుర్తు పెట్టుకొని ఇలాంటి క్రీడలు నిర్వహించడం నిజామాబాద్ జర్నలిస్టులకు సాధ్యం అయింది అని అన్నారు. ఇలాంటి స్మారక పోటీలు మున్ముందు కూడా నిర్వహించాలని తెలిపారు దీనికి అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి సుభాష్ మాట్లాడుతూ విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన నరేంద్ర అన్న జిల్లా గుర్తుంచుకునేలా ప్రెస్ క్లబ్ లో ఆయన చిత్రపటాన్ని ఏర్పాటు చేసేందుకు కమిటీ దృష్టికి తీసుకు వెళ్తామన్నారు. ఈ సందర్భంగా జర్నలిస్టులకు నిర్వహించిన క్రీడలలో గెలు పొందిన విజేతలకు బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో నరేంద్ర మెమోరి యల్ స్పోర్ట్స్ కమిటీ కన్వీనర్ మల్లెపూల నర్సయ్య, ప్రెస్ క్లబ్ కోశాధికారి రాజకుమార్, ఆర్గనైజింగ్ కార్యదర్శి బొచ్చ రాజు, ఐజెయు జనరల్ సెక్రెటరీ అరవింద్ బాలాజీ, ఫెడరేషన్ జర్నలిస్టుల సంఘం జిల్లా కార్యదర్శి రామచందర్ రెడ్డి, సీనియర్ జర్నలిస్టులు పాకాల నర్సింలు, జర్నలిస్టు ఫోటో జర్నలిస్టులు, నగర జర్నలిస్టులో పాల్గొన్నారు.

## భక్తి వైభవంగా శ్రీ సీతారామచంద్ర స్వామి వారి తిరు కల్యాణ మహోత్సవం



**ఖమ్మం ప్రతినిధి, జనవరి 29:(నినాదం) :** నగరంలోని బ్యాంక్ కాలనీ--వి.డి.ఓ.స్. కాలనీలో వెలసిన ప్రసిద్ధ శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవాలయంలో సప్తమి వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి తిరు కల్యాణ మహోత్సవాన్ని కన్నులపండువగా, అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ మహోత్సవం సందర్భంగా ఆలయం భక్తులతో కిటకిటలాడుతూ ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది.
ఉదయం నుంచే ప్రారంభమైన పూజా కార్యక్రమాలు ఉదయం తొలిప్రహరంనుంచే ఆలయంలో ప్రత్యేక పూజలు ప్రారంభమయ్యా యి. ముందుగా విశ్వక్సేన ఆరాధ న, పుణ్యాహవాచనం శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం ఉత్సవమూర్తులకు పంచామృతా లతో తిరుమంజనం చేశారు. పాలు, పెరుగు, నెయ్యి, తేనె, చక్కెరతో స్వామివారికి అభిషేకం నిర్వహించగా, ఆలయమంతా దివ్యసుగంధాలతో పరవశించింది. తదుపరి శ్రీ రామనామ తారక మంత్ర హవనం, శ్రీ మన్యు సూక్త హనుమత్ హవనాలను నిర్వహిం చారు. వేద మంత్రోచ్చారణలు, హోమాగ్ని జ్వాలలతో ఆలయ ప్రాంగణం భక్తి పారవశ్యంతో నిండిపోయింది. భక్తులు శ్రీరామ నామస్మరణతో కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

**సాయంత్రం ఘనంగా తిరు కల్యాణ మహోత్సవం..**

సాయంత్రం 7 గంటలకు వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య శ్రీ సీతారామచంద్ర స్వామి వారి తిరు కల్యాణ మహోత్సవాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. భక్తుల జయజయధ్వానాలు, మంగళ వాయిద్యాల నడుమ స్వామి, అమ్మవార్ల కల్యాణం వైభవంగా సాగింది. స్వామివారి కల్యాణాన్ని దర్శించుకునేందుకు వివిధ ప్రాంతా ల నుంచి భక్తులు తరలివచ్చారు.

**భారీ అన్నప్రసాద వితరణ..**

తిరు కల్యాణ మహోత్సవం అనంతరం నిర్వహించిన అన్నప్రసాద వితరణ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. సుమారు 2 వేల మందికి పైగా భక్తులు స్వామివారి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా దేవాల య కమిటీ సభ్యులు స్వచ్ఛంద సేవకుల సహకారంతో అన్ని ఏర్పాట్లు సమర్థవంతంగా నిర్వహించారు.

## ఓటు హక్కు వినియోగం ప్రతి పౌరుడి బాధ్యత: డిప్యూటీ తహసిల్దార్




**అశ్వాపురం జనవరి 30 (నినాదం) :** అశ్వాపురం మండలం,మిట్టగూడెం గ్రామంలోని తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ డిగ్రీ కళాశాలలో ఓటర్ దినోత్సవ వారోత్సవాల సందర్భంగా నూతన ఓటర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ ఎం. రాజేశ్వరరావు పాల్గొని మాట్లాడారు.ఓటు హక్కును ఎలాంటి ప్రలోభాలకు లోనుకాకుండా వినియోగించుకోవడం ప్రతి ఓటరికి బాధ్యత అని తెలిపారు. ప్రజాస్వామ్య పరిరక్షణలో యువత పాత్ర కీలకమని పేర్కొన్నారు. ఆన్‌లైన్ ద్వారా ఫారం--6 ఉపయోగించి ఓటు నమోదు చేసుకోవచ్చని, సంవత్సరానికి మూడు సార్లు మార్పులకు అవకాశం ఉందని వివరించారు.అనంతరం అవగాహన ర్యాలీ నిర్వహించి ఓటు లోగోను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ రవి, యువజన సంఘ నాయకులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కుష్టు వ్యాధి రహిత సమాజమే లక్ష్యం

**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**



**ఖమ్మం ప్రతినిధి, జనవరి 30:(నినాదం) :** కుష్టు వ్యాధి రహిత సమాజ నిర్మా ణమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ బాధ్యతగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పిలుపు నిచ్చారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహిం చిన జాతీయ కుష్టు వ్యాధి నిర్మూలన కార్య క్రమంలో ఆయన పాల్గొన్నారు మహాత్మా గాంధీ వర్ధంతిని పురస్కరించుకుని గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మహాత్మా గాంధీ మార్గదర్శకాలను ఆచరించడమే ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అని అన్నారు. వివక్ష, అవమానాలు ఎదురైనా అహింసా మార్గంలో స్వాతంత్ర్యాన్ని సాధించిన గాంధీ ఆదర్శాలు నేటికీ మార్గ దర్శకమని తెలిపారు. కుష్టు రోగుల పట్ల గాంధీ చూపిన మానవత్వమే మనకు ప్రేరణగా నిలవాలన్నారు.కుష్టు వ్యాధి ఎవరి తప్పు కాద ని, బాధితులపై ఎలాంటి వివక్ష చూపరాదని స్పష్టం చేశారు. ఇది మందులతో పూర్తిగా నయమయ్యే వ్యాధి అని, 12 నెలలు ఉచితంగా మందులు వాడితే పూర్తిస్థాయిలో కోలుకోవ చ్చన్నారు. చర్మంపై మచ్చలు, నొప్పిలేని గాయాలు కనిపిస్తే వెంటనే సమీప ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించాలని సూచిం చారు.జిల్లాలో గుర్తించిన 74 మంది కుష్టు వ్యాధిగ్రస్థులకు ఉచిత చికిత్స అందిస్తున్నామని తెలిపా రు. అనుమానితులందరికీ పరీక్షలు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. స్పర్శ కుష్టు వ్యాధి అవగాహన కార్యక్రమం జనవరి 30 నుంచి ఫిబ్రవరి 13 వరకు నిర్వహించనున్నట్లు వెల్లడించా రు.కుష్టు వ్యాధి వ్యాప్తిని అడ్డుకో వడం, వ్యాధిగ్రస్తులపై ఉన్న కళంకాన్ని తొలగించి వారికి గౌర వప్రదమైన జీవనం కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. గ్రామ స్థాయిలో సర్పంచ్ అధ్యక్షతన గ్రామసభలు నిర్వహించి విస్తృత అవగాహన కల్పించాలని సూచిం చారు.ఈ సందర్భంగా అధికారులు, సిబ్బందితో కుష్టు వ్యాధి నిర్మూ లనపై వాగ్దానం చేయించారు.కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. రామారావు, డీసీహెచ్ఎస్ డా. రాజశేఖర్, అదనపు డీఎంహెచ్‌వో డా. చందు నాయక్, ఉప జిల్లా వైద్య అధికారి డా. వేణు మనోహర్ తదితరులు పాల్గొన్నా రు

నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం
శనివారం 31 జనవరి 2026

## కాంగ్రెస్‌కు పరీక్ష!
# బీఆర్ఎస్‌కు పునరుజ్జీవనం?

తెలంగాణలో ప్రస్తుత మున్సిపల్ ఎన్నికల నేపథ్యం రాష్ట్ర రాజకీయాలను మరో కీలక మలుపు వద్ద నిలబెడుతోంది. సాధారణంగా స్థానిక సంస్థల ఎన్నికలుగా భావించే మున్సిపల్ ఎన్నికలు ఈసారి అధికార కాంగ్రెస్ పార్టీకి, ప్రధాన ప్రతిపక్షమైన బీఆర్ఎస్‌కు, అలాగే బీజేపీకి రాజకీయంగా అత్యంత ప్రతిష్టాత్మకంగా మారాయి. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో అధికార మార్పు అనంతరం తొలిసారిగా పట్టణ స్థాయిలో ప్రజాభిప్రాయాన్ని కొలిచే అవకాశం రావడంతో ఈ ఎన్నికలు కేవలం మున్సిపాలిటీ పాలనకే పరిమితం కాకుండా, రాష్ట్ర స్థాయి రాజకీయ బలాబలాలను నిర్ణయించే పరీక్షగా మారాయి. అందువల్లే తెలంగాణలో మున్సిపల్ ఎన్నికలు ఇప్పుడు 'మినీ అసెంబ్లీ ఎన్నికలు'గా రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి.

తెలంగాణలో మున్సిపల్ పాలనకు ప్రత్యేక చరిత్ర ఉంది. 2014లో రాష్ట్ర ఆవిర్భావం తర్వాత పట్టణీకరణ వేగంగా పెరిగింది. హైదరాబాద్‌తో పాటు వరంగల్, నిజామాబాద్, కరీంనగర్, ఖమ్మం, మహబూబ్‌నగర్, నల్గొండ, రామగుండం వంటి పట్టణ కేంద్రాలు ఆర్థికంగా, జనాభా పరంగా విస్తరించాయి. 2011 జనగణన ప్రకారం తెలంగాణలో పట్టణ జనాభా సుమారు 38 శాతంగా ఉండగా, తాజా అంచనాల ప్రకారం ఇది 42 శాతానికి చేరువవుతోంది. అంటే రాష్ట్ర రాజకీయాల్లో పట్టణ ఓటర్ల పాత్ర రోజు రోజుకీ పెరుగుతోంది. ఈ పట్టణ ఓటర్లే మున్సిపల్ ఎన్నికల ద్వారా తమ అసంతృప్తి లేదా మద్దతును నేరుగా వ్యక్తం చేసే స్థితిలో ఉన్నారు.

గత దశాబ్దంలో తెలంగాణలో జరిగిన మున్సిపల్ ఎన్నికలను పరిశీలిస్తే, అవి రాష్ట్ర రాజకీయాలకు సూచికలుగా ఎలా మారాయో స్పష్టంగా తెలుస్తుంది. 201920లో అప్పటి అధికార పార్టీ బీఆర్ఎస్ (అప్పట్లో టీఆర్ఎస్) మున్సిపల్ ఎన్నికల్లో ఘన విజయం సాధించింది. 141 మున్సిపాలిటీల్లో 88కి పైగా చోట్ల బీఆర్ఎస్ ఆధిపత్యం కొనసాగింది. ఆ ఫలితాలు తరువాత జరిగిన గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లోనూ రాజకీయ వేడిని పెంచాయి. జీహెచ్ఎంసీ ఎన్నికలు బీజేపీ ఎదుగుదలకు వేదికగా మారగా, బీఆర్ఎస్ తన పట్టును నిలుపుకుంది. ఈ పరిణామాలన్నీ మున్సిపల్ ఎన్నికలు రాష్ట్ర రాజకీయ దిశను ఎలా ప్రభావితం చేస్తాయో అప్పుడే నిరూపించాయి.

ఇప్పుడు పరిస్థితి పూర్తిగా భిన్నంగా ఉంది. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం, పదేళ్ల బీఆర్ఎస్ పాలనకు ముగింపు పలకడం తెలంగాణ రాజకీయాల్లో కీలక మార్పు. ఈ నేపథ్యంలో జరగనున్న మున్సిపల్ ఎన్నికలు కాంగ్రెస్ ప్రభుత్వానికి తొలి పెద్ద పట్టణ పరీక్షగా మారుతున్నాయి. అధికారంలోకి వచ్చిన రెండేళ్ల తర్వాత ప్రజల ముందుకు వెళ్లే ఈ ఎన్నికల్లో ప్రభుత్వ పనితీరు, ఇచ్చిన హామీల అమలు, పాలన శైలి నేరుగా ప్రజా తీర్పుకు లోనవుతుంది. అందుకే కాంగ్రెస్‌కు ఈ ఎన్నికలు ప్రతిష్టాత్మకంగా మారాయి.

కాంగ్రెస్ పార్టీ దృష్టిలో మున్సిపల్ ఎన్నికలు రెండు విధాలుగా కీలకం. ఒకవైపు అసెంబ్లీ ఎన్నికల్లో పొందిన ప్రజాభిమానాన్ని పట్టణ స్థాయిలోనూ నిలబెట్టు కోవాల్సిన అవసరం ఉంది. మరోవైపు బీఆర్ఎస్ హయాంలో బలంగా ఉన్న పట్టణ స్థానిక సంస్థలపై తన పట్టు సాధించాల్సిన రాజకీయ అవసరం ఉంది. ప్రస్తుతం తెలంగాణలో సుమారు 142 మున్సిపాలిటీలు, 12 కార్పొరేషన్లు ఉన్నాయి. వీటిలో అధిక భాగం ఇప్పటికీ బీఆర్ఎస్ ప్రభావంలోనే ఉన్నాయనే అభిప్రాయం రాజకీయ వర్గాల్లో ఉంది. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం పట్టణ అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు, స్థానిక సమస్యల పరిష్కారంలో తన సామర్థ్యాన్ని చూపించాల్సి ఉంటుంది.

ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారంటీలు పట్టణ ప్రజల్లో ఎంత మేరకు విశ్వాసం పొందాయన్నది కూడా ఈ ఎన్నికల్లో తేలనుంది. ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతు భరోసా వంటి పథకాలు గ్రామీణ ప్రాంతాల్లో ఎక్కువ ప్రభావం చూపినప్పటికీ, పట్టణ ప్రాంతాల్లో నిరుద్యోగం, జీవన వ్యయం, ఇంధన ధరలు, అద్దె భారం వంటి సమస్యలు ప్రధానంగా ఉన్నాయి. మున్సిపల్ ఎన్నికల్లో ఈ అంశాలపై ప్రజల స్పందన కాంగ్రెస్‌కు కీలకంగా మారనుంది.

ఇక ప్రధాన ప్రతిపక్షమైన బీఆర్ఎస్‌కు ఈ మున్సిపల్ ఎన్నికలు రాజకీయ పునరుజ్జీవనానికి అవకాశంగా మారాయి. అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తర్వాత పార్టీ ఎదుర్కొంటున్న అంతర్గత అసంతృప్తులు, నాయకుల వలసలు, కార్యకర్తల్లో నైరాశ్యం వంటి పరిస్థితుల్లో పట్టణ స్థానిక సంస్థల ఎన్నికలు బీఆర్ఎస్‌కు పరీక్షగా నిలుస్తున్నాయి. గతంలో పట్టణ ప్రాంతాల్లో బలమైన పట్టు ఉన్న పార్టీగా పేరున్న బీఆర్ఎస్, ఈ ఎన్నికల్లో మంచి ఫలితాలు సాధిస్తే తన రాజకీయ స్థితిని తిరిగి బలపరుచుకునే అవకాశం ఉంది. ముఖ్యంగా హైదరాబాద్ పరిసర ప్రాంతాలు, ఉత్తర తెలంగాణ పట్టణాల్లో బీఆర్ఎస్‌కు ఇప్పటికీ గణనీయమైన ఓటు బ్యాంకు ఉందన్న అంచనాలు ఉన్నాయి.

బీఆర్ఎస్ వ్యూహం ప్రధానంగా కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శల చుట్టూ తిరగనుంది. అధికారంలోకి వచ్చి తక్కువ కాలంలోనే ఇచ్చిన హామీలు అమలు కాలేదని, అభివృద్ధి పనులు నిలిచి పోయాయని, ఆర్థిక పరిస్థితి దెబ్బతిందని ఆరోపణలు చేస్తూ పట్టణ ఓటర్లను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తోంది. మున్సిపాలిటీలకు నిధుల కొరత, పారిశుద్ధ్య సమస్యలు, తాగునీటి ఇబ్బందులు వంటి అంశాలను ప్రధానంగా ప్రచారంలోకి తీసుకొచ్చే అవకాశం ఉంది. బీఆర్ఎస్‌కు ఈ ఎన్నికలు తన రాజకీయ ప్రాధాన్యత ఇంకా తగ్గలేదని నిరూపించుకునే వేదికగా మారాయి.

మూడవ ప్రధాన పార్టీగా బీజేపీ కూడా తెలంగాణ మున్సిపల్ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకుంటోంది. గత జీహెచ్ఎంసీ ఎన్నికల్లో గణనీయమైన విజయాలు సాధించిన బీజేపీ, పట్టణ ఓటర్లలో తన పట్టు పెంచుకోవాలనే లక్ష్యంతో ఉంది. ముఖ్యంగా మధ్యతరగతి, యువత, వ్యాపార వర్గాల్లో తన ప్రభావాన్ని విస్తరించేందుకు మున్సిపల్ ఎన్నికలను ఉపయోగించుకోవాలని భావిస్తోంది. కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య పోటీని ఆసరాగా చేసుకుని కొన్ని పట్టణాల్లో కీలక పాత్ర పోషించాలన్నది బీజేపీ వ్యూహంగా కనిపిస్తోంది.

తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో ప్రధానంగా చర్చకు వచ్చే అంశాలు పట్టణ జీవనానికి నేరుగా సంబంధించినవే. తాగునీటి సరఫరా, డ్రైనేజీ వ్యవస్థ, చెత్త నిర్వహణ, రహదారుల పరిస్థితి, ట్రాఫిక్ సమస్యలు, అక్రమ నిర్మాణాలు, పట్టణ ప్రణాళిక లోపాలు వంటి సమస్యలు ఓటర్లను ప్రభావితం చేస్తాయి. గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో కొన్ని పట్టణాల్లో మౌలిక వసతులు మెరుగు పడ్డాయన్న అభిప్రాయం ఉన్నప్పటికీ, అనేక చోట్ల అసమాన అభివృద్ధి జరిగిందన్న విమర్శలు కూడా ఉన్నాయి. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ఈ సమస్యలను ఎంత వేగంగా పరిష్కరిస్తుందన్నది ప్రజల తీర్పులో కీలకంగా మారనుంది.

గణాంకాల పరంగా చూస్తే తెలంగాణ మున్సిపల్ ఎన్నికల ప్రాధాన్యత మరింత స్పష్టమవుతుంది. రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో కలిపి సుమారు 3,500కు పైగా వార్డులు ఉన్నాయి. ఒక్కో వార్డులో సగటున 3,000 నుంచి 5,000 వరకు ఓటర్లు ఉంటారు. అంటే దాదాపు కోటి మంది పట్టణ ఓటర్లు నేరుగా ఈ ఎన్నికల్లో పాల్గొంటారు. ఈ స్థాయి ఓటర్ల అభిప్రాయం రాష్ట్ర రాజకీయాలకు స్పష్టమైన సంకేతాన్ని ఇస్తుంది. అంతేకాదు, ఈ ఎన్నికల ద్వారా వేలాది మంది ప్రజాప్రతినిధులు ఎంపిక అవుతారు. వీరిలో భవిష్యత్తులో ఎమ్మెల్యేలు, ఎంపీలు, మంత్రులుగా ఎదిగే నాయకులు ఉండే అవకాశం ఉంది. అందువల్ల అన్ని పార్టీలు ఈ ఎన్నికలను నాయకత్వ తయారీ వేదికగా కూడా చూస్తున్నాయి.

మున్సిపల్ ఎన్నికల్లో అభ్యర్థుల ఎంపిక పార్టీలకు పెద్ద సవాల్‌గా మారింది. తెలంగాణలో పట్టణ రాజకీయాల్లో వ్యక్తిగత పరిచయాలు, సామాజిక సమీకరణాలు, స్థానిక సమస్యలపై అవగాహన కీలకంగా ఉంటాయి. పార్టీ ఇమేజ్ ఎంత బలంగా ఉన్నా, స్థానిక అభ్యర్థిపై అసంతృప్తి ఉంటే ఫలితాలు ప్రతికూలంగా మారే అవకాశం ఉంది. గత ఎన్నికల్లో అనేక చోట్ల పార్టీ కంటే అభ్యర్థి వ్యక్తిగత ప్రభావమే గెలుపును నిర్ణయించిన సందర్భాలు ఉన్నాయి. అందువల్ల ఈసారి కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ అభ్యర్థుల ఎంపికలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుంటున్నాయి.

మున్సిపల్ ఎన్నికల్లో ఓటింగ్ శాతం కూడా కీలక సూచికగా మారనుంది. సాధారణంగా తెలంగాణలో మున్సిపల్ ఎన్నికల్లో ఓటింగ్ శాతం 55 నుంచి 60 శాతం మధ్యే ఉంటుంది. అయితే ఇటీవల పట్టణ ప్రజల్లో రాజకీయ చైతన్యం పెరగడం, సోషల్ మీడియా ప్రభావం ఎక్కువ కావడంతో ఓటింగ్ శాతం పెరిగే అవకాశాలు ఉన్నాయి. అధిక ఓటింగ్ ప్రభుత్వంపై అసంతృప్తిని సూచిస్తుందా లేక ప్రజల చైతన్యాన్ని ప్రతిబింబిస్తుందా అన్నది ఫలితాల అనంతరం విశ్లేషణకు అంశంగా మారనుంది.

మీడియా, సోషల్ మీడియా కూడా ఈ ఎన్నికల్లో కీలక పాత్ర పోషిస్తున్నాయి. ఒక మున్సిపాలిటీలో జరిగిన చిన్న సంఘటన కూడా రాష్ట్రవ్యాప్తంగా చర్చకు రావడం, పార్టీల మధ్య ఆరోపణలుప్రత్యారోపణలు పెరగడం రాజకీయ వేడిని పెంచుతోంది. పట్టణ ఓటర్లు వార్తలు, విశ్లేషణలను తక్షణమే అందుకుంటూ తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేసే స్థితిలో ఉన్నారు. ఇది మున్సిపల్ ఎన్నికలను మరింత సున్నితంగా, ప్రతిష్టాత్మకంగా మారుస్తోంది.

మొత్తంగా తెలంగాణలో ప్రస్తుత మున్సిపల్ ఎన్నికలు కేవలం స్థానిక సంస్థల పాలనకే పరిమితం కావడం లేదు. ఇవి కాంగ్రెస్ ప్రభుత్వానికి తొలి పెద్ద పట్టణ పరీక్షగా, బీఆర్ఎస్‌కు రాజకీయ పునరుజ్జీవన అవకాశంగా, బీజేపీకి విస్తరణ వేదికగా మారాయి.

# ముగిసిన నామినేషన్ల పర్వం

**- చివరి రోజు 71 నామినేషన్లు**

**- కాంగ్రెస్ 27 బిజెపి 16 బిఆర్ఎస్ 25 టిఆర్పి 1 సిపిఐ 1 స్వతంతులు 1**

**- నామినేషన్ కేంద్రాల పరిశీలనలో జిల్లా కలెక్టర్, డీసీపీ**



చేవెళ్ల, జనవరి 29 (నినాదం):- నామినేషన్ల ఆఖరి రోజు శుక్రవారం చేవెళ్లలో అభ్యర్థులు భారీగా నామినేషన్లు ఫోట పోటీగా వేశారు..చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలో మొత్తం 71 నామినేషన్లు దాఖలయ్యాయని తెలిపారు. ఇందులో కాంగ్రెస్ పార్టీ నుంచి 27, బీఆర్ఎస్ నుంచి 25, బీజేపీ నుంచి 16, పీఆర్పీ నుంచి 1, సీపీఐ నుంచి 1, ఇండిపెండెంట్ నుంచి 1 నామినేషన్లు వచ్చాయని చేవెళ్ల మున్సిపల్ కమిషనర్ వెంకటేశం తెలిపారు. మొదటి రోజు 10, రెండో రోజు 52, మూడో రోజు 71 నామినేషన్లు వచ్చినట్లు తెలిపారు. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో చేవెళ్ల, మొయినాబాద్ మున్సిపాలిటీల నామినేషన్ కేంద్రాలను జిల్లా కలెక్టర్ సీ. నారాయణరెడ్డి, డీసీపీ యోగేష్ గౌతమ్, నోడల్ అధికారి బీ. రంగారావు పరిశీలించారు. చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలోని ఫరా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాలలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్‌ను కలెక్టర్ సందర్శించి భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. అంతకుముందు నామినేషన్ కేంద్రంలో అభ్యర్థుల నామినేషన్ స్వీకరణ, పరిశీలన విధానాలను పరిశీలించారు. లికలెక్టర్ మీడియాతో మాట్లాడుతూ.లి. జిల్లాలోని ఆరు మున్సిపాలిటీలలో నామినేషన్ ప్రక్రియ సజావుగా ముగిసిందన్నారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు అన్ని మున్సిపాలిటీలలో ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు పూర్తయ్యాయని తెలిపారు. స్క్రూటినీ ప్రక్రియను సజావుగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకున్నట్లు వెల్లడించారు. ఈ నెల 11 న జరగనున్న మున్సిపల్ ఎన్నికలకు అవసరమైన సిబ్బందిని పూర్తిగా సమకూర్చుకున్నామని, ఫిబ్రవరి 3 న కౌంటింగ్ సిబ్బందికి అవగాహన కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు. జిల్లాలోని ఆరు మున్సిపాలిటీల పరిధిలో మొత్తం 126 వార్డులకు 274 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. వీటిలో 62 సున్నితమైన పోలింగ్ స్టేషన్లను గుర్తించినట్లు తెలిపారు. అయితే అవి సమస్యాత్మక గ్రామాలు కావని స్పష్టం చేశారు. డబ్బు, మద్యం పంపిణీపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రతి అభ్యర్థి ఎన్నికల ఖర్చు రూ. లక్షకు మించకూడదని, నిబంధనలు ఉల్లంఘిస్తే ఎన్నికల కోడ్ ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎన్నికల నిబంధనలకు లోబడి ప్రచారం నిర్వహించాలని రాజకీయ పార్టీలకు, అభ్యర్థులకు సూచించారు. ప్రజలందరూ సహకరించి ప్రశాంత వాతావరణంలో ఎన్నికలను విజయవంతం చేయాలని కోరారు డీసీపీ యోగేష్ గౌతమ్ మాట్లాడుతూ..చేవెళ్ల, శంకర్‌పల్లి, మొయినాబాద్ మున్సిపాలిటీల పరిధిలో ఎన్నికల కోడ్ ఉల్లంఘనకు సంబంధించి ఇప్పటివరకు మూడు కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. ఎన్నికలు పూర్తయ్యే వరకు 144 సెక్షన్ అమల్లో ఉంటుందని ప్రజలు గుర్తించాలని కోరారు. ఎన్నికల నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు..

## కాంగ్రెస్‌లోకి కొనసాగుతున్న చేరికల పర్వం

**వనపర్తి ప్రతినిధి, జనవరి 30 (నినాదం)** పెబ్బేరు బీఆర్ఎస్ పార్టీ నుంచి పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీలో చేరికలు ప్రారంభమయ్యాయి. మున్సిపల్ ఎన్నికల సందర్భంగా పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీలోకి చేరికలపర్వం కొనసాగుతోంది. శుక్రవారం పెబ్బేరు పట్టణానికి చెందిన 4వ వార్డు, 6వ వార్డు, 9వ వార్డులలోని బీఆర్ఎస్ మాజీ అధ్యక్షులు తాటికొండ ఆంజనేయులు, మరో 53 మంది బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యువకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వనపర్తి నందిహిల్స్‌లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయంలో వారికి ఎమ్మెల్యే మేఘారెడ్డి కాంగ్రెస్ పార్టీ కండువాలను కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెబ్బేరు మున్సిపాలిటీలోని 12 వార్డులకు 12 వార్డులు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులే విజయం సాధించేల ప్రతి ఒక్కరు పనిచేయాలని ఎమ్మెల్యే వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షుడు, పెబ్బేరు మార్కెట్ యార్డ్ ఉపాధ్యక్షుడు విజయ వర్ధన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పెబ్బేరు పట్టణ మాజీ



అధ్యక్షులు వెంకట్రాములు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, జిల్లా యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు రంజిత్ కుమార్, సదానంద రెడ్డి (చిట్టిబాబు) శివ, రణధీర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జిపి కార్మికులకు బకాయి బిల్లు చెల్లించాలి

**చంద్రమౌళి ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు**

మునుగోడు, జనవరి 30 (నినాదం): మునుగోడు నియోజకవర్గంనాంపల్లి మండలం. దామెర గ్రామంలో,శుక్రవారం సిఐటియు గ్రామ సమన్వయ కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు నాంపల్లి చంద్రమౌళి గ్రామపంచాయతీ కార్మికుల మూడు నెలల బకాయి బిల్లులు వెంటనే చెల్లించాలని కొత్త పాలకవర్గం స్పందించి తక్షణమే మూడు నెలల పెండింగ్ జీతాలను ఇవ్వాలని అయన అన్నారు. ఏళ్ల తరబడి చాకిరీచేసిన సరిగ్గా నెలకు వచ్చే వేతనం కూడా రాక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్న జిపి కార్మికుల బతుకులు ఎప్పుడూ అలానే ఉంటున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కొత్త సర్పంచ్లు గ్రామపంచాయతీలో ప్రభుత్వాలకు కార్మికుల సమస్యను తెలియజేసి వచ్చే విధంగా చర్య తీసుకోవాలని వారన్నారు. లేని పక్షంలో వారం రోజుల తర్వాత ధర్నాకు దిగుతామని వారు అన్నారు. దామెర, నవ్వుల



గూడెం గ్రామాలలో సిఐటియు గ్రామ సమన్వయ కమిటీలు వేయడం జరిగింది. దామర గ్రామ కన్వీనర్ గా బోయిన లక్ష్మణ్, కో కన్వీనర్ గా పూదరి రమేష్ ను ప్రకటించారు. ఈ కార్యక్రమంలో, సిఐటియు మండల కన్వీనర్ ఏదుళ్ళ సునీత, గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల ఉపాధ్యక్షులు. వెంకటయ్య, శంకర్, అలివేలు, శంకరమ్మ, సబిత, హుస్సేన్ బి, జ్యోతి, రాములమ్మ యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# విద్యో రక్షతి రక్షితః





**-విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలి**

**-చెడు వ్యసనాలకు అలవాటు పడి భవిష్యత్తును నాశనం చేసుకోవద్దు : డి.ఎస్.పి**

**మునుగోడు, డిసెంబర్ 30 (నినాదం):** పి ఆర్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో, మునుగోడు నియోజకవర్గం,నాంపల్లి మండలం. పెద్దాపురం ప్రభుత్వ ఆదర్శ పాఠశాల 10వ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా, దేవరకొండ డి.ఎస్.పి శ్రీనివాసరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ధర్మో రక్షతి రక్షితః, వృక్షో రక్షతి రక్షితః ఇంతకు ముందు లేని కొత్త పదం విద్యో రక్షతి రక్షితః అంటూ విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు చేరాలని, చెడు వ్యసనాలకు అలవాటు పడోద్దని, భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని విద్యను సరియైన ఆయుధంగా చేసుకొని ముందుకు వెళ్లాలని విద్యార్థులకు తెలియజేశారు. పి ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ చేల్లం పాండురంగారావు విద్యార్థుల కోసం వారి భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ఇలాంటి నిర్ణయం తీసుకోవడం ఇలాంటివారు అరుదుగా ఉంటారని వారి శ్రమను వారి పట్టుదలకు ప్రతిఫలంగా విద్యార్థులు మంచి ఫలితాలతో వారికి బహుమతిగా ఇవ్వాలని సందర్భంగా ఆయన ఫౌండేషన్ చైర్మన్ చేల్లం పాండురంగారావు ను అభినందించారు. గతంలో చదువుకునే సమయంలో పాఠశాలలో కనీస వసతులు కూడ లేవని ఐన కష్టపడి ఈ స్థాయికి చేరాము , క్రమశిక్షణతో చదివిన చదువు ప్రతి విద్యార్థిని ఉన్నత స్థానానికి చేరుస్తుందని తెలిపారు. ఇప్పుడు కష్టపడి చదివి తేనే మంచి ఫలితాలు వస్తాయని లక్ష్యం పెట్టుకుంటేనే భవిష్యత్తులో సంతోషంగా గౌరవంగా ఉంటామని ఆయన విద్యార్థులకు సూచించారు పిఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ చేల్లం పాండురంగారావు మాట్లాడుతూ, విద్యార్థులు బాగా చదివి మండల మరియు జిల్లా స్థాయిలో ప్రథమ స్థానంలో ఉత్తీర్ణత సాధించి తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులను కోరారు. అనంతరం డిఎస్పి శ్రీనివాసరావు సర్కిల్ ఇన్స్పెక్టర్ దూది రాజు పిఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ చేల్లం పాండురంగారావు పాఠశాల ప్రిన్సిపల్ భాగ్యలక్ష్మి చేతుల మీదుగా విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందించడం జరిగింది. దీనిలో భాగంగా విద్యార్థులకు సంబంధించిన ఎక్ససైజ్ మెటీరియల్ ను డీఎస్పీ సీఐ ప్రారంభించడం జరిగింది కార్యక్రమంలో, పాఠశాల ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, వైస్ ప్రిన్సిపల్ వెంకటేశ్వర్లు, ఆంజనేయులు, రఘునందన్, సుమలత, బాల లింగమ్మ, కోటేష్ మరియు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## 19వ వార్డు బీఆర్ఎస్ అభ్యర్థిగా మురళి సాగర్ నామినేషన్



**వనపర్తి ప్రతినిధి, జనవరి 30 (నినాదం) :** వనపర్తి పట్టణంలోని గాంధీ నగర్ 19వ వార్డుకు బీఆర్ఎస్ అభ్యర్థిగా మురళి సాగర్ శుక్రవారం నామినేషన్ దాఖలు చేశారు. వార్డులో అనునిత్యం ప్రజల మధ్య ఉంటూ ప్రజలకు సేవలు అందిస్తూ వస్తున్నానని మురళి సాగర్ చెప్పారు. 19వ వార్డు నుండి బీఆర్ఎస్ పార్టీతరఫున కౌన్సిలర్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని, వార్డు ప్రజలు ఆదరించి ఎన్నికల్లో గెలిపించాలని కోరారు. తనకు అవకాశం కల్పించి గెలిపిస్తే వార్డును అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు.

## మానవత్వంతో ఒక మనిషి జీవితాన్ని కాపాడిన పోలీస్ కానిస్టేబుల్

**-సమయస్ఫూర్తితో విధులు నిర్వహించిన కానిస్టేబుల్ నవీన్‌ను సత్కరించిన జిల్లా ఎస్పీ**



**నిర్మల్ ప్రతినిధి, జనవరి 30. (నినాదం):** ఈ రోజు ఉదయం సుమారు 7:50 గంటల సమయంలో, భార్యాభర్తలు బైక్‌పై పోలీస్ పంపు వద్ద పెట్రోల్ కోసం వచ్చారు. పెట్రోల్ పోయించుకున్న అనంతరం ఆ వ్యక్తికి అకస్మాత్తుగా గుండె నొప్పి రావడంతో బైక్‌పై నుండి కింద పడిపోయారు. అదే సమయంలో అక్కడ విధులు నిర్వహిస్తున్న పోలీస్ కానిస్టేబుల్ నవీన్ అప్రమత్తమై, ఎటువంటి ఆలస్యం చేయకుండా తక్షణమే జ్రూ= (కార్డియో పల్మనరీ రిససిటేషన్) నిర్వహించి ప్రథమ చికిత్స అందించారు. కానిస్టేబుల్ నవీన్ చూపిన సమయస్ఫూర్తి, ధైర్యం, మానవత్వం వలన ఆ వ్యక్తి ప్రాణాలు నిలబడ్డాయి. సంఘటనను అభినందిస్తూ, విధుల్లో అప్రమత్తంగా, మానవత్వంతో వ్యవహరించిన కానిస్టేబుల్ నవీన్‌ను లిజిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపీఎస్ ప్రత్యేకంగా సత్కరించారు.లి ఇటువంటి సేవలు ఇతర పోలీస్ సిబ్బందికి ఆదర్శంగా నిలుస్తాయని జిల్లా ఎస్పీ ఈ సందర్భంగా పేర్కొన్నారు

నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం
శనివారం 31 జనవరి 2026

## నామినేషన్ కేంద్రాన్ని పరిశీలించిన జనరల్ అబ్జర్వర్

**-ఎన్నికల నియమావళి కచ్చితంగా అమలు చేయాలి : ఖర్బాడే కాళీచరణ్ సుదామా రావులి**



**ధర్మపురి ప్రతినిధి జనవరి 30 (నినాదం):**
రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో జగిత్యాల జిల్లాకు నియమితులైన ఎన్నికల జనరల్ అబ్జర్వర్ ఖర్బాడే కాళీచరణ్ సుదామా రావు శుక్రవారం ధర్మపురి మున్సిపాలిటీలో కొనసాగుతున్న నామినేషన్ ప్రక్రియను పరిశీలించారు. నామినేషన్ కేంద్రాల్లో అభ్యర్థులకు కల్పిస్తున్న సౌకర్యాలు, అధికారులు చేపట్టిన ఏర్పాట్లను ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా జనరల్ అబ్జర్వర్ మాట్లాడుతూ, ఎన్నికల విధుల్లో పాల్గొనే అధికారులు అందరూ ఎన్నికల నియమావళి మేరకు బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలన్నారు. నామినేషన్ కేంద్రాల్లో సమర్పించే అన్ని పత్రాలు, ధ్రువీకరణ పత్రాలను రిటర్నింగ్ అధికారులు క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు. ఎటువంటి పొరపాట్లకు అవకాశం ఇవ్వకుండా పారదర్శకంగా నామినేషన్ ప్రక్రియ నిర్వహించాలని తెలిపారు.నామినేషన్ కేంద్రాల వద్ద ఏర్పాటు చేసిన హెల్ప్‌డెస్క్‌లను అభ్యర్థులు సమర్థంగా ఉపయోగించుకునేలా సిబ్బందిని అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. పోటీ చేస్తున్న అభ్యర్థులు ఎన్నికల కమిషన్ నిర్దేశించిన వ్యయ పరిమితి లోపే ఖర్చులు చేయాలని, ఇందుకోసం ప్రత్యేక బ్యాంక్ ఖాతా తెరవాలని సూచించారు.ఫ్లయింగ్ స్క్వాడ్, ఎఫ్ఎస్టీ, ఎస్ఎస్టీ బృందాలు అప్రమత్తంగా విధులు నిర్వహించాలని, ఎన్నికల నియమావళి ఉల్లంఘనలు జరగకుండా పర్యవేక్షణ కొనసాగించాలని తెలిపారు. అలాగే ఎన్నికల విధుల్లో నియమితులైన సిబ్బంది సమన్వయంతో పనిచేసి స్వేచ్ఛాయుత, నిష్పక్షపాత ఎన్నికలు నిర్వహించాలని ఆదేశించారు. అన్ని పోలింగ్ కేంద్రాల్లో అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలని సూచించారు.

**ప్రజలకు అందుబాటులో ఉంటా...**

ఎన్నికలకు సంబంధించిన సమస్యలు, ఫిర్యాదులపై ప్రజలు, ప్రజాప్రతినిధులు జగిత్యాల అతిథి గృహంలో సోమవారం నుంచి శుక్రవారం వరకు ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు నేరుగా సంప్రదించవచ్చని జనరల్ అబ్జర్వర్ ఖర్బాడే కాళీచరణ్ సుదామా రావు తెలిపారు . జగిత్యాల వరకు రాలేని వారు 7972697600 నంబర్‌కు ఫోన్ ద్వారా కూడా సమాచారం అందించవచ్చన్నారు. అబ్జర్వర్ వెంట జగిత్యాల ఆర్డీఓ మధుసూదన్, డీఎస్పీ రఘుచందర్, మున్సిపల్ కమిషనర్లు, తహసీల్దార్లు, సహాయ ఎన్నికల వ్యయ పరిశీలకులు, రిటర్నింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మేజిస్ట్రేట్ శివ నాయక్‌కు ఘన స్వాగతం పలికిన దోసపాటి పిచ్చేశ్వరరావు



**అశ్వాపురం, జనవరి 30 (నినాదం):**
తోగ్గుడెం గ్రామ పరిధిలోని ప్రసిద్ధ మినీ మేడారంగా పేరుగాంచిన సమ్మక్కసారక్క వనదేవతల ఆలయాన్ని భద్రాచలం కోర్టు మేజిస్ట్రేట్, మణుగూరు ఇన్‌చార్జి మేజిస్ట్రేట్ శ్రీ శివనాయక్ శుక్రవారం భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రత్యేక పూజల అనంతరం ఆలయ పూజారులు మేజిస్ట్రేట్ శివనాయక్‌ను శాలువాతో సత్కరించి, అమ్మవారి పట్టు వస్త్రాలను అందజేశారు. అలాగే ఆలయ సంప్రదాయాలు, వనదేవతల మహత్యాన్ని వివరిస్తూ ఆశీర్వాదం అందించారు.ఈ ప్రత్యేక దర్శన కార్యక్రమంలో దోసపాటి పిచ్చేశ్వరరావు చొరవతో మేజిస్ట్రేట్‌కు ప్రత్యేక దర్శనం ఏర్పాటు చేయించారు, అన్నదాన కార్యక్రమం అనంతరం ఆలయ ప్రాంగణంలో మేజిస్ట్రేట్ శివనాయక్‌ను దోసపాటి పిచ్చేశ్వరరావు శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో మేజిస్ట్రేట్‌తో పాటు సీఐ నాగబాబు, న్యాయవాది గురు కృష్ణ, కత్తి రాము, శ్యామ్, శేషు, ప్రభాకర్ మరియు ఆర్యవైశ్య సంఘ సభ్యులు పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు.

## విజయవంతమైన కంటి చికిత్స శిబిరం



**నాగర్ కర్నూల్ ప్రతినిధి డిసెంబర్ 30 (నినాదం):**
నాగర్ కర్నూల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ద్వారా శుక్రవారం పాత కలెక్టరేట్ భవనం 102 గది లో నిర్వహించిన కంటి చికిత్స శిబిరం విజయవంతమైనట్లు నాగర్ కర్నూల్ ఆప్తాలమిక్ అధికారి కొత్ర బాలాజీ తెలిపారు. ఈ శిబిరంలో జిల్లా లోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 86 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా,అందులో అర్హులైన క్యాటరాక్ట్ పొరగల 38 మందిని గుర్తించి ప్రత్యేక అంబులెన్స్‌లో లయన్ రాంరెడ్డి కంటి ఆసుపత్రికి పంపినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్య సిబ్బంది వై. శ్రీనివాసులు,సుకుమార్ రెడ్డి,నరసింహ, చెన్నకేశవులు, ప్రకాష్, సురేష్ ,ఝా చారి, సురేష్ చారి,తదితరులు పాల్గొన్నారు.

## గుడిపాటి శిరీష నవీన్ కుమార్ నామినేషన్ దాఖలు

**మిర్యాలగూడ జనవరి 30 (నినాదం) :**
మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా నామినేషన్ దాఖలుకు గడువు చివరి రోజైన శుక్రవారం గుడిపాటి శిరీష నవీన్ కుమార్ కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థినిగా వార్డ్-4, వార్డ్-39, వార్డ్ 41, నామినేషన్ లను దాఖలు చేశారు. నామినేషన్లను దాఖలు చేసే ముందు అశోక్ నగర్ ఇంటి నుంచి కాంగ్రెస్ పార్టీ నాయకులు, శ్రేణులు, అభిమానులు, రైస్ మిల్లర్లు, కిరాణం, క్లాత్ మర్చంట్స్ అసోసియేషన్ ప్రతినిధులు పెద్ద సంఖ్యలో డప్పు వాయిద్యాలతో కాంగ్రెస్ పార్టీ జెండాలు చేతబూని భారీ ర్యాలీతో నామినేషన్ కేంద్రానికి చేరుకున్నారు. ర్యాలీలో కాంగ్రెస్ పార్టీ నాయకులతోపాటు ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి సతీమణి బత్తుల మాధవి, తనయులు బత్తుల సాయి ప్రసన్న, బత్తుల ఈశ్వర గణేష్ తో పాటు రైస్ మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కర్నాటి రమేష్ జిల్లా నాయకులు డాక్టర్ బండారు కుశలయ్య, మిర్యాలగూడ మిల్లర్స్ అధ్యక్షులు గౌరు శ్రీనివాస్, కోశాధికారి గందె రాము, చెక్క రాజేందర్ ప్రసాద్, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి గ్రామం స్వచ్ఛత వైపు అడుగులు వేయాలి





**-దేశం అభివృద్ధి సాధిస్తేనే ఎన్ఎస్ఎస్ లక్ష్యం నెరవేరుతుంది**
**-ఏదుల ఎంపీడీవో రఘు రాములు**

వనపర్తి ప్రతినిధి, జనవరి 30 (నినాదం) ప్రతి గ్రామం స్వచ్ఛత వైపు అడుగులు వేయాలని, దేశం అభివృద్ధి సాధించినప్పుడే ఎన్ఎస్ఎస్ లక్ష్యం నెరవేరుతుందని ఏదుల ఎంపీడీవో రఘు రాములు అన్నారు. వనపర్తి ప్రభుత్వ డిగ్రీ కళాశాల (కో-ఎడ్యుకేషన్) ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఏదుల మండల కేంద్రంలో ఏడు రోజులపాటు శీతాకాల స్పెషల్ క్యాంప్ ఎన్ఎస్ఎస్ యూనిట్స్ 2,4 ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏదుల మండల ఎంపీడీవో రఘు రాములు, గ్రామ సర్పంచ్ పరశురాముడు హాజరై ఎన్ఎస్ఎస్ శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో రఘు రాములు మాట్లాడుతూ వాలంటీర్లు ఏడు రోజులపాటు ఏదుల గ్రామంలో స్వచ్ఛభారత్ కార్యక్రమంలో పాల్గొంటారని చెప్పారు.గ్రామంలోని రోడ్లు, వీధులను శుభ్రపరచడం, డ్రగ్స్, మద్యం, ప్లాస్టిక్ నిషేధం, పాములపై అవగాహన కల్పిస్తారని అన్నారు. జాతీయ సేవా పథకం అంటేనే దేశ సేవ అని, గ్రామాభివృద్ధి, దేశాభివృద్ధి జాతిపిత మహాత్మా గాంధీ చెప్పినట్టు ప్రతి గ్రామం కూడా స్వచ్ఛత వైపు అడుగులు వేయాలన్నారు.ఏడు రోజులపాటు ఒక గ్రామంలో ఉండి సేవ చేసే అవకాశం రావడం గొప్ప అదృష్టమని అన్నారు. కాబట్టి వచ్చిన అవకాశాన్ని జీవితంలో వదులుకోకుండా పాజిటివ్ దృక్పథంతో ముందుకెళ్లన్నారు. విద్య అంటే బడి మాత్రమే కాదని, బడి బయటచదివి అనుభవం పొందేది ప్రతిదీ కూడా విద్యలో భాగమేనన్నారు. అది మీకుఎన్ఎస్ఎస్ ద్వారా అవకాశం వచ్చిందన్నారు.ఏదుల గ్రామ సర్పంచ్ పరుశరాముడు మాట్లాడుతూ సామాజిక సేవ చేసే అవకాశం ఈక్యాంపు ద్వారా వచ్చిందని, అది జీవితంలో మీకు మరిచిపోలేని అనుభూతినిఇస్తుందని చెప్పారు.ఈ అవకాశాల్ని సక్రమంగా వినియోగించుకొని ఏడు రోజులపాటుస్వచ్ఛందంగా మా గ్రామాల్లో పనిచేసి వివిధ రకాల అవగాహన కార్యక్రమాలునిర్వహించాలని చెప్పారు. ముఖ్యంగా ప్రజల్లో మూఢనమ్మకాలు, బాల్యవివాహాలు, బహిరంగ మల విసర్జన, వివిధ రకాల సీజనల్ వ్యాధులు, ఇంకుడు గుంతల ఆవశ్యకత, గ్రామ సమగ్ర సర్వే లాంటి అంశాలపై అవగాహన నిర్వహించాలన్నారు. కళాశాల ప్రిన్సిపల్ రఘునందన్ మాట్లాడుతూ దేశ శక్తి యువత చేతుల్లో ఉందని, కనుక యువత తలుచుకుంటే ఈ దేశ తలరాత మారుతుందని, అది ఎన్ఎస్ఎస్ ద్వారా సాధ్యపడుతుందని తెలియజేశారు. గ్రామంలో ఎన్ఎస్ఎస్ సేవా చాలా అవసరమని, ఏడురోజుల పాటు గ్రామంలో ఉండి గ్రామ స్వరూపాన్ని అధ్యయనం చేసి ప్రగతి పథంలో నడిపించే అద్భుత అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ రెవెన్యూ అధికారి యాదగిరి, పంచాయతీ సెక్రెటరీ రంగస్వామి, మాజీ ఉపసర్పంచ్ ఆంజనేయులు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పిటి రాజేందర్, రమేష్ యాదవ్, ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ రాఘవేంద్ర, దామ్ సింగ్, వెంకటస్వామి, ఉస్మానియా యూనివర్సిటీ పూర్వ విద్యార్థి అర్జున్, ఏదుల గ్రామ వార్డు మెంబర్లు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు

## ఎస్సీ వర్గాల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

**జాతీయ ఎస్సీ కమిషన్ కార్యదర్శి శ్రీనివాస్**



**కరీంనగర్, జనవరి 30(నినాదం):**
జిల్లాలో ఎస్సీ వర్గాల సంక్షేమంపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించి, వారి జీవన ప్రమాణాలు మరింత మెరుగుపడే లా సమగ్ర చర్యలు తీసుకోవాలని జాతీయ ఎస్సీ కమిషన్ కార్యదర్శి గూడె శ్రీనివాస్ ఆదేశించారు.జిల్లా పర్యటనలో భాగంగా శుక్రవారం కరీంనగర్‌కు వచ్చిన ఆయన ఆర్ అండ్ బి అతిథి గృహంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, అదనపు కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, లక్ష్మీ కిరణ్‌తో పాటు సంబంధిత శాఖల జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లాలో ఎస్సీ వర్గాల సంక్షేమానికి అమలవుతున్న పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల పురోగతిపై సమగ్రంగా చర్చించారు. ఎస్సీలపై జరుగుతున్న వివక్ష, అణచివేత ఘటనలపై ఫిర్యాదు వచ్చిన వెంటనే అధికారులు స్పందించాలని ఆయన సూచించారు. ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో వేగవంతమైన విచారణ చేపట్టి బాధితులకు తక్షణ సహాయం అందేలా జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా వ్యవహరించాలని ఆదేశించారు.గ్రామ స్థాయి వరకు సంక్షేమ పథకాలు అర్హులైన అందేలా చర్యలు తీసుకోవాల ని, క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ మరింత పెంచాలని సూచించారు. ఎస్సీ వర్గాల విద్యా ప్రగతి, ఆర్థిక సాధికారత, జీవన ప్రమాణాల మెరుగుదలే లక్ష్యంగా ప్రభుత్వ పథకాలను మరింత సమర్థవంతంగా అమలు చేయాలని స్పష్టం చేశారు. ఎస్సీ సంక్షేమ శాఖ ద్వారా అమలవుతున్న విద్య, ఉపాధి, గృహనిర్మాణం, ఆరోగ్యం, సామాజిక భద్రత పథకాల అమలు తీరును అధికారులను అడిగి తెలుసుకున్నారు. స్కాలర్‌షిప్‌ల పంపిణీ, హాస్టళ్ల వసతులు, స్వయం ఉపాధి యూనిట్లు, ఆర్థిక సహాయం, భూ సమస్యలపై ప్రత్యేకంగా వివరాలు సేకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి జిల్లాలో ఎస్సీఎస్టీల సంక్షేమానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అట్రాసిటీ కేసులపై తరచూ సమీక్ష సమావేశాలు నిర్వహిస్తూ విచారణ వేగవంతం అయ్యేలా చర్యలు చేపడుతున్నామని చెప్పారు. ఎస్సీఎస్టీల ఆర్థిక అభివృద్ధికి ప్రత్యేక కార్యక్రమాలు అమలు చేస్తున్నామని వివరించారు. అంతకుముందు జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్లు జాతీయ ఎస్సీ కమిషన్ కార్యదర్శి గూడె శ్రీనివాస్‌కు ఘన స్వాగతం పలికారు.ఈ సమావేశంలో జాతీయ ఎస్సీ కమిషన్ డైరెక్టర్ సునీల్ కుమార్ బాబు, ఆర్డీవో కె మహేశ్వర్, అడిషనల్ డీసీపీ వెంకటరమణ, ఎస్సీ సంక్షేమ శాఖ ఉపసంచాలకులు నాగైలేశ్వర్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ అనిల్ ప్రకాష్, ఏసీపీ వెంకటస్వామి సంబంధిత శాఖల అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వారి జీవన ప్రమాణాలు మరింత మెరుగుపడేలా చర్యలు తీసుకోండి

**-క్షేత్ర స్థాయి పర్యవేక్షణ మరింత పెంచాలి.**
**-జాతీయ ఎస్సీ కమిషన్ కార్యదర్శి గూడె శ్రీనివాస్**

**కరీంనగర్, జనవరి 30(నినాదం)**
జిల్లాలో ఎస్సీ వర్గాల సంక్షేమంపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించి, వారి జీవన ప్రమాణాలు మరింత మెరుగుపడే లా సమగ్ర చర్యలు తీసుకోవాలని జాతీయ ఎస్సీ కమిషన్ కార్యదర్శి గూడె శ్రీనివాస్ ఆదేశించారు.జిల్లా పర్యటనలో భాగంగా శుక్రవారం కరీంనగర్‌కు వచ్చిన ఆయన ఆర్ అండ్ బి అతిథి గృహంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, అదనపు కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, లక్ష్మీ కిరణ్‌తో పాటు సంబంధిత శాఖల జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లాలో ఎస్సీ వర్గాల సంక్షేమానికి అమలవుతున్న పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల పురోగతిపై సమగ్రంగా చర్చించారు. ఎస్సీలపై జరుగుతున్న వివక్ష, అణచివేత ఘటనలపై ఫిర్యాదు వచ్చిన వెంటనే అధికారులు స్పందించాలని ఆయన సూచించారు. ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో వేగవంతమైన విచారణ చేపట్టి బాధితులకు తక్షణ సహాయం అందేలా జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా వ్యవహరించాలని ఆదేశించారు.గ్రామ స్థాయి వరకు సంక్షేమ పథకాలు అర్హులైన అందేలా చర్యలు తీసుకోవాల ని, క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ మరింత పెంచాలని సూచించారు. ఎస్సీ వర్గాల విద్యా ప్రగతి, ఆర్థిక సాధికారత, జీవన ప్రమాణాల మెరుగుదలే లక్ష్యంగా ప్రభుత్వ పథకాలను మరింత సమర్థవంతంగా అమలు చేయాలని స్పష్టం చేశారు. ఎస్సీ సంక్షేమ శాఖ ద్వారా అమలవుతున్న విద్య, ఉపాధి, గృహనిర్మాణం, ఆరోగ్యం, సామాజిక భద్రత పథకాల అమలు తీరును అధికారులను అడిగి తెలుసుకున్నారు. స్కాలర్‌షిప్‌ల పంపిణీ, హాస్టళ్ల వసతులు, స్వయం ఉపాధి యూనిట్లు, ఆర్థిక సహాయం, భూ సమస్యలపై ప్రత్యేకంగా వివరాలు సేకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి జిల్లాలో ఎస్సీఎస్టీల సంక్షేమానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అట్రాసిటీ కేసులపై తరచూ సమీక్ష సమావేశాలు నిర్వహిస్తూ విచారణ వేగవంతం అయ్యేలా చర్యలు చేపడుతున్నామని చెప్పారు. ఎస్సీఎస్టీల ఆర్థిక అభివృద్ధికి ప్రత్యేక కార్యక్రమాలు అమలు చేస్తున్నామని వివరించారు. అంతకుముందు జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్లు జాతీయ ఎస్సీ కమిషన్ కార్యదర్శి గూడె శ్రీనివాస్‌కు ఘన స్వాగతం పలికారు.ఈ సమావేశంలో జాతీయ ఎస్సీ కమిషన్ డైరెక్టర్ సునీల్ కుమార్ బాబు, ఆర్డీవో కె మహేశ్వర్, అడిషనల్ డీసీపీ వెంకటరమణ, ఎస్సీ సంక్షేమ శాఖ ఉపసంచాలకులు నాగైలేశ్వర్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ అనిల్ ప్రకాష్, ఏసీపీ వెంకటస్వామి సంబంధిత శాఖల అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చైల్డ్ వెల్ఫేర్ చైర్ పర్సన్ ను సన్మానించిన ఆపరేషన్ స్మైల్ బృందం



**నిజామాబాద్ ప్రతినిధి, జనవరి 30 (నినాదం) :** చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్ పర్సన్ సంపూర్ణను నిజామాబాద్ ఆపరేషన్ స్మైల్ బృందం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. శుక్రవారం నిజామాబాద్ ఆపరేషన్ స్మైల్ బృందం నిజామాబాద్ రోడ్లపై తిరుగుతున్న ఇద్దరు బల కార్మికులను పట్టుకొని చైల్డ్ వెల్ఫేర్ కమిటీకి అప్పగించారు. దీంతో చైల్డ్ కమిటీ వారు పట్టుబడ్డ బాల కార్మికులకు కౌన్సిలింగ్ నిర్వహించి వారి తల్లిదండ్రులకు అప్పగించారు. అనంతరం సావిత్రిబాయి పూలే అవార్డుతో ఆపరేషన్ స్మైల్ బృందం వారు చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్ పర్సన్ సంపూర్ణను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై రాజేశ్వర్, పోలీస్ కానిస్టేబుల్ రాములు, బలరాం, సుజాత, కోఆర్డినేటర్ మధుసూదన్, చైల్డ్ సిబ్బంది పాల్గొన్నారు.

## డీజేఎఫ్(వర్కింగ్) రాష్ట్ర ఉపాధ్యక్షుడికి ఘన సన్మానం

**డీజేఎఫ్(వర్కింగ్) రాష్ట్ర ఉపాధ్యక్షుడికి సన్మానం**



**నినాదం ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా మాజీ అధ్యక్షుడు మహమ్మద్ మహబూబ్ అలీ డిజెఎఫ్(వర్కింగ్) జర్నలిస్ట్ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఎన్నుకునందుకు జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని ఆబాది జమ్మికుంట లో గల జామె మస్జిద్ లో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా జామె మస్జిద్,ఈద్గా కమిటీ సెక్రటరీ ఖాజా అన్వర్ మోయినుద్దీన్ మాట్లాడుతూ మృదుస్వభావి, స్నేహశీలి మహబూబ్ అలీ మీడియా రంగంలో సాధారణ జర్నలిస్టుగా తన ప్రస్థానం మొదలుపెట్టి జర్నలిస్టుల సంక్షేమం కోసం పోరాడే డీజేఎఫ్ (వర్కింగ్)జర్నలిస్ట్ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఎన్నికవ్వడం మాకెంతో గర్వంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మజీద్ ఇమామ్ తో పాటు ఖాదర్ ఖాన్,సయ్యద్ అక్బర్ అలీ,గౌస్ పాషా,అంజద్,గౌస్ ఖాన్,అబ్దుల్ హబీబ్, అహమద్ హుస్సేన్, ఎస్.కె మహబూబ్ అలీ,ఇస్మాయిల్, ఎండి సాదిక్,ఎండి యాకుబ్, ఎండి తాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన నామినేషన్ల పర్వం...

**కోదాడ,జనవరి 30(నినాదం):** కోదాడ 35 వార్డుల మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల పర్వం ముగిసింది. చివర రోజు సాయంత్రం ఐదు గంటల వరకు 283 నామ పత్రాలు దాఖలైనట్లు కమిషనర్ రమాదేవి తెలిపారు. మూడు రోజులకు కలిపి పార్టీల వారీగా కాంగ్రెస్152 బిజెపి28 బిఆర్ఎస్ 73, టిడిపి4, బిఎస్పి 1, కమ్యూనిస్టు పార్టీ4, జనసేన 7 స్వతంత్ర అభ్యర్థులు 64 నామినేషన్లు వేసారు. మొత్తం 333 నామినేషన్లు వేసినట్లుగా అధికారులు తెలిపారు

## మూడు వార్డుల్లో ఎంఐఎం అభ్యర్థులు నామినేషన్




**వనపర్తి ప్రతినిధి, జనవరి 30 (నినాదం):** వనపర్తి పట్టణంలోని 3,18,19 వార్డుల్లో ఏఐఎంఐఎం అభ్యర్థులు శుక్రవారం నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. పట్టణంలోని 3వ వార్డు నుండి దిల్షాద్, 18వ వార్డు నుండి జమీర్ అహ్మద్ ఖాన్ (జమ్ము), 19వ వార్డు నుండి అఫ్సర్ పాషాలు తమ నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మూడు వార్డుల్లో ఏఐఎంఐఎం అభ్యర్థులకు ఓట్లు వేసి ఆదరించాలని వారు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఎంఐఎం నాయకులు పాల్గొన్నారు..

## చివరి రోజు 327 నామినేషన్ల దాఖలు

**మిర్యాలగూడ జనవరి 30 (నినాదం) :**
2వ సాధారణ మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా నామినేషన్ గడువు చివరి రోజైన శుక్రవారం భారీ స్థాయిలో నామినేషన్లు వివిధ పార్టీల నుంచి పోటీ చేసే అభ్యర్థులు దాఖలు చేశారు. నామినేషన్ దాఖలు చేసే సమయం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల లోపు 327 మంది అభ్యర్థులు 327 నామినేషన్లను దాఖలు చేశారు. నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమైన ఈనెల 28 (బుధవారం) 4 నామినేషన్ దాఖలు కాగా రెండోరోజు 1076 నామినేషన్ దాఖలు అయ్యాయి. మొత్తం 507 నామినేషన్లు 48 వార్డులకు దాఖలు చేశారు వివరాలు ఇలా ఉన్నాయి. ఆప్-5, బిజెపి-56, బీఎస్పీ- 5, సిపిఎం- 11, కాంగ్రెస్- 213, ఏఐఎంఐఎం -1, బి ఆర్ ఎస్- 139 టిడిపి- 2, వైయస్సార్సీపి -0, ఇతర గుర్తింపు పొందిన పార్టీల నుంచి 19, ఇండిపెండెంట్ 56 మంది నామినేషన్లను దాఖలు చేశారని సహాయ జిల్లా ఎన్నికల అధికారి మిర్యాలగూడ మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ తెలిపారు.

## 6వ వార్డ్ సమస్యలను పరిష్కరించాలని పంచాయతీ కార్యదర్శికి వినతి



**మునుగోడు, జనవరి 30 (నినాదం):**మునుగోడు మేజర్ గ్రామ పంచాయతీ 6 వ వార్డ్ లో మురికి కాలువలు లేని కారణంగా డ్రైనేజీ వాటర్ రోడ్డు మీదికి వెళ్లడం వలన కంపు వాసన వస్తుందని దీని కారణంగా ఈగలు, దోమలు విపరీతంగా వస్తున్నాయని దాని ప్రభావంతో, వార్డుల ఉన్న ప్రజలకు డెంగు, మలేరియా, టైఫాయిడ్ మొదలైన జబ్బులు రావడం వలన వార్డ్ ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారని, ఈ 6వ వార్డు సమస్యలను తక్షణమే పరిస్కరించి మురికి కాలువల నిర్మాణం చేపటవాల్సిందిగా పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్ రెడ్డి ని కలసి వినతి పత్రం అందించిన వార్డ్ ప్రజలు. వినతి పత్రం అందించినవారు. కంచర్ల పద్మ, దోమల పల్లి సరోజ, మునుగోటి కవిత, వేములు వాణి తదితరులు ఉన్నారు.


## మహాత్మా గాంధీకి నివాళులర్పించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**కాప్రా, జనవరి 30 (నినాదం) :** మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా నాచారం సర్కిల్ హెచ్ బి కాలనీ డివిజన్ పరిధి లోనీ హెచ్ బీ కాలని ప్రధాన కూడలిలో ఉన్న గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డిలు. ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశ ప్రజలందరినీ ఒకతాటిపై తెచ్చి స్వాతంత్రం అందించిన మహోన్నతమైన వ్యక్తి అని తెలిపారు. మహాత్మా గాంధీ ఆదర్శాలు భారతదేశానికి ఎంతో అవసరమని అన్నారు. అహింసా మార్గంలో నేటి యువత నడవాలని, గాంధీ ఆశయాలకనుగుణంగా నడుచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ హెచ్ బి కాలనీ డివిజన్ మాజీ అధ్యక్షులు వంజరి ప్రవీణ్ కరిపే, ఆర్యవైశ్య సంఘము చైర్మన్ ఎర్రం సుధాకర్, చిత్తనూరి శ్రీనివాస్, సంఘము అధ్యక్షులు కె.అనిల్ కుమార్, చింత నర్సయ్య, తాడిశెట్టి రమేష్, భాస్కర్ రావు, అశోక్ కుమార్, వెంకటేశ్, నీల శివ కుమార్ స్థానిక నాయకులు వంజరి ప్రవీణ్ కరిపే, శేఖర్ గౌడ్, నిసార్ తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మా గాంధీ చూపిన మార్గం యువతకు ఆదర్శం

**మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా కొలను హనుమంత రెడ్డి ఘన నివాళులు**



**కుత్బుల్లాపూర్, జనవరి 30 (నినాదం) :** మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని జీడిమెట్ల విలేజ్‌లో మహాత్మా గాంధీ విగ్రహానికి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కొలన్ హన్మంత్ రెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దేశానికి మహాత్మా గాంధీ చూపిన అహింసా మార్గం, సత్యం, త్యాగ భావనలు నేటి తరానికి ఆదర్శంగా నిలుస్తాయని అన్నారు. గాంధీజీ ఆశయాలను ప్రతి ఒక్కరూ తమ జీవితాల్లో అమలు చేయాలని పిలుపునిచ్చారు. సమాజంలో శాంతి, సమానత్వం, సౌభ్రాతృత్వం నెలకొల్పేందుకు కాంగ్రెస్ పార్టీ నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. గాంధీజీ కలలుగన్న స్వతంత్ర భారతాన్ని నిజం చేయడమే మనందరి బాధ్యత అని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యకర్మంలో డీసీసీ ఉపాధ్యక్షులు ధమ్మని శ్రవణ్, జేమ్స్, డివిజన్ అధ్యక్షులు బేకు శ్రీనివాస్, ఎస్.పండరి రావు, సొమన్నగారి శ్రీధర్ రెడ్డి, బి.శివకుమార్, ఎం.డి .లాయక్, ఎం.డి.జాకీర్, సంతోష్ ముదిరాజ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులూ బాలప్ప , రంగన్న, సిద్దనోల సంజీవ రెడ్డి, మైసిగారి శ్రీనివాస్, ప్రవీణ్ , ఆకుల హరికిరణ్, డి.నాగిరెడ్డి, కరణ్, చందు, రాజు చారి, గఫ్ఫార్, ఖలీమ్ , పెంటయ్య ముదిరాజ్, అనిల్, జి.అంజనేయులు, సంతోష్ చారి, పిట్ల ప్రవీణ్ కుమార్, బి.ఆర్.లక్ష్మణ్, ఆనంద్ కుమార్, బి.దశరథ్, సత్యనారాయణ, సంతోష్ కుమార్, లక్ష్మి , నాగలక్ష్మి, రేవతి తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికల పట్ల సామాజిక మాధ్యమాలపై ప్రత్యేక నిఘా



**జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, ఐపీఎస్**


**వికారాబాద్, జనవరి 30(నినాదం):** వికారాబాద్ జిల్లాలో జరగనున్న నాలుగు మున్సిపాలిటీల ఎన్నికలను స్వేచ్ఛాయు తంగా, నిష్ప ఓక్షపాతంగా, శాంతియుత వాతావరణంలో నిర్వహించేందుకు జిల్లా పోలీసు యంత్రాంగం అన్ని విధాలా సిద్ధంగా ఉందని జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, ఐపీఎస్ శుక్రవారం తెలిపారు. ఎన్నికల సమయంలో తప్పుడు ప్రచారం, అవాస్తవ వార్తల వ్యాప్తిని అరికట్టేందుకు సామాజిక మాధ్యమాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు ఎస్పీ పేర్కొన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించేలా ఎవరైనా తప్పుడు సమాచారం, రెచ్చగొట్టే పోస్టులు లేదా అసత్య ప్రచారాలు చేసిన వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చ రించారు. ఎన్నికలను విజయవంతం చేయడంలో ప్రతి పౌరుడి పాత్ర కీలకమని ఆమె అన్నారు. ముఖ్యంగా యువత సోషల్ మీడియా గ్రూపుల అడ్మిన్లు అత్యంత బాధ్యతాయుతంగా వ్యవహ రించాలని, సమాజంలో విద్వేషాలు రెచ్చగొట్టే మెసేజ్‌లు, వీడియోలు లేదా పోస్టులను ప్రోత్సహిం చవద్దని సూచించారు. ఏ సమాచారాన్ని ఇతరులకు ఫార్వార్డ్ చేసే ముందు దాని నిజానిజాలను నిర్ధారించు కోవాలన్నారు. అభ్యంతరకర కంటెంట్ విషయంలో గ్రూపు అడ్మిన్లు తక్షణమే వాటిని తొలగించాలని తెలిపారు. జిల్లా ప్రజలు, రాజకీయ పార్టీల ప్రతినిధులు అభ్యర్థులు పోలీసు యంత్రాంగానికి పూర్తి సహకారం అందిస్తూ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా సహకరించాలని ఎస్పీ తెలిపినారు.

## సీఎం కప్ క్రీడలను ప్రారంభించిన సర్పంచ్ పాగాల శోభా కొండల్ రెడ్డి



**సిద్దిపేట దుబ్బాక (నినాదం):** తొగుట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల సీఎం కప్ క్రీడలను సర్పంచ్ అధ్యక్షతన పాగాల శోభ కొండల్ రెడ్డి,మార్కెట్ కమిటీ చైర్మన్ చెరుకు విజయ్ రెడ్డి (అమర్),మండల పార్టీ అధ్యక్షులు అక్కం స్వామి ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడలో కూడా రాణించాలి సెల్ ఫోన్ మత్తులో పడకూడదు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏంపిడివో నాగేశ్వర్, ఏంఆర్వో మహమ్మద్ అహ్మద్ ఖాన్ ,సిఐ లాతిప్, ఇంచార్జీ హెడ్ మాస్టర్ అన్నపూర్ణ, సర్పంచ్లు గొడుగు జయమ్మ నర్సింలు,రవీందర్, మార్కెట్ వైస్ చైర్మన్ కొంగరి నర్సింలు,ఆత్మ కమిటీ డైరెక్టర్లు ప్రవీణ్, బాలమల్లు,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు చందా సత్తయ్య,అన్సర్,గ్రామ పార్టీ అధ్యక్షులు భారత్ తేజ,సీనియర్ నాయకులు చిలివేరి రాంరెడ్డి,భూపాల్ రెడ్డి, పంది రాజు,వెంకటేశం రమేష్ గౌడ్ పాల్గొన్నారు.

## గద్దర్ జయంతి వేడుకలు విజయవంతం చేయండి



**అల్వాల్, జనవరి 30 (నినాదం) :** గద్దర్ ఫౌండేషన్ తెలంగాణ సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో ప్రజాయుద్ధనౌక ప్రపంచ ప్రజావాగ్గేయ కారుడు తాత్విక వేత యుద్ధనౌక గద్దర్ 78 వ జయంతి వేడుకలు 31 జనవరి 2026 శనివారం న రవీంద్రభారతిలో నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు గద్దర్ ఫౌండేషన్ వ్యవస్థాపక కార్యదర్శి గద్దర్ కుమారుడు గుమ్మడి సూర్య కిరణ్ తెలిపారు. ప్రజలు అభిమానులు మేధావులు , రచయితలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. గద్దర్ ఫౌండేషన్ తెలంగాణ సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో సంయుక్తంగారవీంద్రభారతిలో నిర్వహించే కార్యక్రమంలో సాయంత్రం నాలుగు గంటల నుండి సాంస్కృతిక కార్యక్రమాలతో కార్యక్రమం ప్రారంభమవుతుందని ఆయన తెలిపారు. కార్యక్రమానికి ప్రధానంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రిమల్లు భట్టి విక్రమార్క, హైదరాబాద్ పార్లమెంట్ సభ్యులు అసదుద్దీన్ ఓవైసీతో పాటు రాష్ట్ర మంత్రులు, కవులు కళాకారులు రాజకీయ నాయకులు,ప్రజాసంఘాలు వామపక్ష పార్టీ నాయకులు,దళిత గిరిజన వర్గాల మేధావులు నాయకులు గద్దర్ 78 వ జయంతి వేడుకల్లో పాల్గొంటారని తెలిపారు. ఈ సందర్భంగా గద్దర్ పాటల్లో ఒకటి ప్రముఖమైన సిరిమల్లె చెట్టు కింద లక్ష్మమ్మ పుస్తక సంకల్నాన్ని ఆవిష్కరిస్తామని గద్దర్ ఫౌండేషన్ వ్యవస్థాపక కార్యదర్శి జీవి సూర్యకిరణ్ తెలిపారు.ప్రజలు అభిమానులు పెద్ద ఎత్తున 31 జనవరి శనివారం సాయంత్రం రవీంద్ర భారతికి హాజరై నివాళి అర్పించవలసిందిగా విజ్ఞప్తి చేశారు.

## మహాత్ముడి అహింసా మార్గంలోనే తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన రాష్ట్ర సాధకులు కేసీఆర్

**బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్**



**కుత్బుల్లాపూర్, జనవరి30 (నినాదం) :** జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతిని పురస్కరించుకొని నగరంలోని తెలంగాణ భవన్ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలు వేసి అంజలి ఘటించారు.అనంతరం నిర్వ హించిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ జాతి పిత మహాత్మా గాంధీ సూచించిన శాంతి, అహింస మార్గాల స్ఫూర్తితో 13 ఏళ్ల సుదీర్ఘ పోరాటంతో తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన నాయకులు కేసీఆర్ అని పేర్కొన్నారు. గాంధీ సూచించి న శాంతి, అహింస మార్గాలను అనుసరించి దక్షిణాఫ్రి. కాలో నెల్సన్ మండేలా, అమెరికాలో సర్ మార్టిన్ లూథర్ కింగ్ అక్కడ స్వేచ్ఛాయుత వాతావరణాన్ని అందించడంలో సఫలీకృతమయ్యా రు. మహాత్మా గాంధీ సూచించిన శాంతి, అహింస మార్గాల ద్వారా మంచి ఫలితాలను సాధించవచ్చని వివరించారు



## విద్యుత్ లైన్‌మెన్‌పై ఫిర్యాదు



**వికారాబాద్, జనవరి 30(నినాదం) :** జిల్లా పరిధిలోని నవాబుపేట మండల పరిధిలోని ఎల్లకొండ విద్యుత్ శాఖ సబ్ స్టేషన్ లో పనిచేస్తున్న లైన్మెన్ శంకర్ విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తూ రైతులకు గ్రామస్తులకు అసభ్య కరంగా మాట్లాడుతూ విద్యుత్ సమస్య ఏదైనా వస్తే సమస్యలు తీర్చడం లేదని కాంగ్రెస్ నాయకులు లింగంపల్లి రంగారెడ్డి శుక్రవారం జిల్లా కలెక్టర్ ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు మహితాబ్ ఖాన్ కూడా గ్రామానికి పనిచేస్తున్న లైన్మెన్ విద్యుత్ మీటర్లు అవసరం ఉన్నవారికి తెచ్చి ఇవ్వాలంటే అధికంగా డబ్బులు వసూలు చేస్తున్నట్లు ఫిర్యాదులు పేర్కొన్నారు విద్యుత్ లైన్మెన్ ను ఇక్కడి నుండి బదిలీ చేసి శాఖపరమైన చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ఇటీవల లైన్మెన్ ప్రవర్తన గురించి మై తాబ్ ఖాన్ గూడ గ్రామంలో రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారని తెలిపారు. అనంతరం ముబారక్ పూర్ మైతాఫ్ ఖాన్ గూడ గుబ్బడి ఫతేపూర్ గ్రామాల సర్పంచ్ లు లిఖితపూర్వకంగా విద్యుత్ శాఖ ఎస్ ఈ, డి ఈఈ లకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు

## గ్రామ దేవతను దర్శించుకున్న ప్రభుత్వ చీఫ్ విప్



**వికారాబాద్, జనవరి 30(నినాదం) :** జిల్లా పరిధిలోని తాండూర్ మండలం ఖాంజపూర్ గ్రామంలో మైసమ్మ దేవాలయం పునర్ని ర్మాణం చేసిన సందర్భంగా గ్రామస్థుల ఆహ్వానం మేరకు శుక్రవారం ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి గ్రామ దేవత మైసమ్మ అమ్మ వారిని దర్శించుకొన్నారు. ఈ సందర్భంగా తాండూర్ నియోజకవర్గం ప్రజలందరూ సంతోషాలతో, పాడి పంటలతో, అష్టైశ్వర్యాలతో, సంతోషంగా ఉండాలని పూజలు చేశారు. పూజ కార్యక్రమ అనంతరం గ్రామ పెద్దలు మహేందర్ రెడ్డిని శాలువాతో సన్మానించారు. వారితో పాటు రాష్ట్ర టీపీసీసీ ప్రచార సమన్వయకర్త కరణం పురుషోత్తం రావు,రాజేశ్వర్ రెడ్డి,ఉప సర్పంచ్ హేమలత వీరేషం,చంద్రశేఖర్, శివ కుమార్, సర్పంచ్ రామ్ రెడ్డి, వెంకటయ్య, వీరేషం, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా మహాత్మా గాంధీ వర్ధంతి



**మల్కాజిగిరి, జనవరి 30 (నినాదం) :** మహాత్మా గాంధీ 78వ వర్ధంతి సందర్భంగా శుక్రవారం మానవసేవే మాధవసేవ గ్రూపు ఆధ్వర్యంలో మల్కాజిగిరి సర్కిల్ గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని ఇందిరా నెహ్రూ నగర్‌లో ఉన్న మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మానవసేవే మాధవసేవ గ్రూపు అధ్యక్షులు కుమ్మరి రాజు మాట్లాడుతూ అహింసను ఆయుధంగా మార్చుకొని దేశ స్వాతంత్ర్య పోరాటంలో కీలక పాత్ర పోషించిన మహా పురుషుడు మహాత్మా గాంధీ అని అన్నారు. గాంధీతో పాటు ఎందరో మహనీయులు చేసిన త్యాగాల ఫలితంగానే మన దేశానికి స్వాతంత్ర్యం లభించిందని, అలాంటి మహనీయులను వారి జయంతి, వర్ధంతి వేడుకలలో స్మరించుకొని గౌరవించుకోవడం ప్రతి భారతీయుడి బాధ్యతని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెడ్డిపల్లి శ్రీనివాస్ ముదిరాజ్, జంగాల శ్రీరామ్ యాదవ్, శ్రీనివాస్ చారి, యాదగిరి, హాస్టల్ లింగం, ముస్తఫా, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల నియమావళిని ఉల్లంఘిస్తే చట్ట పరమైన చర్యలు

**సీపీ సాధన రష్మి పెరమాల్**




**దుబ్బాక, జనవరి 30 (నినాదం) :** దుబ్బాక మున్సిపల్ ఎన్నికల్లో ఎన్నికల కమిషన్ నియమావళిని ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని సిద్ధిపేట సీపీ సాధన రష్మి పెరమాల్ హెచ్చరించారు. శుక్రవారం దుబ్బాక మున్సిపల్ పరిధిలోని ఎన్నికల నామినేషన్ సెంటర్ ఏసీపీ రవీందర్ రెడ్డి తో కలిసి సీపీ పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కౌన్సిలర్ గా పోటీ చేసే అభ్యర్థులు ఎన్నికల నియమాలను పాటించాలని అన్నారు. ఈ మున్సిపల్ ఎన్నికల్లో పటిష్టమైన భద్రతను పోలీసు శాఖ ఏర్పాటు చేస్తుందని, ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరగడానికి అధికారులు, రాజకీయ నాయకులు, ప్రజలు సహకరించాలని కోరారు. వారి వెంట మున్సిపల్ కమిషనర్ కళ్యాణం రమేష్ కుమార్, సీఐ టీ. రాజేష్, ఎస్ ఐ కీర్తి రాజు ఉన్నారు.

## మున్సిపాలిటీ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కి బిగ్ షాక్

**బీఆర్ఎస్ పార్టీకి మున్సిపల్ పట్టణ అధ్యక్షుడు పల్లె వంశకృష్ణ గౌడ్ రాజీనామా!**



**దుబ్బాక, జనవరి 30(నినాదం) :** మున్సిపాలిటీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీకి బిగ్ షాక్ తగిలింది . ఆ పార్టీకి చెందిన మున్సిపల్ అధ్యక్షుడు రాజీనామా చేసి బిఆర్ఎస్ పార్టీని నమ్మవద్దంటూ హాట్ కామెంట్స్ ఇప్పుడు అందరిని ఆలోచించేలా చేస్తున్నాయి. పార్టీ కోసం పని చేసే కార్యకర్తలకు కాకుండా డబ్బు సంచులకు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రాధాన్యత ఇస్తున్నారని ఆ పార్టీ మున్సిపల్ అధ్యక్షుడు పల్లె వంశీకృష్ణ గౌడ్ అన్నారు. సిద్దిపేట జిల్లా దుబ్బాక పట్టణంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కొంతమంది స్వార్థం కోసం పనిచేసే నాయకులు మాటలు నమ్మి ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి కార్యకర్తల గొంతు కోస్తున్నారని విమర్శించారు. అవినీతి, అక్రమాలకు పాల్పడిన బిఆర్ఎస్ నాయకుల అనుచరులకు మున్సిపల్ ఎన్నికల్లో ఓటు వేయవద్దని సూచించారు. ఓటర్లను చులకన చేసి మాట్లాడే నాయకులకు మున్సిపల్ ఎన్నికల్లో బుద్ధి చెప్పేలా చేస్తామన్నారు. ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి స్వగ్రామంలోనే కాంగ్రెస్ సర్పంచ్ ను ఏకగ్రీవం చేయడం ఆయన ఆయన అవివేకానికి నిదర్శనం అన్నారు. స్వార్థం కోసం పని చేస్తున్న బిఆర్ఎస్ పార్టీకి తాను రాజీనామా చేస్తున్నట్లు వెల్లడించారు. దుబ్బాక మున్సిపాలిటీలోని ప్రజలు, సేవ చేసే కౌన్సిలర్లకు ఓటు వేసి ఎన్నుకోవాలి తప్ప, బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను ఓడించి తగిన గుణపాఠం చెప్పాలని సూచించారు..

## ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు తెలిపిన చాణిక్య పూరి కాలనీ వాసులు



**మల్కాజిగిరి, జనవరి 30(నినాదం) :** మల్కాజిగిరి జోనల్ పరిధిలో నిసఫిల్ గూడ, వాజ్పేయి నగర్ (ఆర్ యు బి) శాంక్షన్, నిర్మాణం లో ముఖ్య పాత్ర పోషించిన మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ని శుక్రవారం మల్కాజిగిరి మాజీ కార్పొరేటర్ నిరుగొండ జగదీష్ గౌడ్ ఆధ్వర్యంలో చాణిక్య పూరి కాలనీ వాసులు మర్యాదపూర్వకంగా కలిసి ఎమ్మెల్యే ను శాలువా తో సత్కరించి, ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ ప్రెసిడెంట్ అల్విన్ జోసెఫ్, వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ విశ్వనాథ్, సెక్రటరీ సజయ్ కుమార్, వీణ, సుజా కిషోర్, రెజీనా మాథ్యూస్, మోసెస్, శ్రీనివాస్, రేవతి, జోస్, శ్రీనాథ్, గోపు కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## మనిషి విజయం సాధించేవరకు.. సాధన చేస్తూనే ఉండాలి

**సత్యాగ్రహమే ఆయుధం.. సంతృప్తియే ఆభరణం**

**మాజీ డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్**



**జవహర్ నగర్, జనవరి 30 (నినాదం) :** మనిషి విజయం సాధించే వరకు సాధన చేస్తూనే ఉండాలని, సత్యాగ్రహమే తన ఆయుధమని, అహింస పరమోధర్మమని, విజయం సాధించే వరకు కఠినమైన సాధన చేస్తూనే ఉండాలని ఇవి మహాత్ముని బోధనలని.... బృహత్ నగర పరిధిలోని జవహర్ నగర్ మాజీ డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్ తెలిపారు. జాతిపిత మహాత్మా గాంధీ 78వ వర్ధంతి సందర్భంగా జవహర్ నగర్ పరిధిలోని పాపయ్య నగర్ కాలనీలో గాంధీ విగ్రహానికి మాజీ డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్ శుక్రవారం పూలమాలలు వేసి వందనం సమర్పించి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ మహాత్మా గాంధీ ఆంగ్లేయల పాలన నుండి భారతదేశానికి స్వాతంత్రం సంపాదించి పెట్టిన అగ్ర గన్యులలో మహాత్మా గాంధీ ముందు వరసలో ఉన్నారన్నారు. ప్రజలు అతన్ని మహాత్ముడని జాతిపిత అని గౌరవిస్తారు అన్నారు .సత్యము అహింస గాంధీజీ నమ్మే సిద్ధాంతాలని అవే సహాయ నిరాకరణ, సత్యాగ్రహం, అతని ఆయుధాలు అన్నారు. కొళాయి కట్టి చేత కర్ర బట్టి నూలు వడికి మురికి వాడలను శుభ్రం చేసి అందరము ఒక్కటే అని చాటి చెప్పిన మహా వ్యక్తి అని తెలిపారు. అహింసా విధానంలో కోట్లాదిమంది ప్రజలను ఒక్కతాటిపై నడిపి స్వాతంత్రం సంపాదించి పెట్టిన ధీరుడు అన్నారు. గాంధీజీ సిద్ధాంతాలలో మహిళా సాధికారికత గ్రామ స్వరాజ్యం పేదరిక నిర్మూలన వంటి అనేక ఆశయాలను నిజం చేయడానికి జవహర్ నగర్ లోని ప్రజలందరూ కలిసికట్టుగా కృషి చేద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బాలు ముదిరాజ్, భారతి, మల్లేష్, మోహన్ రెడ్డి, కరుణాకర్ రెడ్డి, విజయ్, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఇష్టానుసారంగా బిల్లు వసూలు చేస్తున్న జలమండలి అధికారులు

**18వ డివిజన్ వివిధ సంఘాల ఆధ్వర్యంలో ప్లేయర్ కార్డుల నిరసన**



**రాజేంద్రనగర్ జనవరి 30 నినాదం :** ఇస్తానుసారంగా నీటి బిల్లులు వసూలు చేస్తున్న జల మండల అధికారులు 18 వ డివిజన్ వివిధ సంఘాల ఆధ్వర్యంలో ప్లే కార్డుల నిరసన మర్రి చెట్టు కూడలిలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ త్రాగు నీటి వ్యవస్త చట్టబద్ధతతో కూడుకున్న హక్కనీ, అట్టి వనరులు అందుబాటులోకి తేవడం ప్రజాస్వామ్య ప్రభుత్వం బాధ్యత అందుకు విరుద్ధముగా తెలంగాణ ప్రభుత్వం 18 వ డివిజన్ జలమండలి అధికారులు గడచిన ఐదు సంవత్సరముల కాల పరిమితికి సంబంధించిన లెక్కా పత్రం లేకుండా బిల్లులు వసులు చేస్తున్నారని వాటిపై అదనపు రుసుములు కట్టాలని ప్రజలను వత్తిడి చేస్తున్నారు, రుసుము కట్టని యెడల నీటి సరఫరా బందు చేస్తామని తెలియజేస్తున్నారు. పలుమార్లు జలమండలి అధికారుల దృష్టికి తీసుకెళ్ళినను ప్రయోజనం లేకపోవడంతో గురువారం పురజనుల కార్యచరణ కమిటీ, అసంఖ్యాక స్థానిక ప్రజానీకంతో పాటు నరేందర్ రెడ్డి, శ్రీకాంత్ స్వామి, సిద్ధప్ప, రవికాంత్ రెడ్డి, సాయి రెడ్డి, కుంభగల్ల ధనరాజ్, గుట్టమీది నరేందర్, సీతారాం ధూళిపాళ, స్థానిక నాయకులు, కాలనీ అసోసియేషన్ సభ్యులు పెద్ద ఎత్తున కలిసి కట్టుగా జలమండలి అవలంబిస్తున్న దుశ్చర్యలకు విరుద్ధముగా నీటిని అమ్మొద్దనే నినాదాలతో ప్లకార్డ్ లు ప్రదర్శిస్తూ, నినాదాలు చేస్తూ శాంతియుత నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. 18 వ డివిజన్ జలమండలి జనరల్ మేనేజర్ శ్రీనివాస్ రెడ్డినీ కలసి రెండు బిల్లులను జతపరచిన వినతి పత్రం అందజేశామన్నారు ఆయన స్పందిస్తూ ఈ విషయాన్ని పరిశీలించి సమస్యలను పరిష్కరించే ప్రయత్నం చేస్తామన్నారు

## ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తా

**బొంగునూరు కిషోర్ రెడ్డి**



**కుత్బుల్లాపూర్, జనవరి 30 (నినాదం) :** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం 294 డివిజన్ బహదూర్ పల్లి జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలను గణతంత్ర దినోత్సవం రోజున సందర్శించిన బికెఆర్ ట్రస్ట్ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు బొంగునూరి కిషోర్ రెడ్డి అక్కడ ఉన్న ప్రధాన సమస్యలు ప్రధానోపాధ్యాయులు కిషోర్ రెడ్డి దృష్టికి తెచ్చారు. ముఖ్యంగా విద్యార్థులకు గ్రౌండ్ పూర్తిగా గుంతల మయమై మురికి నీటితో విద్యార్థులు పడుతున్న ఇబ్బందులను కిషోర్ రెడ్డి కి తెలిసింది. వెంటనే స్పందించి 40 ట్రిప్పుల మొరం మట్టిని పంపి ఉదయాన్నే స్కూల్ గ్రౌండ్ కి చేరుకొని జెసిపి డోజర్లతో లెవెల్ చేయించి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా బొంగునూరు కిషోర్ రెడ్డి మాట్లాడుతూ ఇక్కడున్న విద్యార్థులకు ఎలాంటి సమస్య ఉన్న అందుబాటులో ఉంటానని మరుగుదొడ్లతో పాటు అవసరమైన మౌలిక వసతులు కల్పిస్తానని ఉపాధ్యాయులకు విద్యార్థులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏ ఆర్ సాదు యాదవ్, మాజీ సర్పంచ్ కావలి గణేష్, పిట్ల శ్రీనివాస్, ప్రవీణ్ ముదిరాజ్, వేణు కుమార్, రచ్చ నాయక్, శ్రీనివాస్ చారి, హైమద్ భాయ్, టీం బి కే ఆర్ సభ్యులు పాల్గొన్నారు.

## బాల్యవివాహాల నిర్మూలనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలి



**కోదాడ,జనవరి 30 (నినాదం):** బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని వాయలసింగారం సర్పంచ్ నందిగామ శ్రీనివాసులు అన్నారు. గ్రామంలోని జిల్లా హైస్కూల్లో న్యాయ సేవా కమిటీ వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన బాల్య వివాహాల అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. బాల్యవివాహాలు నేరమని ఆడపిల్లలను చదివించాలని గ్రామ ప్రజలకు సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులచే ,గ్రామస్తులచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి సౌమ్య , ప్రధానోపాధ్యాయులు చలసాని శేఖర్, నాగేందర్ రెడ్డి మండల న్యాయ సేవా సమితి కోఆర్డినేటర్ కోటయ్య, కొల్లు సుబ్బారావు, దాములూరి మురళి తదితరులు పాల్గొన్నారు.

## నేత్ర వైద్య శిబిరాల ఏర్పాటు అభినందనీయం



**నూతనకల్,జనవరి 30 (నినాదం):** మండల పరిధిలోని లింగంపల్లి గ్రామంలో సెంట్ మేరీస్ హెల్త్ సెంటర్ ఆధ్వర్యంలో ఉషోదయ లేజర్ హాస్పిటల్ (నకిరేకల్) సహకారంతో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో పాల్గొన్న ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా సి.ఎస్.ఏ కౌన్సిలర్ మెంబర్ సిస్టర్ విజయ మాట్లాడుతూ ఈ వైద్య శిబిరం లో పాల్గొన్న వారికి ఉచితంగా మందులు,కళ్ల అద్దాలు అందజేశారు. ఆపరేషన్ అవసరం అయిన వాళ్ళకి నకిరేకల్ లో ఉచితంగా ఆపరేషన్ చేయడం జరుగుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సెంటర్ నిర్వాహకులు సిస్టర్ హర్ట్ మేరీ, సిస్టర్ సునీతతో పాటు వైద్య బృందం,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల వాల్‌పోస్టర్ ఆవిష్కరణ



**చింతపల్లి, జనవరి 30 (నినాదం):** గుడిపల్లి మండలంలోని కోదండాపురం గ్రామంలో ఫిబ్రవరి 6 నుంచి 12 వరకు జరగనున్న శ్రీ పద్మావతి–గోదాదేవిల సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాల వాల్ పోస్టర్‌ను శుక్రవారం దేవరకొండ ఎమ్మెల్యే శ్రీ నేనావత్ బాలు నాయక్ ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, ప్రజా ప్రతినిధులు పాల్గొని, భక్తుల ఆసక్తిని పెంపొందించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ భక్తులకు శ్రీ వెంకటేశ్వర స్వామి అనుగ్రహం పొందాలని, భక్తి భావాన్ని మరింతగా పెంపొందించాలని ఆశీర్వదించారు. కార్యక్రమంలో నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ముక్కామల వెంకటయ్య గౌడ్, శిరందాస్ కృష్ణయ్య, మాజీ ఎంపీపీ తెర సత్యం, మాజీ జడ్పీటీసీ మరుపాకల అరుణ సురేష్ గౌడ్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సతీష్ రెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ గజ్జల వెంకటేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

## బొజ్జగూడెం తండాలో మహాత్మాగాంధీ వర్ధంతి



**కోదాడ,జనవరి 30 (నినాదం):** బొజ్జగూడెం తండాలో మహాత్మా గాంధీ వర్ధంతిని నిర్వహించారు. సర్పంచ్ గుగులోతు నీలాబాయి శ్రీనివాస్ నాయక్ గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. మహాత్ముడు ఆశయ సాధనకు ప్రతిఒక్కరు కృషి చేయాలని అన్నారు. గాంధీ ఆశయాలను గౌరవిస్తూ ప్రతి ఒక్కరూ కృషి వ్యాధి నిర్మూలనకు కృషి చేయాలని సర్పంచ్ కోరారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ భూక్యా నాగమణి, రవి, పంచాయతీ కార్యదర్శి ఉపేందర్, వార్డు సభ్యులు గ్రామపెద్దలు పాల్గొన్నారు.

# క్రీడలలో రాణిస్తే ఉజ్వల భవిష్యత్

**చదువుతో పాటు క్రీడలలో సత్తా చాటాలి**

**క్రీడలతో నాయకత్వ లక్షణాలు**

**గెలుపోటములను సమానంగా స్వీకరించాలి**

**ఎస్వి డిగ్రీ కళాశాల పాలకమండలి చైర్మన్ ఎం.సురేష్ రాజ్, సెక్రటరీ బి. సురేందర్ రెడ్డి**

**సూర్యాపేట ప్రతినిధి, జనవరి 30 (నినాదం):** విద్యార్థులు చదువుతోపాటు క్రీడలలో సైతం రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని జాతీయస్థాయిలో రాణించిన వారికి ఉన్నత విద్య ను అభ్యసించడానికి ఉపాధి రంగంలో క్రీడా రిజర్వేషన్ ఉంటుందని శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాల చైర్మన్ డాక్టర్ ఎం .సురేష్ రాజ్, సెక్రటరీ బి .సురేందర్ రెడ్డి అన్నారు. ఆల్ ఇండియా 85 వ ఇండస్ట్రియల్ ఎగ్జిబిషన్ ఆధ్వర్యంలో హైదరాబాద్ సర్దార్ వల్లభాయ్ పటేల్ ఎయిడెడ్ కళాశాలలో నిర్వహించిన కబడ్డీ పోటీలలో గెలుపొందిన విద్యార్థులను శుక్రవారం కళాశాల ప్రిన్సిపల్ కెప్టెన్ డాక్టర్ వి. వెంకటేశులుతో కలిసి అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలతో విద్యార్థులలో నాయకత్వ లక్షణాలు అలవరుతాయని గెలుపు ఓటములను సమానంగా స్వీకరించి క్రీడా స్ఫూర్తిని చాటాలని సూచించారు. యాజమాన్యం కళాశాల అభివృద్ధికి తోడ్పడుతుందని విద్యార్థులు కళాశాల కల్పిస్తున్న అన్ని రకాల సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఎన్ ఎస్ఆర్ శాస్త్రి ,అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## వనదేవతలకు మొక్కులు సమర్పించిన భక్తులు



**కమలాపూర్, జనవరి 30 (నినాదం):** మండలంలోని కన్నూరు, కమలాపూర్ ,మాదన్నపేట,మర్రిపల్లి గూడెం గ్రామాల్లో జరుగుతున్న సమ్మక్క సారలమ్మ జాతర మహోత్సవంలో గురువారం రాత్రి సమ్మక్క గద్దెకు రావడంతో తల్లి కుతూళ్లూ గద్దెలపై ఉండడంతో మొదలైన మొక్కులు. శుక్రవారం భక్తులు అమ్మలను దర్శించు కోవడానికి అధిక సంఖ్యలో తరలి రావడంతో గద్దెలు కిక్కిరిసి పోయాయి. దింతో వాలింటిరులు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా భక్తులను క్యూ లైన్ లలో పంపించడంతో భక్తులు దర్శనాలుచేసుకొని మొక్కులు సమర్పించుకున్నారు. భక్తులు తల్లులకు పసుపు కుంకుమ ఎత్తు బంగారం( బెల్లం),కొబ్బరికాయలు కొట్టి మొక్కులు సమర్పించారు. అదేవిదంగా తల్లులకు ఎదురు కోళ్లు వేసి పలువురు భక్తులు మొక్కులు చెల్లించు కున్నారు. పలు రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు వన దేవతలను దర్శించుకున్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు,భక్తులకు ఇబ్బందులు కలుగకుండా ఎస్సై మధు ఆధ్వర్యంలో పోలీస్ బందోబస్తు నిర్వహించారు.

## భక్తులకు వెయ్యి బట్ట బ్యాగులు పంపిణీ



**కమలాపూర్, జనవరి 30 (నినాదం):** ప్లాస్టిక్ వాడకం నిరోదించి పర్యావర్ణాన్ని కాపాడుదాం అనే నినాదంతో మండల కేంద్రంలో గల విశ్వభారతి పాఠశాల యాజమాన్యం శుక్రవారం కమలాపూర్ జాతరలో భక్తులకు వెయ్యి బట్ట బ్యాగులను గ్రామ సర్పంచ్ పబ్బు సతీష్, స్థానిక ఎస్సై మధు చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ మధు, డైరెక్టర్ రాజు, ప్రభుత్వ ఉపాధ్యాయులు జక్కు క్రిష్ణ మూర్తి, ఉపాధ్యాయులు శిల్ పాక క్రిష్ణ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## 13వ వార్డుకు తెలంగాణ రాజ్యాధికార పార్టీ పోటీ



**వనపర్తి ప్రతినిధి, జనవరి 30 (నినాదం):** వనపర్తి మున్సిపాలిటీలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ అభ్యర్థి శుక్రవారం నామినేషన్ దాఖలు చేశారు. పట్టణంలోని 13 వార్డు నుండి తెలంగాణ రాజ్యాధికార పార్టీ తరపున కౌన్సిలర్ అభ్యర్థిగా బాలరాజు సాగర్ నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ జిల్లా అధ్యక్షులు డి.విజయ యాదవ్, ప్రధాన కార్యదర్శి పూజారి స్వామి, దండు రాములు, బాలరాజు, సత్యం, కొండయ్య, చీర్ల కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## గొడకొండ్లలో నూతన చెత్త బండి ప్రారంభం



**చింతపల్లి, జనవరి 30 (నినాదం):** గొడకొండ్ల గ్రామంలో పరిశుభ్రత పెంపొందించడానికి ఒక ముఖ్యమైన పౌర సేవా కార్యక్రమ ఘట్టానికి శ్రీకారం చుడుతూ ఆ గ్రామ సర్పంచ్ కాశగోని వెంకటయ్య శుక్రవారం నూతనంగా చెత్త బండిని ప్రారంభించారు. గ్రామంలో ఇళ్లు, ఆసుపత్రులు, మార్కెట్లు పరస్పరం దూరంగా ఉండటం, పండుగల సమయంలో ఆలయ ఉత్సవాలు జరగడం, గ్రామ పరిధిలోని వి టి నగర్. ఒక పెద్ద వ్యాపార కేంద్రమైనందున చెత్త సమస్యలు తరచుగా ఎదురవుతాయి. ఈ కొత్త చెత్త బండితో చెత్త సేకరణ సులభతరమవుతుందని భావించి చెత్త బండిని ప్రారంభించినట్లు సర్పంచ్ తెలిపారు. గ్రామాన్ని పరిశుభ్ర గ్రామంగా తీర్చి దిద్దడమే ధ్యేయంగా ముందుకు సాగుతున్నట్లు ఆయన చెప్పారు. స్వచ్ఛ మైన గ్రామం, సుస్థిర సమాజ నిర్మాణం కోసం కృషి చేయడమే తన లక్ష్యమని ఆయన అన్నారు. ఈ సదుపాయాన్ని గ్రామ ప్రజలు వినియోగించుకొని, గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో తమ భాగస్వామ్యం అందించాలనిఆయన కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

## కుష్టు వ్యాధి నిర్మూలనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలి



**కోదాడ,జనవరి 30(నినాదం):** మహాత్మా గాంధీ ఆశయం మేరకు కుష్టు వ్యాధి నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని అనంతగిరి సర్పంచ్ నకిరేకంటి వీరభద్రమ్మ అన్నారు. గ్రామపంచాయతీ కార్యాలయంలో మహాత్మా గాంధీ వర్ధంతి నిర్వహించారు. గాంధీ ఆశయాలను గౌరవిస్తూ కుష్టు వ్యాధి బాధ్యతలకు మద్దతుగా వ్యాధి నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయడానికి ప్రతిజ్ఞ గావించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ రామకృష్ణ నాయకులు డేగ కొండయ్య ఎం ఎల్ హెచ్ పి సృజన, హెచ్ ఈ ఓ ఉపేందర్, సూపర్వైజర్ ఉమామహేశ్వరి, ఏఎన్ఎం శాంతకుమారి, నరసింహారావు, ఆశా కార్యకర్తలు మరియమ్మ, కనకమ్మ,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## 31వ వార్డు నుంచి యెర్నేని కుసుమ నామినేషన్ దాఖలు



**కోదాడ, జనవరి 30(నినాదం):** కోదాడ మాజీ సర్పంచ్ యెర్నేని కుసుమ వెంకట్ రత్నం బాబు మునిసిపల్ ఎన్నికల్లో 31వ వార్డు నుంచి నామినేషన్ దాఖలు చేసి ఎన్నికల బరిలోకి దిగారు. గ్రామ పాలనలో తనకున్న అనుభవం, ప్రజాసేవ నేపథ్యం ఆధారంగా ఈ ఎన్నికల్లో పోటీ చేస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే పద్మావతిల ఆశీస్సులు, మద్దతుతోనే తాను ఈ ఎన్నికల్లో బరిలోకి దిగుతున్నట్లు యెర్నేని కుసుమ వెంకట్ రత్నం బాబు తెలిపారు. గతంలో సర్పంచ్‌గా ఉన్న సమయంలో చేపట్టిన అభివృద్ధి పనులు, సంక్షేమ కార్యక్రమాలే తనకు ప్రధాన బలమని ఆమె అన్నారు. కాగా నామినేషన్ కు ముందు ఆమె దేవాలయాల్లో ప్రత్యేకపూజలు నిర్వహించారు.

## ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్షలు సజావుగా నిర్వహించాలి

**అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్**



**నల్లగొండ ప్రతినిధి, జనవరి 30 (నినాదం) :** ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్లోని తన చాంబర్లో జిల్లా ఇంటర్మీడియట్ , సంబంధిత శాఖల అధికారులతో ఇంటర్ ప్రాక్టీకల్స్ పరీక్షల పై సమావేశం నిర్వహించారు. ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్షలు ఫిబ్రవరి 2 నుండి 11 వరకు ఉంటాయని,ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు తిరిగి మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఉంటాయని తెలిపారు. ఈ పరీక్షలకు జిల్లాలోని 143 జూనియర్ కళాశాలల నుండి మొత్తం 9,251 మంది విద్యార్థులు హాజరుకానున్నారని, ఇందులో జనరల్ విభాగంలో 6,092 మంది, వొకేషనల్ విభాగంలో 3,159 మంది పరీక్షలకు హాజరుకానున్నారని తెలిపారు. అలాగే రెండవ సంవత్సరం విద్యార్థుల్లో ఎంపిసి లో 3,850 మంది, బైపిసి లో 2,016 మంది పరీక్షలకు హాజరవుతున్నట్లు వెల్లడించారు. పరీక్షల నిర్వహణ కు నల్గొండ జిల్లాలో మొత్తం 86 ప్రాక్టికల్ పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు అదనపు కలెక్టర్ తెలిపారు. ఇందులో 57 జనరల్ జూనియర్ కళాశాలలు మరియు 29 వొకేషనల్ జూనియర్ కళాశాలలు పరీక్షా కేంద్రాలుగా గుర్తించినట్లు వెల్లడించారు.. పరీక్షల నిర్వహణలో ఎలాంటి అవకతవకలు చోటు చేసుకోకుండా ఫ్లయింగ్ స్క్వాడ్స్‌ను ఏర్పాటు చేసి నిరంతర పర్యవేక్షణ చేయాలని, పరీక్షా కేంద్రాల వద్ద క్రమశిక్షణ, నిబంధనలు కచ్చితంగా అమలు చేయాలని చెప్పారు. విద్యార్థులు పరీక్ష విధులు నిర్వహించే సిబ్బందికి ఇబ్బందులు లేకుండా తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (ఆర్టీసీ) సహకారంతో ప్రత్యేక బస్సు సదుపాయాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా ఇంటర్ విద్యాశాఖ అధికారి దస్రు ప్రిన్సిపల్స్ రాకేందు కుమార్, ధనరాజ్, పద్మ, శ్రీదేవి పాల్గొన్నారు.

# రెండవ వార్డులో భార్యా భర్తల నామినేషన్



**వనపర్తి ప్రతినిధి, జనవరి 30 (నినాదం):** ఒకే వార్డులో భార్యా భర్తలు నామినేషన్ దాఖలు చేశారు. వనపర్తి పట్టణంలోని రెండవ వార్డులో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన బి.కృష్ణ, బి.రమాదేవి శుక్రవారం నామినేషన్ పత్రాలను ఎన్నికల అధికారులకు దాఖలు చేశారు. బి.కృష్ణ మున్సిపల్ వైస్ చైర్మన్‌గా బి.రమాదేవి కౌన్సిలర్‌గా పనిచేశారు. గత 26 సంవత్సరాల నుండి భార్యా భర్తలు మున్సిపల్ కౌన్సిలర్లుగా గెలుస్తూ వస్తున్నారు. మున్సిపాలిటీలో ఓటమి ఎరగని నేతలుగా వారికి పేరు ఉంది. గతంలో వారు బిజెపిలో ఉన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కాంగ్రెస్ పార్టీలో చేరారు. మున్సిపల్ ఎన్నికల్లో ఎప్పుడు పోటీ చేసిన వార్డు ప్రజలు నా వెంటే ఉంటున్నారని, ఈ సందర్భంగా వార్డు ప్రజలకు కృతజ్ఞతలు తెలుపుతున్నానని బి.కృష్ణ చెప్పారు.


## ఫిర్యాదులన్నిటిని ఎప్పటికప్పుడు రిజిస్టర్‌లో నమోదు చేయాలి

**కలెక్టర్ బి.చంద్రశేఖర్**



**నల్లగొండ ప్రతినిధి, జనవరి 30(నినాదం):** మున్సిపల్ ఎన్నికల సందర్భంగా జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన కంట్రోల్ రూమ్‌లో సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ ఎప్పటికప్పుడు ఫిర్యాదులన్నింటిని రిజిస్టర్‌లో నమోదు చేయాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి బి. చంద్రశేఖర్ ఆదేశించారు. శుక్రవారం అయన కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మున్సిపల్ ఎన్నిక్షల జిల్లా కంట్రోల్ రూమ్ ను ఆకస్మికంగా తనిఖీ చేసి ఇప్పటివరకు కంట్రోల్ రూమ్ కు వచ్చిన ఫిర్యాదులు, టోల్ ఫ్రీ నెంబర్ 18004251442కు వచ్చిన ఫిర్యాదులు, అలాగే వాట్సాప్ నంబర్ 6305951279కు వచ్చిన ఫిర్యాదులను రిజిస్టర్‌లో తనిఖీ చేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి కంట్రోల్ రూమ్ కు వచ్చిన అన్ని రకాల ఫోన్ కాల్స్ ఫిర్యాదులన్నింటిని ప్రత్యేకంగా రిజిస్టర్లు ఏర్పాటు చేసి టోల్ ఫ్రీ నెంబర్ కు వచ్చిన ఫిర్యాదులు ,వాట్సాప్ నెంబర్‌కు వచ్చిన ఫిర్యాదులను నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. కంట్రోల్ రూమ్‌లో ఎన్నికలకు సంబంధించిన అన్ని రకాల సమాచారాన్ని సిద్ధంగా ఉంచుకోవాలని ,ముఖ్యంగా నోడల్ అధికారులు వారి ఫోన్ నెంబర్లు, మున్సిపాలిటీ వారిగా సమాచారం , ఇతర సమాచారం అంతా సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సిబ్బందికి ఫిర్యాదుల నమోదు పై పలు సూచనలు చేశారు. మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి ప్రజలు ఏదైనా ఫిర్యాదులను చేయదలిస్తే జిల్లా కంట్రోల్ రూమ్ నంబర్ 18004251442 కు ఫోన్ చేసి తెలియజేయవచ్చని తెలిపారు.

## బీఆర్ఎస్ అభ్యర్థిగా భారతి ప్రేమ్ నాథ్ రెడ్డి నామినేషన్



**వనపర్తి ప్రతినిధి, జనవరి 30 (నినాదం):** వనపర్తి పట్టణంలోని 29 వ వార్డు బీఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థిగా భారతి ప్రేమ్ నాథ్ రెడ్డి శుక్రవారం నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. నామినేషన్ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని అభ్యర్థికి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా భారతి ప్రేమ్ నాథ్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా సమస్యలను పరిష్కరిస్తానని, వార్డు అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తానని హామీ ఇచ్చారు.

# ఘనంగా జాతిపిత వర్ధంతి




**చింతపల్లి, జనవరి 30 (నినాదం):** మండల కేంద్రంతో పాటు మండలంలోని వివిధ గ్రామాల్లో శుక్రవారం జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ఎక్స్ రోడ్ వద్ద ఏర్పాటుచేసిన జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహానికి హోమంతాలపల్లి సర్పంచ్ వంగాల స్రవంతి రమేష్ ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడు వందనపు ఆంజనేయులు, పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి కొరివి గిరి, గ్రామ శాఖ అధ్యక్షుడు కొమిరిశెట్టి వినోద్ కుమార్ , బిజెపి మండల అధ్యక్షుడు సముద్రాల నగేష్, వి.కే. శ్రీనివాస్,చెట్లపల్లి హరిప్రసాద్, కొకొండ్ల నారాయణ, వీరమళ్ళ యాదయ్య, దాచేపల్లి మధు, ఆగిరి రవీందర్, మంచన శ్రీనివాస్, మిల్లు సురేష్, మిల్లు జంగయ్య, ఆగిరి నరేందర్ ,ఆగిరి శ్రీనివాస్ , ఆకారపు శ్రీకాంత్, టి.కిశోర్,మంచుకొండ జంగయ్య, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## వెంకటేశ్వర కళ్యాణంలో ఎమ్మెల్యే దంపతులు



**వనపర్తి ప్రతినిధి, జనవరి 30 (నినాదం):** ఖిల్లా ఘణపురం మండలం గట్టుకాడిపల్లి శ్రీ వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా శుక్రవారం నిర్వహించిన కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి, శారదా రెడ్డి దంపతులు పాల్గొని స్వామివారికి పట్టు వస్త్రాలను సమర్పించి కైంకర్యాలను నిర్వహించారు. కళ్యాణ మహోత్సవంలో పాల్గొనేందుకు ఎమ్మెల్యే దంపతులకు మంగళ వాయిద్యాలతో ఘన స్వాగతం పలికారు. దాదాపు మూడు గంటల పాటు కొనసాగిన కళ్యాణ మహోత్సవంలో తలంబ్రాలు, జీలకర్ర బెల్లం, మాంగళ్య ధారణ కార్యక్రమాలను వేద పండితులు ఎమ్మెల్యే దంపతులతో ప్రత్యేకంగా చేయించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ శ్రీ వేంకటేశ్వర స్వామి వారి కరుణ కటాక్షాలతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నారు. అనంతరం వేద పండితులు దంపతులకు వేద ఆశీర్వాదాలు అందించారు. అనంతరం భక్తులతో కలిసి వారు స్వామివారి అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, భక్తులు, మహిళలు, యువకులు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## నామినేషన్ దాఖలు చేసిన మాజీ వైస్ చైర్మన్ వాకిటి



**వనపర్తి ప్రతినిధి, జనవరి 30 (నినాదం):** వనపర్తి మున్సిపాలిటీలోని 30 వ వార్డు నుండి బీఆర్ఎస్ అభ్యర్థిగా అయిదవసారి మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్ శుక్రవారం తమ నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. ఎన్నోసార్లు కౌన్సిలర్ గా గెలుపొంది వార్డు అభివృద్ధి కోసం కృషి చేశారు. గత కౌన్సిల్లో మున్సిపల్ వైస్ చైర్మన్ గా పనిచేశారు. దీంతోపాటు బీఆర్ఎస్ అధికార ప్రతినిధిగా కూడా పనిచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల్లో తనను ఆదరించి గెలిపించాలని వార్డు ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

## సమ్మక్క సారాలమ్మ
# ఆశీస్సులు ప్రజలపై ఉండాలి

- పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు
- ఇచ్చిన మాట మేరకు సమ్మక్క సారలమ్మ జాతరకు నూతన తారు రోడ్లు..
- ఇచ్చిన మాట తప్పేది లేదు.. భక్తులకు మెరుగైన సౌకర్యాలను కల్పించాలి
- వనదేవతలు దర్శించుకున్న ఎమ్మెల్యే



**సుల్తానాబాద్, జనవరి 29 (నినాదం):** సమ్మక్క సారలమ్మ తల్లుల ఆశీస్సులతో ప్రజ లంతా సుభిక్షంగా ఉండాలని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు నిలువెత్తు బం గారం సమర్పించారు.పెద్దపల్లి జిల్లా పెద్దపల్లి, జూలపల్లి, ఎలిగేడు, సుల్తానాబాద్ మండలం నారా యణపూర్ గ్రామంలో గురువారం సమ్మక్క, సారల మ్మల జాతర మహోత్సవం సందర్భంగా గద్దెలపై కొలువు తీరిన వనదేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ముందుగా ఎలిగేడు మండల కేం ద్రంలో తుర్కలమద్ది కుంట గ్రామం లో అమ్మవార్లకు నిలువెత్తు బంగారాన్ని సమర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ,ఇచ్చిన హామీ మేరకు సుల్తానాబాద్ మండలం నారాయణపూర్ రూ. 1 కోటి రూపాయలతో, పెద్దపల్లి మండలం తురకల మద్ది కుంట గ్రామంలో రూ. 1 కోటి రూపాయల నిధులతో సమ్మక్క సారలమ్మ జాతరకు వచ్చే భక్తుల సౌకర్యార్థం నూతనంగా తారు రోడ్లు నిర్మాణం పూర్తి చేయడం జరిగింది అని అన్నారు. ఇచ్చిన మాట నెరవేర్చడమే తప్పా మాట తప్పేది లేదని స్పష్టం చేశారు. సమ్మక్క సారలమ్మ జాతరకు విచ్చేసే భక్తులకు ఎలాంటి లోటుపాట్లు లేకుండా మెరుగైన సౌకర్యాలు కల్పించాలని జాతర కమిటీ సూచించారు.ఈ కార్యక్రమంలో పలు గ్రామాల సర్పంచ్ లు, ఉపసర్పంచ్ లు ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# వనంలో నుంచి జనంలోకి

- గద్దెలపై కొలువు దీరిన సమ్మక్క సారలమ్మ
- లక్షలాది భక్తులతో కిటకిటలాడుతున్న మినీ మేడారం నీరుకుల్ల
- జాతర చైర్మన్ పొన్నం చంద్రయ్య గౌడ్



**సుల్తానాబాద్, జనవరి 29 (నినాదం):** వనంలో నుంచి జనంలోకి డప్పుచప్పులతో శివ సత్తుల పూనకాలతో గద్దెలపై సమ్మక్క సారలమ్మ దేవతలు కొలువు దీరారని జాతర చైర్మన్ పొన్నం చంద్రయ్య గౌడ్ స్పష్టం చేశారు.సుల్తానాబాద్ మం డలం నీరుకుల్లలో రెండేళ్ల కోసారి జరుగుతున్న సమ్మక్క సారాలమ్మ మినీ మేడారం జాతరను పుర స్కరించుకొనిబుధవారం సారాలమ్మ, గురువారం సమ్మక్క తల్లి దేవతలు రంగనాయకుల గుట్ట నుం డి వనదేవతలు ప్రత్యేక పూజలతో గద్దెలపైకి చేరు కున్నారు. సమ్మక్క సారలమ్మ గద్దెలపైకి చేరుకోవ డంతో శివశక్తులు పూనకాలు డప్పు చప్పులు మా రుమోగాయి. భక్తులు భక్తిశ్రద్ధలతో నిలువెత్తు బం గారం సమర్పించుకొని, దేవతలను దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. సీఐ సుబ్బారెడ్డి, ఎస్సై చంద్రకుమార్, అశోక్ రెడ్డి పోలీస్ సిబ్బంది ట్రాఫిక్ నియంత్రణలో భాగంగా భక్తులకు ఎలాం టి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుం టున్నారు. ఈ కార్యక్రమంలో నీరుకుల్ల సర్పంచ్ కాంపల్లి సతీష్, వెగురుపల్లి తోపాటు ఉప సర్పం చ్ సతీష్ గౌడ్, ఈవో ముద్ద సాని శంకరయ్య, తదితరులు పాల్గొన్నారు.

# మంథనిలో ఘనంగా మహాత్ముని వర్ధంతి



**మంథని టౌన్ జనవరి 30 (నినాదం) :** జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతిని మంథని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఆయిలి ప్రసాద్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని గాంధీ చౌక్ లో గల మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయిలి ప్రసాద్ మాట్లాడుతూ స్వాతంత్ర ఉద్యమ పోరాటాన్ని ఏకతాటిపై నడిపి స్వాతంత్ర ఫలాలను అందించిన మహనీయుడు మహాత్మా గాంధీ అనికొనియాడారు. భారతదేశ స్వాతంత్రం కోసం మహాత్మా గాంధీ సత్యం, అహింసా మార్గంలో చేసిన పోరాటం ప్రపంచ వ్యాప్తంగా పౌర హక్కుల ఉద్యమాలకు స్ఫూర్తిని చ్చిందని అన్నారు.భారత ఆర్థిక వ్యవస్థ బలోపేతం కోసం ఖాదీ, గ్రామీణ పరిశ్రమలను ప్రోత్సహించార న్నారు.బ్రిటిష్ పాలకుల నుండి భారత దేశానికి స్వాతంత్ర్యం తీసుకు రావడంలో కీలక పాత్ర పోషించిన నాయకుడు, సామాజిక కార్యకర్త మహాత్మా గాంధీ అని కొనియాడారు. బిజెపి ప్రభుత్వం మహాత్మా గాంధీ ఉపాధి హామీ పేరును లేకుండా చేస్తున్నారని ధ్వజమెత్తారు. రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు సత్యం అహింస బాటలో నడుస్తూ ప్రతి ఒక్కరికి హింస అనేది లేకుండా శాంతితో కూడుకున్న నైతిక విలువలతో ముందు కెళ్లాలని మాకు ఎల్లప్పుడు దిశా నిర్దేశం చేస్తూ ఉంటారని శ్రీధర్ బాబు నిజమైన గాంధీయవాది అని అన్నారు. ఈకార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కుడుదుల వెంకన్న, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సాధుల శ్రీకాంత్, పెంటరి రాజు, ఎస్సీ సెల్ డివిజన్ అధ్యక్షులు మంథని సత్యం, కిషన్ జి, మాజీ ఎంపీపీ కొండా శంకర్, ఎరుకల ప్రవీణ్, బండారి ప్రసాద్ ,మూల పురుషోత్తం రెడ్డి, మారుపాక నిహారిక పాల్గొన్నారు.

## మహాత్మా జ్యోతిబా పూలే బి.సి. బాలికల
# గురుకులలో స్పర్శ్ లెప్రసీ అవేర్‌నెస్ క్యాంపెయిన్

- అనగా జాతీయ కుష్టు నిర్మూలన అవగాహన
- జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె. ప్రమోద్ కుమార్



**పెద్దపల్లి ప్రతినిధి, జనవరి 30 (నినాదం):** మహాత్మ గాంధీ వర్ధంతి సందర్భంగా పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని మహాత్మ జ్యోతి బాపులే బిసి బాలికల గురుకులలో స్పర్శ్ లెప్రసి అవగాహన సదస్సు నిర్వహించారు.అనంతరం కుష్టు వ్యాధి నిర్మూలనలో భాగస్వాములు అవుదామని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా డాక్టర్ కె.ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ, మహాత్మా గాంధీ వర్ధంతి రోజున ప్రతి సంవత్సరం జాతీయ కుష్టు నిర్మూలన దినోత్సవం యాంటీ లేప్రోసి డే నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.ఈ నెల 30వ తేదీ నుండి ఫిబ్రవరి 13వ తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించ నున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో డీ.పీ.ఎం.ఓ,లతో పాటు అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పనిచేస్తున్న ఆశా కార్యకర్తలు, ఏ.ఎన్.ఎం.లు, సూపర్వైజర్లు పాల్గొని ప్రజల్లో అవగాహన కల్పిస్తారని అన్నారు. అలాగే అన్ని గ్రామ పంచాయతీలలో యూత్ సంఘాలు,అంగన్‌వాడీ కేంద్రాలు, డ్వాక్రా గ్రూప్ మహిళలను భాగస్వాములుగా చేసి ప్రతిజ్ఞలు చేయించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. స్పర్శ లేని రాగి లేదా గోధుమ రంగు మచ్చలు కనిపించిన వెంటనే సమీప ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించాలని సూచించారు. కుష్టు వ్యాధిని ప్రాథమిక దశలో గుర్తించి పూర్తి చికిత్స తీసుకుంటే పూర్తిగా నయం అవుతుందని, నిర్లక్ష్యం చేస్తే అంగవైకల్యం ఏర్పడే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారులు డాక్టర్ బి.శ్రీరాములు, డిప్యూటీ పారా మెడికల్ అధికారులు కె.రమేష్, బి. దేవి సింగ్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ ఉమా మహేశ్వర్, ఎం.పీ.హెచ్.ఈ.ఓ రాజేష్, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, పాఠశాల ప్రిన్సి పాల్ దీప్తి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సమ్మక్క సారలమ్మ ఆశీస్సులు
# ప్రజలపై ఉండాలి

**పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు - నిలువెత్తు బంగారాన్ని సమర్పించిన ఎమ్మెల్యే**





**సుల్తానాబాద్, జనవరి 30 (నినాదం):** వన దేవతలు సమ్మక్క సారలమ్మ ఆశీస్సులతో పెద్దపల్లి నియోజక వర్గం ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని అమ్మవార్ల కు నిలువెత్తు బంగారాన్ని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు సమర్పించారు. శుక్రవారం సుల్తానాబాద్ మండలం గర్రెపల్లి, నీరుకుల్ల, తొగర్రాయి గ్రామా ల్లోని శ్రీ సమ్మక్క సారలమ్మ జాతర లను సందర్శిం చి అమ్మవార్లకు మొక్కులు చెల్లించుకున్నారు. ముందుగా నీరుకుల్ల గ్రామంలో అమ్మవార్లకు ని లువెత్తు బంగారాన్ని సమర్పించారు.అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ, రైతులు, అ న్ని వర్గాల ప్రజలు పాడిపంటలతో, సుఖ సంతోషాలతో విరజిల్లుతూ జీవించాలని అన్నారు. ఆయా గ్రామాలలో అధికార యంత్రాంగం భక్తులకు ఎలాం టి అసౌకర్యాలు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేసి నట్లు తెలిపారు. రూ 1 కోటి వ్యయంతో నీరుకుల్ల జాతర వరకు తారు రోడ్డు నిర్మించినట్లు తెలిపా రు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ మి నుపాల ప్రకాష్ రావు, సర్పంచులు జూపల్లి తిరు మలరావు, వీరగొని రమేష్ గౌడ్,కాంపల్లి సతీష్, నీరుకుల్ల జాతర చైర్మన్ పొన్నం చంద్రయ్య గౌడ్, దామోదర్ రావు,కల్లేపల్లి జానీ శ్రీగిరీ శ్రీనివాస్,ప డాల అజయ్ గౌడ్,చిలుక సతీష్,సాయిరి మహేం దర్, పలువురు కాంగ్రెస్ పార్టీ లీడర్లు, జాతర కమి టీల చైర్మన్లు, సర్పంచులు, అధికారులు పాల్గొన్నారు.

# కార్పొరేట్లకు ఊడిగం చేసేలా నూతన లేబర్ కోడ్స్

**ఫిబ్రవరి 12న దేశవ్యాప్త సమ్మె జయప్రదం చేయాలి - ఐ.ఎఫ్.టీ.యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకన్న**



**యైటింక్లయిన్ కాలనీ, జనవరి 30(నినాదం):** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన లేబర్ కోడ్స్ కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేసేలా ఉన్నాయని, వాటితో కార్మిక వర్గానికి ఎలాంటి లాభం లేదని సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఐ.ఎఫ్.టీ.యు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ.వెంకన్న అన్నారు. కేంద్ర ప్రభుత్వ నియంత ధోరణిని నిరసిస్తూ ఫిబ్రవరి 12న తలపెట్టిన దేశవ్యాప్త సమ్మెలో భాగంగా శుక్ర వారం సింగరేణి రామగుండం రీజియన్-3 ఏరియా జనరల్ మేనేజర్ మధుసూధన్ కు సమ్మె నోటీస్ అందజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.. కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడులను ఏప్రిల్ నుండి అమలు చేసేందుకు కుట్రలు చేస్తోందని ఆరోపించారు. ఎన్డీఏ హయంలోని బిజెపి ప్రభుత్వం కార్మిక చట్టాలు మార్చవద్దని కేంద్ర కార్మిక సంఘాలు హితవు పలికిన పేడచెవిన పెట్టి బీహార్ ఎన్నికల తర్వాత మరింత వేగం పెంచిందని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మిక వర్గంలో ఎంత వ్యతిరేకత వచ్చినప్పటికీ, బీజేపీ తమ విధానాలు అమలు చేయడం లక్ష్యంగా ముందుకుసాగుతుందని విమర్శించారు. సంఘటిత, అసంఘటిత కార్మికులు వీధుల్లోకి వచ్చి బలమైన కార్మిక ఉద్యమాలు నిర్మించాలని, లేదంటే బిజెపి ప్రభుత్వం మరింత కార్మిక వ్యతిరేక విధానాలకు పాల్పడుతుందన్నారు. కార్మిక సంఘాలు తలపెట్టిన సమ్మెను విఫ లం చేసేందుకు కేంద్ర సర్కార్ అనేక కుట్రలతో ప్రయత్నం చే స్తుందని మండిపడ్డారు. పోరాడి సాధించుకున్న 8 గంటల పని సమయాన్ని 12 గంటలు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. రాష్ట్రంలో ప్రధానంగా సంఘటిత, అసంఘటిత రంగాల కార్మికులందరూ పార్టీలు, యూనియన్లకు అతీతంగా మద్దతుగా నిలిచి ఫిబ్రవరి 12న జరిగే సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారుఎస్ సి సి డబ్ల్యూ యు నాయకులు నరేష్ మోహన్. రవీందర్, శివ, రాజు, శ్రీకాంత్ పాల్గొన్నారు.

## శ్రీ శ్రీ శ్రీ విద్య ప్రకాశానందగిరి ఆశ్రమమును సందర్శించిన ఎమ్మెల్యే



**నిర్మల్ ప్రతినిధి, (సారంగాపూర్) జనవరి 30 (నినాదం):** సారంగాపూర్ మండలం బీరవెల్లి గ్రామంలో శ్రీ శ్రీ శ్రీ విద్యా ప్రకాశ నందగిరి గీతాశ్రమ 43 వ వార్షికోత్సవ కార్యక్రమంలో బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కిసాన్ మోర్చా అధ్యక్షులు బస్వపురం లక్ష్మీ నర్సయ్య, మాజీ ఎమ్మెల్యే నల్ల ఇంద్రకరణ్ రెడ్డి, సర్పంచ్ ఎల్లయ్య, కంకేట సర్పంచ్ సాహెబ్ రావ్, సీనియర్ నాయకులు రాంశంకర్ రెడ్డి, సాగర్ రెడ్డి, ఉప సర్పంచ్ లు ప్రశాంత్, తాండ్ర సర్పంచ్ నర్సయ్య, మండల నాయకులు మధు, ఆనంద్,తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# కాషాయ జెండా ఎగరేస్తాం



**మంచిర్యాల, జనవరి 30(నినాదం):** మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పై కాషాయ జెండా ఎగరేస్తామని జెండా ఎమ్మెల్సీ మల్క కొమురయ్య పేర్కొన్నారు. శుక్రవారం మున్సిపల్ ఎన్నికల సందర్భంగా మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ 60 డివిజన్ల బీజేపీ అభ్యర్థులు మరియు బీజేపీ శ్రేణులతో కలిసి మంచిర్యాల పట్టణం విశ్వనాథ ఆలయం నుండి జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు నిర్వహించిన బీజేపీ విజయ సంకల్ప ర్యాలీలో బీజేపీ జాతీయ నాయకులు ప్రేమేందర్ రెడ్డి గారు, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి గారు మరియు బీజేపీ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ గారితో కలిసి పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్పొరేషన్ లో భాజపా సర్కారు తో అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులను గెలిపించాలని ఆయన కోరారు.

# ప్రజలందరిపై వనదేవతల ఆశీర్వాదం ఉండాలి



**మంచిర్యాల, జనవరి 30(నినాదం):** వనదేవతల ఆశీర్వాదం ప్రజలందరిపై ఉండాలని మాజీ ఎమ్మెల్యే దివాకర్ రావు పేర్కొన్నారు. శుక్రవారం మంచిర్యాల జిల్లా కేంద్రంలోని గోదావరి నది తీరంలో కొలువుదీరిన సమ్మక్క-సారలమ్మలను దర్శించుకుని, మొక్కులు చెల్లించుకొన్నారు.మంచిర్యాల నియోజకవర్గ ప్రజలు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో అష్ట ఐశ్వర్యాలతో ఎల్లప్పుడూ ఉండాలని సకుటుంబ సమేతంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నడిపెల్లి విజిత్ కుమార్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది

# ఐ ఆర్ సి భవిత కేంద్రాలను సందర్శించిన సీఎంఓ



**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, జనవరి 30 (నినాదం)** సిర్పూర్, కౌటాల చింతలమానేపల్లి ఐఆర్ సి భవిత కేంద్రాలను శుక్రవారం సీఎంఓ బి. శాంతి కుమార్ సందర్శించారు. విద్యార్థుల హాజరు, ప్రత్యేక అవసరాలు గల పిల్లల గృహ సందర్శన వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఫిజియోథెరపీ వివరాలను తెలుసుకొని, రికార్డులను పరిశీలించి తగు సూచ నలు సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కౌటాల, చింతల మానేపల్లి ఎంఈఓలు జి. హనుమంతు, పి. జయరాజు పాల్గొన్నారు.

# ఆశీర్వదించండి.. అభివృద్ధిని కొనసాగిద్దాం



**మంచిర్యాల, జనవరి 30(నినాదం):** రానున్న ఎన్నికల్లో మంచిర్యాల కార్పొరేషన్ లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ఆశీర్వదించాలని, అభివృద్ధిని కొనసాగిద్దామని ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు పేర్కొన్నారు. శుక్రవారం ఆయన మంచిర్యాల మున్సిపల్ కార్పోరేషన్ కాంగ్రెస్ అభ్యర్థుల జాబితాను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్పొరేషన్ పరిధిలోని 60 డివిజన్ అభ్యర్థులు విజయం సాధిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. రెండేళ్లలో చేసిన అభివృద్ధి పనులు కాంగ్రెస్ కు పట్టంకడతాయని అన్నారు. కార్పొరేషన్ ను కాంగ్రెస్ వశం చేసుకుని పాలక మండలితో మరింత అభివృద్ధి లోకి తీసుకువెళ్తామని స్పష్టం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నుంచి పెద్ద ఎత్తున నిధులు తీసుకువస్థానని భరోసా ఇచ్చారు. రెండు వేల పడకల ఆసుపత్రి ఏర్పాటు చేయడం తన లక్ష్యమని అన్నారు. విద్య, వైద్యం కోసం ఎవరు కూడా ఇతర ప్రాంతాలకు వెళ్లే పరిస్థితి రాదని వివరించారు. గుడిపేటలోని ఎల్లంపల్లి ప్రాజెక్టు వద్ద చేప పిల్లల పెంపకం కేంద్రం జాతీయ స్థాయిలో అక్కడ ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు.

# ప్రజలే ఊపిరిగా పని చేస్తా

- నిరంతర అభివృద్ధి కోసం శ్రమిస్తా
- 3వ వార్డు అభ్యర్థి కందునూరి సమత కుమార్
- ముస్లిం మహిళ బలపర్చిన బిజెపి కౌన్సిలర్ అభ్యర్థి నామినేషన్



**సుల్తానాబాద్, జనవరి 30 (నినాదం):** ప్రజలే ఊపిరిగా పనిచేస్తూ, నిరంతరం అభివృద్ధి కోసం శ్రమిస్తానని మూడో వార్డు కౌన్సిలర్ అభ్యర్థి కందునూరి సమత కుమార్ స్పష్టం చేశారు. మున్సిపల్ ఎన్నికల్లో మున్సిపల్ పరిధిలోని 3వ వా ర్డుకు ముస్లిం మహిళ బలపరిచిన బీజేపీ కౌన్సిలర్ గా కందునూరి సమత కుమార్ గురువారం మున్సిపల్ కార్యాలయంలో నామినేషన్ దాఖలు చే శారు. అంతకంటే ముందు పట్టణంలో వార్డు ప్రజలతో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు .ఈ సందర్భంగా మాట్లాడుతూ, 3వ వార్డు ను అభివృద్ధి , ప్రజలకుసేవ చేసేందుకు ఎన్నికల్లో మీ ముందుకు వస్తున్నానని పెద్ద మనసుతో ఆశీర్వదించి మీ అమూల్యమైన ఓటు వేసి అత్యధిక ఓట్ల మెజార్టీతో గెలిపించాలని కోరారు . వార్డులో అనేక మౌలిక సదుపాయాల విద్యుత్ వీధిదీపాలు, మంచినీటి సరఫరా, డ్రైనేజీ వ్యవస్థ, సీసీరోడ్లు, వార్డు పరి శుభ్రత పరిష్కారానికి అధికారుల సహాయసహ కారాలతో పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలి పారు. ఈ కార్యక్రమంలోబిజెపి శ్రేణులు, మూడో వార్డు ప్రజలు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొ న్నారు.

## ఫిబ్రవరి నెలలో 50 ఎకరాల ఆయిల్ ఫామ్ ప్లాంటేషన్ పూర్తి కావాలి : కలెక్టర్ కోయ శ్రీ హర్ష

- ట్రాక్టర్ పై ప్రయాణిస్తూ క్షేత్రస్థాయిలో పంట పోలాల పరిశీలన
- ఆయిల్ ఫామ్ పంట పోలాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్



**పెద్దపల్లి ప్రతినిధి,జనవరి 30(నినాదం):** ఫిబ్రవరి నెలలో 50 ఎకరాల ఆయిల్ ఫామ్ ప్లాంటేషన్ పూర్తి కావాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. పెద్దపల్లి మండలం రంగాపూర్,గట్టి సింగారం గ్రామాలలో రవీందర్ రెడ్డి అనే రైతు నూతనంగా సాగు చేస్తున్న ఆయిల్ ఫామ్ పంట పొలాలను ట్రాక్టర్ పై ప్రయాణిస్తూ క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, రంగా పూర్, గట్టి సింగారం గ్రామాలలో రైతులందరూ కలిసి 100 ఎకరాల వరకు ఆయిల్ ఫామ్ సాగుకు ముందుకు వచ్చారని తెలిపారు.ఆయిల్ ఫామ్ పంట ప్రోత్సహించేందుకు ఇక్కడ గుట్ట పై విద్యుత్ సరఫరా నిమిత్తం 9 లక్షల రూపాయలు కలెక్టరేట్ నుంచి కేటాయించి పనులు పూర్తి చేసామని కలెక్టర్ పేర్కొన్నారు.ఫిబ్రవరి నెలలో 50 ఎకరాలలో ఆయిల్ మొక్కల నాటే పనులు పూర్తి కావాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా హార్టికల్చర్ అధికారి జగన్ మోహన్ రెడ్డి,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## అధికార మదంతో సీపీ గౌస్ ఆలంపై
# ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి అనుచిత వ్యాఖ్యలు

- తక్షణమే బహిరంగ క్షమాపణలు చెప్పాలి
- మైనారిటీ నేత ఎండీ.ఫయాజ్



**యైటింక్లయిన్ కాలనీ, జనవరి 30(నినాదం):** ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలంను ఉద్దేశించి చేసిన అహంకారపూరిత వ్యాఖ్యలను మైనారిటీ నేత ఫయాజ్ తీవ్రంగా ఖండించారు. శుక్రవారం అయన మీడియాతో మాట్లాడుతూ..విధి నిర్వహణలో నిష్పక్షపాతంగా వ్యవహరించే అధికారులను రాజకీయాల్లోకి లాగి వారిని వ్యక్తిగతంగా దూషించడం సరైన పద్ధతి కాదని ఆయన పేర్కొ న్నారు. ఒక సమర్థవంతమైన అధికారిగా పేరు తెచ్చుకున్న సీపీ గౌస్ ఆలం పై ఇష్టారితిన మాట్లాడటం పై ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీస్ డిపార్ట్మెంట్ కె వన్నెతెచ్చే విధంగా కృషి చేస్తున్నటువంటి అధికారి పై కౌశిక్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు మైనారిటీ వర్గాల మనోభావాలను దెబ్బతీసేలా ఉన్నాయని పేర్కొన్నారు. చట్టాన్ని గౌరవించాల్సిన ఎమ్మెల్యేలే పోలీసులను బెదిరించడం, వారిని కించపరచడం ప్రజాస్వామ్యానికి చేటని మండిపడ్డారు. ఏ పార్టీకో, ఏ వ్యక్తికో అధికారులు కొమ్ము కాయరని, కేవలం రాజ్యాంగానికి లోబడి పనిచేస్తారన్న విషయాన్ని గ్రహించాలన్నారు. శాంతి భద్రతల పరిరక్షణకై నిరంతరం కృషి చేస్తున్న సీపీ పట్ల అసభ్యకరంగా మాట్లాడినందుకు ఆయన వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా కౌశిక్ రెడ్డి తన భాషను మార్చుకోవాలని హితావు పలికారు. రాజకీయ ప్రయోజనాల కోసం అధికారుల ప్రతిష్టను దిగజార్చే ప్రయత్నం చేస్తే మైనారిటీ వర్గాల తరపున పెద్ద ఎత్తున నిరసనలు చేపడతామని హెచ్చరించారు.

## అభ్యర్థులు తప్పనిసరిగా ఎన్నికల ఖర్చులు సమర్పించాలి ఎన్నికల పరిశీలకులు జి వీరారెడ్డి

**నిర్మల్ ప్రతినిధి, జనవరి 30.(నినాదం):** మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులంతా తమ ఎన్నికల ఖర్చుల వివరాలను తప్పనిసరిగా నిర్ణీత గడువులోగా సమర్పించాలని జిల్లా మున్సిపల్ ఎన్నికల సాధారణ పరిశీలకులు జి. వీరా రెడ్డి తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్‌తో కలిసి సంబంధిత అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అభ్యర్థులకు ఎన్నికల వ్యయాలపై పూర్తి అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. అసిస్టెంట్ వ్యయ పరిశీలకులు అభ్యర్థుల ఖర్చులను నిరంతరం పర్యవేక్షిస్తూ, అన్ని రకాల ఫారాలు, రిజిస్టర్లను సక్రమంగా పూరించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఎన్నికల వ్యయ పరిశీలకులు షుజావుద్దీన్, డీఈవో భోజన్న, డీసీఓ నర్సయ్య, అసిస్టెంట్ వ్యయ పరిశీలకులు, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



నినాదం
నిఖార్సైన జర్నలిజం

శనివారం
31 జనవరి 2026
ninadam.in

# సమ్మక్క సారలమ్మలను దర్శించుకున్న ప్రముఖులు









**మేడారం, జనవరి 30 ( నినాదం):** శుక్రవారం మేడారం సమ్మక్క సారలమ్మ జాతరలో పలు ప్రముఖులు పాల్గొని అమ్మవారి దర్శనం చేసుకుని మొక్కులు చెల్లించుకున్నారు. రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ,రాష్ట్ర పంచాయతీ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రివర్యులు దనసరి అనసూయ కుటుంబ సమేతంగా అమ్మవార్ల దర్శనం చేసుకున్నారు. రాష్ట్ర దేవదాయ శాఖ మంత్రివర్యులు కొండా సురేఖ సైతం అమ్మవారి దర్శనం చేసుకున్నారు. కవిత, తలసాని శ్రీనివాస్ యాదవ్, ఎంపీ బలరాం నాయక్, పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు, సికింద్రాబాద్ కంటోన్మెంట్ శాసనసభ్యులు గణేష్, భూపాల్ పల్లి శాసనసభ్యులు గండ్ర సత్య నారాయణ మేడారం జాతరను సందర్శించి అమ్మవారు దర్శనం చేసుకున్నారు. పొలిటికల్ ఎకనామిక్ అడ్వైజర్ నళిని రఘురాం, రాష్ట్ర జైళ్ల శాఖ డీజీ సౌమ్య మిశ్రా అమ్మవార్లకు మొక్కులు చెల్లించారు. బ్రిటిష్ డిప్యూటీ హై కమిషన్ గ్యారత్ వెన్ వుమెన్ అమ్మవారి దర్శనం చేసుకున్నారు. బ్రిటిష్ డిప్యూటీ హై కమిషన్ కు గద్దల వద్ద జరిగిన నూతన కట్టడాలు అభివృద్ధి గురించి అందులోని విశేషాలు గురించి మంత్రి సీతక్క వివరించారు.

## విశ్వసనీయత సత్య నిష్టతకు...

# నిలువెత్తు నిదర్శనం నినాదం

### మాజీ కో ఆప్షన్ సభ్యులు మహమ్మద్ నూరుద్దీన్ ఫరూక్



**జవహర్ నగర్, జనవరి 30 ( నినాదం):** విశ్వసనీయత సప్రమాణత కు నిలువెత్తు నిదర్శనం నినాదం పత్రిక అని గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని జవహర్ నగర్ మాజీ కో ఆప్షన్ సభ్యుడు మహమ్మద్ నూరుద్దీన్ ఫరూక్ అన్నారు. విశ్వసనీయత, సత్యనిష్ఠత, ప్రామాణికత, సార్వజనీయత యోజిత గల నినాదం పత్రిక నూతన క్యాలెండర్ 2026 ను శుక్రవారం మాజీ కోఆప్షన్ సభ్యులు మహమ్మద్ నరుద్దీన్ ఫారుక్ తన కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్షరాన్ని ఆయుధంగా చేసుకొని కలం వీరులు చేసే పోరాటం అజరామర మైనది అని వారి సేవలు సమాజానికి ఎంతో స్ఫూర్తినిస్తాయన్నారు. సమాజంలో మార్పు తీసుకురావాలని తపనతో అక్షరాన్ని ఆయుధంగా చేసుకున్న నేటి జర్నలిస్టులు భావితరాలకు ఆదర్శమన్నారు. జర్నలిజం అనేది కేవలం ఒక వృత్తి కాదు అది సామాజిక బాధ్యత సమాజపు చీకటి కోణాలను వెలుగులోకి తెచ్చే క్రమంలో ఒక జర్నలిస్టు తన జీవితాన్ని ఏ విధంగా పనంగా పెడతాడో వివరించే అక్షర సైనికుల అజరామరణ పోరాటం విలువ కట్టలేమన్నారు. సమాజానికి వార్తలను వడ్డించే క్రమంలో జర్నలిస్టులు తమ జీవితాన్ని వార్తగా మార్చుకుంటున్న తీరు ఆదర్శనీయమన్నారు. నినాదం పత్రిక ఆంధ్ర ప్రదేశ్ ,తెలంగాణ రాష్ట్రాలలోనే కాక యావత్ భారతదేశం లోని అన్ని వర్గాల ప్రజలు నాయకులు జనులు మెచ్చిన పత్రిక అని కొనియాడారు. నిజాలను నిర్భయంగా వ్రాసే నినాదం పత్రిక పత్రికా రంగంలో నూతన వరవడికి శ్రీకారం చుట్టిందని పేర్కొన్నారు. నినాదం దినపత్రిక ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా నిలుస్తూ సమాజంలో జరుగుతున్న అవినీతి అక్రమాలపై నిరంతరం పర్యవేక్షిస్తూ నిఘానేత్రంలా పనిచేస్తున్న దినపత్రిక కీర్తి ఎన్నదగినది అన్నారు. నినాదం దినపత్రిక యాజమాన్యం ప్రతినిత్యం ప్రజా ఉపయోగకరమైన వార్తలను అందిస్తూ శైలిలోనూ భావంలోనూ యాస, భాషలోనూ వినూత్న పంధాను అవలంబిస్తూ పత్రికాలోకానికి దిక్సూచిగా మారడం హర్షనీయమన్నారు. రానున్న కాలంలో నినాదం దినపత్రిక తన ప్రత్యేకతను చాటుకుంటూ ప్రధాన పత్రికలతో పోటీపడుతూ నినాదం నెంబర్ వన్ దినపత్రికగా నిలుస్తుందని జోష్యం చెప్పారు. జనామోదమైన కథనాలకు నిలవెత్తు నిదర్శనం నినాదం దినపత్రిక అని ఉన్న నానుడికి సరైన నిర్వచనం అన్నారు. రానున్న రోజుల్లో నినాదం దినపత్రిక నెంబర్ వన్ స్థానంలోకి ఎదుగుతుంది అనడంలో అతిశయోక్తి లేదన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజలు, పాఠకులు పాత్రికేయులు, కొలిపాక లక్ష్మణ్, ఆకుల నరసింహ, తూటి శ్రీనివాసులు, శ్రీధర్, పందిరి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## రైతు భరోసా వేయకుండా

# తీవ్ర అన్యాయం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

### బీఆర్ఎస్ నాయకులు ఏనుగుల రాకేష్ రెడ్డి

### డోర్నకల్ మరిపెడ మున్సిపాలిటి పై బీఆర్ఎస్ జెండా ఎగరవేస్తాం: మాజీ మంత్రి రెడ్యానాయక్





**డోర్నకల్/మరిపెడ జనవరి 30(నినాదం)** అమలుకాని హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వానికి మరిపెడ మున్సిపాలిటీ ప్రజలు ఓట్లు వేయకుండా తగిన బుద్ధి చెప్పాలని బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల పర్యవేక్షకులు ఏనుగుల రాకేష్ రెడ్డి అన్నారు. మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలోని 5,6,7,8,9,10,11,12,13,14,15 వార్డులలో నామినేషన్లు దాఖలు చేసిన అభ్యర్థుల తరపున ర్యాలీగా పాల్గొని నామినేషన్ దాఖలు చేశారు. అనంతరం జిల్లా గ్రంధాలయ మాజీ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు గెస్ట్ హౌస్ లో విలేకరుల సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు ఏనుగుల రాకేష్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం మాటల ప్రభుత్వం మాత్రమేనని తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఎన్నికలలో ఇచ్చిన 420 హామీలో ఏ ఒక్క ఆమెని కూడా నెరవేర్చలేదని,ఆరు గ్యారెంటీలను 100 రోజులలో పూర్తి చేస్తామని ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి ప్రజలను మాయలో పాలన చేస్తున్నారన్నారు.బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మాత్రమే అభివృద్ధి,సంక్షేమ ఫలాలు ప్రజలకు అందాయన్నారు. మారుమూల గ్రామాలను,తండాలను గ్రామపంచాయతీలుగా చేసి మా తండాలో మాదే రాజ్యం అనే నినాదాన్ని న్యాయం చేసిన ఏకైక నాయకుడు మాజీ సీఎం కేసీఆర్ కే దక్కుతుందన్నారు. తెలంగాణ రాష్ట్ర రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్తు, పెట్టుబడి సహాయంగా రైతుబంధు,రైతు అకాల మరణం చెందితే రైతు బీమా,గిట్టుబాటు ధర కల్పించి రైతులను రాజుగా చేసిన ఘనత కూడా మాజీ సీఎం కేసీఆర్ కే దక్కుతుందన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు పూర్తి కావస్తున్న ప్రతిపక్ష పార్టీపై అబద్ధాలను చెప్పుకుంటూ పబ్బం గడుపుతున్నారే తప్ప ప్రజలకు చేసింది ఏమీ లేదన్నారు.ఎన్నికలు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని మున్సిపాలిటీ ఎన్నికలలో ఓట్లతో బుద్ధి చెప్పాలన్నారు.బీఆర్ఎస్ గ్రామస్థాయి నాయకులు,కార్యకర్తలు ధైర్య పడవద్దని అందరికీ అండగా బీఆర్ఎస్ నాయకులు ఉంటారన్నారు.మరిపెడ మున్సిపాలిటీలోని అన్ని వార్డులలో తిరుగుతూ ప్రతి ఇంటికి కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన అమలుకు అని హామీలను ప్రజల చెంతకు చేర్చాలన్నారు. మున్సిపాలిటీ వార్డులలో ఎలాంటి సమస్యలు ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం మున్సిపాలిటీ పీఠం ఎక్కగానే తీర్చు తామనే దీమాను ఓటర్లకు కల్పించాలన్నారు.మాజీ మంత్రి రెడ్యానాయక్ మాట్లాడుతూ ఓట్లేసి గెలిపించిన ప్రజల కష్టసుఖాలను చూడకుండా సూర్యాపేట, హైదరాబాద్ తిరుగుతూ పబ్బం గడుపుతున్నారే తప్ప డోర్నకల్ నియోజకవర్గంలో తట్టెడు మట్టి తీసిన పాపాన పోలేదన్నారు. నా రాజకీయ జీవితంలో ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజల కష్ట సుఖాలను విని తీర్చానని,ఓడిన గెలిచిన ప్రజల మధ్యనే ఉంటూ ప్రజలలో తిరుగుతున్నానన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు నీటిలో పోసిన పన్నీరు లాగే ఉంది తప్ప,ప్రజలకు చేకూరేది ఏమీ లేదన్నారు.ఇప్పటికైనా మున్సిపాలిటీ ప్రజలు మున్సిపాలిటీ ఎన్నికలలో ఆలోచించి ఓటు వేయాలన్నారు. స్థానికంగా ఉండే నాయకులనే ఎన్నుకోవాలని కోరారు. డోర్నకల్,మరిపెడ మున్సిపాలిటీలలో బి ఆర్ ఎస్ జెండా ఎగురవేస్తామని ధీమను వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి మంజుల నవీన్ రావు,బీఆర్ఎస్ నాయకులు మహేందర్ రెడ్డి,రామడుగు అచ్చుతారావు,మాజీ జడ్పీటీసీ శారదా రవీందర్ నాయక్, మాజీ ఎంపీపీ అరుణ రాంబాబు నాయక్,పట్టణ అధ్యక్షులు ఉప్పాల నాగేశ్వర్ రావు, బీఆర్ఎస్ మండల నాయకులు రాంపల్లి రవి,గంధసిరి కృష్ణ, అజ్మీరా రెడ్డి నాయక్, పాంగోత్ వేంకన్నా,బోద భాస్కర్ నాయక్,నాయకులు కార్యకర్తలు ఇంకా తదితరులు పాల్గొన్నారు.

# మారేడు ఆకుపై అమ్మవార్ల ప్రతిరూపం

### గుండేటి రాజు కుంచె నుండి జాలువారిన అపురూపం





**జగిత్యాల ప్రతినిధి, జనవరి 30, నినాదం** జగిత్యాల జిల్లాలో కవులు, కళాకారులకు కోదవదలేదని మరోసారి నిరూపితమైంది. తెలంగాణలో నాలుగు రోజుల పాటు జరిగే గిరిజన జాతర కుంభమేలాను తలపించేలా లక్షలాది మంది భక్తులు మొక్కులు చెల్లించుకుంటున్నారు.అయితే జగిత్యాలకు చెందిన చిత్రకారుడు కళాశ్రీ గుండేటి రాజు మారేడు ఆకుపై సమ్మక్క– సారక్క ప్రతిమలను తన కుంచెతో చిత్రీకరించి కళను చాటుకుని అందరి ప్రశంషలు అందుకున్నారు. శుక్రవారం సమ్మక్క, సారక్క ఇద్దరు తల్లులు గద్దెపై కొలువుదీరిన సందర్భంగా అమ్మవార్లపై ఉన్న భక్తితో మారేడు ఆకుపై తల్లులను గీసి అందరిని అబ్బురపర్చారు. గుండేటి రాజు కుంచె నుండి జాలువారిన సమ్మక్క–సారలమ్మల అపురూప చిత్రాన్ని చుసి జగిత్యాల జిల్లా వాసులు ఆయనకు అభినందనలు తెలియజేశారు.



## అమెజాన్‌లోకి

# నారీ నారీ నడుమ మురారి

సంక్రాంతి కానుకగా విడుదలై, విజయం అందుకున్న కామెడీ ఎంటర్‌టైనర్ మూవీ 'నారీ నారీ నడుమ మురారి' ఓటీటీ విడుదల తేదీ తాజాగా ఖరారైంది. 'అమెజాన్ ప్రైమ్ వీడియో'లో ఫిబ్రవరి 4 నుంచి స్ట్రీమింగ్ కానుంది. తెలుగుతో పాటు కన్నడ, తమిళం, మలయాళం, హిందీలోనూ ఈ సినిమా స్ట్రీమింగ్ అవుతుందని సదరు సోషల్ మీడియా వేదికగా ప్రకటించింది. సంక్రాంతి బరిలోకి చివరిగా వచ్చిన ఈ చిత్రం ప్రేక్షకులను నవ్వుల్లో ముంచెత్తింది. ఇద్దరమ్మాయిల మధ్య నగిలిపోయే వ్యక్తిగా హీరో శర్వానంద్ , హీరోయిన్లుగా సాక్షీ వైద్య, సంయుక్త ఆకట్టుకున్నారు. సీనియర్ నటుడు నరేశ్, సత్య, సునీల్, వెన్నెల కిశోర్ తమ మార్క్ కామెడీతో అలరించారు.

NINADAM CINEMA



# కమల్, రజనీ, మల్టీస్టారర్ మూవీ

### జైలర్ డైరెక్టర్ చేతికి ప్రాజెక్ట్



ఇండియన్ సినిమా స్థాయిని మరో మెట్టు పైకి తీసుకెళ్లిన పాన్ ఇండియా చిత్రాలు, సీక్వెల్స్, ప్రీక్వెల్స్ హవా కొనసాగుతూనే ఉంది. ఇదే క్రమంలో మల్టీస్టారర్ సినిమాలపై కూడా ప్రేక్షకుల్లో ఆసక్తి పెరుగుతోంది. ముఖ్యంగా టాప్ స్టార్స్ కలిసి కనిపిస్తే ఆ సినిమా రిలీజ్‌కు ముందే భారీ హైప్ క్రియేట్ అవుతోంది. అలాంటి క్రేజీ కాంబినేషన్‌లో ఒకటిగా సూపర్ స్టార్ రజినీకాంత్ మరియు యూనివర్సల్ స్టార్ కమల్ హాసన్ కలిసి నటించే సినిమా గత కొన్నాళ్ల క్రితం ఒక్కసారిగా సెన్సేషన్‌గా మారిన విషయం తెలిసిందే. ఇప్పటికే ఈ ఇద్దరు లెజెండరీ నటులు కలిసి కనిపించే ఒక ప్రాజెక్ట కమల్ హాసన్ నిర్మాణంలో ఉందన్న వార్తలు ఉన్నప్పటికీ, అది కాకుండా మరోసారి వీరి కలయికలో కొత్త సినిమా రాబోతుందన్న ప్రచారం ఇప్పుడు తమిళ సినీ వర్గాల్లో హాట్ టాపికగా మారింది. తాజాగా వినిపిస్తున్న బజ్ ప్రకారం, ఈ భారీ మల్టీస్టారర్ ప్రాజెక్టను 'జైలర్' దర్శకుడు నెల్సన్ దిలీప్ కుమార్ టేకోవర్ చేసినట్టు టాక వినిపిస్తోంది. ఈ వార్తలకు మరింత బలం చేకూర్చేలా, నెల్సన్ ఇప్పటికే రజినీకాంత్ కమల్ హాసన్ కలయికపై ఒక అనౌన్స్మెంట్ కట్ లేదా కాన్సెప్ట్ వీడియో తరహా విజువల్‌ను సిద్ధం చేస్తున్నాడన్న రూమర్స్ కూడా వినిపిస్తున్నాయి.



అయితే ఈ ప్రాజెక్ట వెంటనే సెట్స్‌పైకి వెళ్లే అవకాశం మాత్రం తక్కువగా ఉందని సమాచారం. ప్రస్తుతం నెల్సన్ 'జైలర్ 2'తో పాటు ఇతర కమిట్‌మెంట్స్‌లో బిజీగా ఉండగా, తెలుగులో కూడా ఒక సినిమా చేయాల్సి ఉన్నట్టు తెలుస్తోంది.

## జియో హాట్‌స్టార్‌లోకి

# 6న వస్తున్న రాజాసాబ్




ప్రభాస్ హీరోగా మారుతి దర్శకత్వంలో వచ్చిన ఫాంటసీ హారర్ కామెడీ చిత్రం 'ది రాజాసాబ్'. సంక్రాంతికి ప్రేక్షకుల ముందుకువచ్చిన ఈ సినిమా ఇప్పుడు ఓటీటీలోకి వచ్చేందుకు సిద్ధమైంది. జియో హాట్‌స్టార్ వేదికగా ఫిబ్రవరి 6 నుంచి స్ట్రీమింగ్ కానుంది. దేవనగర సంస్థానానికి ఒకప్పుడు జమిందారు గంగాదేవి (జరీనా వహాబ్). అంత గొప్ప నేపథ్యమున్నా తన మనవడు రాజు అలియాస్ రాజాసాబ్ (ప్రభాస్)తో కలిసి గంగమ్మగా సాధారణ జీవితం గడుపుతుంటుంది. తన నాన్నమ్మ అంటే రాజుకు ప్రాణం. వయసు ప్రభావం కారణంగా మతిమరుపు సమస్యలతో బాధపడుతూ ఉంటుంది గంగమ్మ. తనకు సంబంధించిన చాలా విషయాల్ని మరిచిపోయినా తన భర్త కనకరాజు (సంజరుదత్)ని మాత్రం మరిచిపోదు. తనకు కలలో కనిపిస్తున్న తాతని ఎలాగైనా వెతికి తీసుకురమ్మని రాజాసాబ్‌ని కోరుతుంది. కానీ, కనకరాజే తనకున్న రకరకాల విద్యలతో నాన్నమ్మ, మనవడిని నర్సాపూర్ అడవిలోని రాజమహల్‌కి వచ్చేలా చేస్తాడు. ఒక దశలో ఇద్దరినీ చంపేయాలని కూడా అనుకుంటాడు. మార్మిక విద్యలెన్నో తెలిసిన కనకరాజుని రాజాసాబ్ ఎలా ఎదుర్కొన్నాడు అసలు కనకరాజు గతమేమిటిఅతని లక్ష్యమేమిటి రాజాసాబ్ జీవితంలోకి వచ్చిన ముగ్గురమ్మాయిలు భైరవి (మాళవిక మోహనన్), లబెస్సీ (నిధి అగర్వాల్) అనిత (రిద్ధి కుమార్) ఎవరు తదితర విషయాలను సినిమా చూసి తెలుసుకోవాల్సిందే.

# టాలీవుడ్‌కు కొత్తందం.. రషా థడానీ

ఘట్టమనేని జయకృష్ణ హీరోగా అజయ్ భూపతి తెరకెక్కిస్తోన్న చిత్రం 'శ్రీనివాస మంగాపురం'. ఇందులో హీరోయిన్‌గా రవీనా టాండన్ కుమార్తె రషా థడానీ నటిస్తున్న విషయం తెలిసిందే. తాజాగా ఆమె ఫస్ట్‌లుక్‌ను పంచుకున్నారు. మంగ అనే పాత్రలో ఆమె నటిస్తున్నట్లు వెల్లడించారు. ఇందులో రషా చాలా బలమైన.. నటనకు ప్రాధాన్యమున్న పాత్రలో కనిపించనున్నారు. జయకృష్ణకు ఇది తొలి సినిమా కాగా.. రషా ఇప్పటికే 'ఆజాద్' సినిమాతో బాలీవుడ్‌లో తొలి అడుగు వేశారు. ఇప్పుడీ కొత్త చిత్రంతో తెలుగు ప్రేక్షకుల్ని పలకరించనున్నారు. ఈ సినిమా కథలో మహేశ్‌బాబు, రవీనా టాండన్ ప్రమేయం ఏమీ లేదని ఇటీవల ఓ ఇంటర్వ్యూలో అజయ్ భూపతి చెప్పారు. వాస్తవికతకు పెద్దపీట వేస్తూ భావోద్వేగాలతో మనసుల్ని హత్తుకునే ప్రేమకథలా దీన్ని రూపొందించనున్నట్లు తెలిపారు.

# పల్నాడు నేపథ్యంలో భగవంతుడు

టాలీవుడ్ యువ నటుడు తిరువీర్ ప్రధాన పాత్రలో నటించిన తాజా చిత్రం 'భగవంతుడు'. పల్నాడు నేపథ్యంలో ఈ సినిమా రాబోతుండగా.. తాజాగా చిత్ర యూనిట్ టీజర్‌ను విడుదల చేసింది.పల్లెటూరి నేపథ్యంలో సాగే పీరియడ్ డ్రామాగా రూపొందుతున్న ఈ చిత్రం టీజర్‌లో చూపించిన విజువల్స్ మరియు తిరువీర్ పవర్‌ఫుల్ డైలాగ్ డెలివరీ సినిమాపై భారీ ఆసక్తిని రేకెత్తిస్తున్నాయి. మసూద, ది గ్రేట్ ప్రీ వెడ్డింగ్ షో వంటి చిత్రాలతో నటుడిగా తన సత్తా చాటిన తిరువీర్ ఇందులో మరో విభిన్నమైన మరియు భావోద్వేగపూరితమైన పాత్రలో కనిపించబోతున్నాడు. జీజీ విహారి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని రవి పనస ఫిల్మ్ కార్పోరేషన్ బ్యానర్‌పై రవి పనస నిర్మిస్తుండగా ఫరియా అబ్దుల్లా కథానాయికగా నటిస్తోంది. రిషి నాగరాజు, కాలకేయ ప్రభాకర్, రవీంద్ర విజరు, మురళీధర్ గౌడ్ తదితరులు ఈ సినిమాలో కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రం తెలుగుతో పాటు, తమిళం, మలయాళం, కన్నడ, హిందీ భాషల్లో ఏకకాలంలో విడుదల కాబోతుంది.



Printed, Published & Owned by B.Srinivas, Printed at Sree Seshasai Enterprises Plot no.98/1, Co-operative Industrial Estate, Gandhi Nagar, Near Balanagar Medchel, Malkajgiri Dist. Hyderabad 500037 (T.S)
Published at Plot S11, 3rd Floor, Ballard Estate Margadarshi Building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B.Srinivas, PRGI.REGN.NO. APTEL /2003/11288, CELL : +91 8333068787